అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 5-5-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 9 | సంచిక : 124 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50



ఏపీ భవన్ విభజనపై కేంద్రం తాజా ప్రతిపాదన

మొత్తం 19.73 ఎకరాల్లో ఏపీకి 12.09 ఎకరాలు

- తెలంగాణకు 7.64 ఎకరాలు
- సమావేశ మినిట్స్ విడుదల కేంద్రం



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధానిలోని ఏపీ భవన్ విభజనపై కేంద్ర ప్రభుత్వం తాజా ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. ఏప్రిల్ 26న కేంద్ర హౌంశాఖ సంయుక్త కార్యదర్శి(ఇంటర్ స్టేట్) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం మినిట్స్‌ను గురువారం విడుదల చేసింది. మొత్తం 19.73 ఎకరాల్లో 12.09 ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌కు, 7.64 ఎకరాలు తెలంగాణకు ప్రతిపాదించింది.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని నిబంధనల ప్రకారం దేశరాజధానిలోని ఆంధ్రభవన్‌లోని ఆస్తుల విభజన సమస్య చర్చించి, పరిష్కరించడానికి ఏపీ, తెలంగాణ ప్రతినిధులతో సంయుక్త కార్యదర్శి అధ్యక్షతన 2023 ఏప్రిల్ 26న సమావేశం నిర్వహించామని మినిట్స్‌లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు , తెలంగాణ రెండు ఆప్షన్లు ఉన్నాయని తెలపగా... కేంద్రం ఆప్షన్ ఈ తో ముందుకొచ్చింది. కేంద్రం ప్రతిపాదన ఆచరణయోగ్యంగా ఉందని ఏపీ స్వాగతించిందని హౌంశాఖ పేర్కొంది.

సమావేశం ప్రారంభ సమయంలో రెండు రాష్ట్రాల అభిప్రాయాలు చెప్పాలని సంయుక్త కార్యదర్శి కోరారని తెలిపింది. ఏపీ భవన్ విభజనకు మూడు ఆప్షన్లు (ఏ,బీ, సీ) ఉన్నాయని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపిందని హౌంశాఖ పేర్కొంది. తమకు రెండు ఆప్షన్లు (సీ, డీ) ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారని పేర్కొంది. ఆప్షన్ డీలో భాగంగా పటౌడ్ హౌస్ భూమి 7.64 ఎకరాలు మినహా ఇప్పటికే ఉన్న భవనాలు 12.09 ఎకరాలతోపాటు గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్‌తో కూడిన మొత్తం భూమిని తెలంగాణ కోరుకుంటోందని తెలిపింది. జనాభా నిష్పత్తి ప్రకారం ఈ ప్రతిపాదన ఎక్కువగా ఉంటుంది కాబట్టి అదనపు భూమి కోసం ఆంధ్రప్రదేశ్‌కు 2/3 విలువతో కూడిన ఆర్థిక సర్దుబాటు తెలంగాణ చేస్తామని చెప్పిందని పేర్కొంది. ఆప్షన్ సీని తెలంగాణ గతంలోనే వ్యక్తపరించిందని తెలిపింది. అయితే, తెలంగాణ తాజా ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోవడానికి ముందుకెళ్తామని ఏపీ ప్రభుత్వం తెలిపిందని హౌంశాఖ పేర్కొంది.

తదనంతరం కేంద్ర సంయుక్త కార్యదర్శి ఆప్షన్ ఈ తో ముందుకొచ్చారని పేర్కొంది. ఇది ఆప్షన్ డికి వ్యతిరేకమని పేర్కొంది. పటౌడీ హౌస్ మొత్తం 7.64 ఎకరాలు తెలంగాణకు, గోదావరి, శబరి బ్లాకులున్న భూమి సహా నర్సింగ్ హాస్టల్ 12.09 ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌కు అంటూ కేంద్రం ఆప్షన్ ఈ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆచరణీయంగా ఉందని తెలిపారని పేర్కొంది. ఆప్షన్ సీ, డీ, ఈలను పరిశీలించి రెండు రాష్ట్ర ప్రభుత్వం తమతమ అభిప్రాయాలు వీలైనంత త్వరగా తెలిపి సమస్య పరిష్కారానికి సహకరించాలని కేంద్రం కోరింది. సమావేశంలో సంయుక్త కార్యదర్శులు సంజీవ్ కుమార్ జిందాల్, జి.పార్థసారథి, ఏపీ ప్రభుత్వం తరఫున కార్యదర్శి ఎల్.ప్రేమచంద్రారెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్ దాస్, అదనపు రెసిడెంట్ కమిషనర్ హిమాన్షు కౌశిక్ తెలంగాణ తరఫు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

- **ఆంధ్రప్రదేశ్ ఆప్షన్ ఏ:** తెలంగాణకు శబరి బ్లాకు సహా పటౌడీ హౌస్‌లో సగభాగం .. ఏపీకి గోదావరి బ్లాకు, నర్సింగ్ హాస్టల్ బ్లాకు, పటౌడీ హౌస్‌లో సగభాగం
- **ఆప్షన్ బీ:** ఏపీకి పటౌడీ హౌస్‌మొత్తం, శబరి బ్లాకు.... తెలంగాణకు గోదావరి బ్లాకు, నర్సింగ్ హాస్టల్
- **తెలంగాణ ఆప్షన్ సీ:** తెలంగాణకు శబరి, గోదావరి బ్లాకులు, ఆంధ్రప్రదేశ్‌కు నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్
- **తెలంగాణ ఆప్షన్ డీ:** తెలంగాణకు శబరి, గోదావరి నర్సింగ్ హాస్టల్ 12.09 ఎకరాలు ... ఏపీకి పటౌడీ హౌస్
- **కేంద్రం ప్రతిపాదన ఆప్షన్ ఈ :** ఏపీకి శబరి, గోదావరి బ్లాకులు, నర్సింగ్ హాస్టల్ సహా 12.09 ఎకరాలు.. తెలంగాణకు పటౌడి హౌస్ 7.64 ఎకరాలు.



ఆకట్టుకున్న ఆదివాసీల ధూంధాం..

నేడు టీఏజీఎస్ 3వ రాష్ట్ర మహాసభ

- బహిరంగ సభకు హాజరుకానున్న బృందాకరత్, తమ్మినేని

నవతెలంగాణ-భద్రాచలం

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా భద్రాచలంలో నిర్వహిస్తున్న 'రేలా పండుం' ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలు రెండవ రోజైన గురువారం మరింత రెట్టింపు ఉత్సాహంతో జరిగాయి. వివిధ ఆదివాసీ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భద్రాచలం వచ్చిన ఆదివాసీ కళాకారుల బృందాలు తమ ప్రదర్శనలతో ఆటా, పాటలతో స్థానికులను ఔరా అనిపించారు. నృత్యాలు, డప్పు దరువు, వేషధారణతో ఆదివాసీ కళాకారులు ప్రదర్శిస్తూ ఉండటం స్థానికులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడారు. ఆదివాసీ కళలు అపురూపమని, వారి సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవన్నారు. భద్రాచలం వేదికగా సంఘం రాష్ట్ర మహాసభలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. గిరిజన సమస్యల పరిష్కారానికి ఈ మహాసభల్లో కార్యాచరణ చేసి అందుకు తగ్గ పోరాటాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం భీమ్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, నాయకులు మిసరం రాజు, పాయం రవి వర్మ, సున్నం గంగా పాల్గొన్నారు.

నేడే బహిరంగసభ

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర 3వ మహాసభలు భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 5, 6 తేదీల్లో జరగనున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు ఈ మహాసభకు హాజరుకానున్నారు. బహిరంగ సభ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి భద్రాచలం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. అనంతరం జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో సాయంత్రం 5గంటలకు సభ ప్రారంభమవుతుంది. ఈ మహాసభకు ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు, మాజీ ఎంపీ బృందా కారత్, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం భీంరావు, రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, తదితరులు హాజరుకానున్నారు.

ఏం కొంటాం..ఏం తింటాం..


- ఆహారం ధర పైపైకి...



న్యూఢిల్లీ : దేశంలో ఆహారం ధర పెరిగింది. గోధుమలు, చికెన్, వంటగ్యాస్, వంటనూనెల ధరల పెరుగుదల ప్రభావం ఆహారం పైన పడింది. గత సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో శాఖాహార భోజనం ధర 9 శాతం, మాంసాహార భోజనం ధర 32 శాతం పెరిగిందని క్రిసిల్ నెలవారీ భోజన ప్లేటు ధర సూచిక తెలిపింది. బ్రాయిలర్ కోడి మాంసం ధర యాభై శాతానికి పైగా పెరగడంతో మాంసాహార భోజన ధరలో పెరుగుదల అధికంగా ఉంది. ఉత్పత్తి తగ్గడంతో గోధుమల ధరలు కూడా 15 శాతం మేర పెరిగాయి. వంటనూనెల ధరలు 6 శాతం, వంటగ్యాస్ ధర 20 శాతం మేర పెరిగాయి.

అయితే ఈ సంవత్సరం జనవరి, ఏప్రిల్ నెలల మధ్యకాలంలో ధరలు కొంతమేర దిగివచ్చాయి. ఏప్రిల్‌లో వంటనూనెలు, బ్రాయిలర్ చికెన్ ధరలు కొంత తగ్గాయి. అయితే గోధుమలు, వంటగ్యాస్ ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. దీంతో ఆహారం ధరలలో పెద్దగా మార్పు రాలేదు.

నేడు కార్ల్ మార్క్స్ జయంతి



న్యూఢిల్లీ : జర్మనీ తత్వవేత్త, ఆర్థికవేత్త, చరిత్రకారుడు, రాజకీయ సిద్ధాంతవేత్త, సామాజికవేత్త, విప్లవ సోషలిస్ట్ అయిన కార్ల్ మార్క్స్ జయంత్యుత్సవాలను శుక్రవారం జరుపుకుంటున్నారు. ఆయన జర్మనీలోని ట్రయర్‌లో 1818 మే 5వ తేదీన జన్మించారు. కమ్యూనిస్ట్ మేనిఫెస్టో, దాస్ కేపిటల్ వంటి గ్రంథాలను రచించారు. ప్రపంచవ్యాప్తంగా సోషలిస్ట్, కమ్యూనిస్ట్ ఉద్యమాలను బలోపేతం చేయడంలో ఆయన ప్రభావం అధికంగా ఉంది. ప్రపంచ చరిత్ర గతిని మార్చిన మహోన్నతుడు ఆయన. ఆయన సిద్ధాంతాలను నేటికీ పలువురు అధ్యయనం చేస్తున్నారు. మార్క్స్ 1883లో లండన్‌లో కన్నుమూశారు. జీవించింది సుమారు 64 సంవత్సరాలే అయినా ఇప్పటికీ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నారు. ఆయన రాసిన దాస్ కేపిటల్ లోకానికే దిక్సూచి.



కనిపిస్తే కాల్చేయండి

ఇంఫాల్ : రెండు వర్గాల మధ్య జరిగిన అల్లర్లతో చెలరేగిన హింస ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌ను అట్టుడికిం చింది. రాష్ట్రంలో పరిస్థితులు చేయిదాటాయి. దీంతో కనిపిస్తే కాల్చేయాలంటూ మణిపూర్ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర హౌం శాఖ ఉత్తర్వుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేయి జారడంతో గవర్నర్ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అన్ని జిల్లాల మేజిస్ట్రేట్లు, సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్లు, అందరు కార్యనిర్వాహక మేజిస్ట్రేట్లు, ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్లకు మణిపూర్ గవర్నర్ అధికారాన్ని కల్పించారు. రాష్ట్రంలో హింస కారణంగా అల్లర్లలో చిక్కుకుపోయిన వారి కోసం రాష్ట్ర హౌం శాఖ కదిలింది. ఈ మేరకు వారి కోసం రిలీఫ్ క్యాంపును ఏర్పాటు చేసింది. హింసాత్మక ఘటనలతో ప్రభావితమైన ప్రాంతాల నుంచి ఇప్పటి వరకు 9000 మందిని రక్షించి వారికి వసతి కల్పించినట్టు రక్షణ శాఖ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. అనేక మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్టు చెప్పారు.

అల్లర్లు ఎందుకు?

షెడ్యూల్ తెగ హోదా కోసం గిరిజనేతర మెయితీ వర్గం డిమాండ్‌ను ఇక్కడి గిరిజనులు వ్యతిరేకిస్తున్నారు. ఈ మేరకు మెయితీ వర్గం డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ అఖిల గిరిజన విద్యార్థి సంఘం మణిపూర్ (ఏటీఎస్‌యూఎం) బుధవారం తుర్బుంగా ప్రాంతంలో గిరిజన సంఘీభావ యాత్రకు పిలుపునిచ్చింది. ఈ ర్యాలీలో వేలాది మంది పాల్గొన్నారు. అయితే, అంతకముందు మెయితీ వర్గం ఎస్టీ హోదా కోసం చేసిన డిమాండ్‌కు మణిపూర్ లోయ ప్రాంతానికి చెందిన చట్టసభ్యుల నుంచి మద్దతు లభించింది. ఇది గిరిజన ప్రాంత ప్రజల్లో ఆందోళనను కలిగించింది. ఇది కాస్తా ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. మణిపూర్ జనాభాలో 53 శాతం మంది మెయితీ వర్గానికి చెందిన ప్రజలు ఉన్నారు. మణిపూర్ లోయలో వారి ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని పర్వత ప్రాంతాల్లో నివసించేందుకు మెయితీ వర్గానికి అనుమతి లేదు.

8 జిల్లాల్లో కర్ఫ్యూ.. రంగంలోకి బలగాలు.. ఇంటర్నెట్ నిలిపివేత

అయితే ఈ రెండు వర్గాల మధ్య చెలరేగిన అల్లర్లు తీవ్ర రూపం దాల్చి హింసాత్మకంగా మారాయి. ఇందుకు చురాచాంద్‌పూర్ కేంద్ర బిందువుగా మారింది. కొద్ది రోజుల క్రితం సీఎం బీరెన్‌సింగ్ పాల్గొనాల్సిన సభ వేదికను కొందరు ఈ ప్రాంతంలో నిరసనకారులు దహనం చేసిన విషయం తెలిసిందే. గవర్నర్ తాజా ఆదేశాలకు ముందు నిరసనకారులు ప్రార్థనా స్థలాలు, వాహనాలకు నిప్పంటిం చారు. ఈ ఘర్షణలను అదుపులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఆర్మీ, రైఫిల్ బలగాలను రంగంలోకి దింపింది. రాజధాని ఇంఫాల్, చురాచాంద్‌పూర్, కాంగ్‌పోక్పిలో ఘర్షణలు జరగడంతో రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. ప్రభుత్వం ఇంటర్నెట్‌ను నిలిపివేసింది.



రాష్ట్రం మండిపోతున్నది.. సహాయం చేయండి : ప్రధానిని కోరిన మేరీకోమ్

రాష్ట్రంలోని పరిస్థితులపై ప్రముఖ బాక్సర్ మేరీకోమ్ సైతం ట్విట్టర్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మండి పోతున్నదనీ, సహాయం చేయాలని ప్రధాని మోడీ, కేంద్ర హౌం మంత్రి అమిత్ షా ను ఆమె అభ్యర్థించారు. రాష్ట్రంలోని పరిస్థితిపై అమిత్ షా ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తో మాట్లాడారు.

చెప్పకుండానే...!

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులుగా ఉన్న బండిని తప్పించి ఈటలకు ఆ పదవి కట్టబెట్టాలనే డిమాండ్ ఆ పార్టీలో కొద్దికాలంగా వినిపిస్తున్నది. అధిష్టానం అప్పట్లో దీనిపై ఆలోచిస్తున్నట్టు కూడా ప్రచారం జరుగుతున్నది. అయితే, చేరికల కమిటీ చైర్మెన్‌గా ఉన్న ఈటల రాజేందర్...ఇతర పార్టీల నాయకులను బీజేపీలోకి రప్పించడంలో విఫలమయ్యారనే విషయాన్ని బండి గ్రూపు తెరపైకి తెచ్చింది. ఒక నాయకుడు ఇతర పార్టీల నుంచి రావాలంటే రాజకీయంగా వారికి కొన్ని హామీలివ్వాలి. ఈ విషయంలో ఈటలకు స్వేచ్ఛలేదు. ఎలాంటి హామీల్లేకుండా చేర్పించాలనే ప్రతిపాదన ఈటలకు ప్రతిబంధకంగా మారింది. చేరికలలేమిపై అధిష్టానం నుంచీ రాష్ట్ర పార్టీకి చురకలు అంటాయి. ఈటల తనకు ఆ పదవే వద్దంటూ పెదవికూడా విరిచారు. తనకు అన్ని విషయాల్లో అండగా ఉంటున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా కాలక్రమంలో బీజేపీ చేరారు. ఈటల, కొండా, కోమటిరెడ్డి చేరిన తర్వాత బండి ప్రాధాన్యత క్రమంగా తగ్గుతూ వస్తుందన్న భావన ఆ పార్టీలోనే మొదలైంది. మునుగోడులో కోమటిరెడ్డి గెలిస్తే తమ ఉనికికి ఎక్కడ ప్రతిబంధకంగా మారుతాడో అనే భయంతోనే బండి, అతని ముఖ్య అనుచరుడైన జి.మనోహర్‌రెడ్డి గ్రూపు తెర వెనుక నుంచి ఓడగొట్టారనే విమర్శ ఉంది. మునుగోడు ఎన్నిక ద్వారా రాష్ట్రంలో రాజకీయ పెను ప్రకంపనలు సృష్టించాలని చూసిన బీజేపీ చివరకు తాను తవ్విన గోతిలో తానే పడి చావుదెబ్బతిన్నది.

ఈ క్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఈటలకు దగ్గరయ్యారు. మరోవైపు కులాల ఈక్వేషన్ ఆధారితంగానూ బీజేపీలో రాష్ట్ర నాయకత్వం గ్రూపులు తయారవుతున్నాయనే విమర్శ ఉంది. పార్టీపై బండి పట్టు పెరిగినా, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ కూడా ఎవరికివారే తమ పట్టు సడలకుండా చూసుకుంటున్నారు. కొత్తగా చేరిన వారు ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. నేతలు అధినేతల మాటలకు జవదాటరు...క్రమశిక్షణకు మారుపేరు అని చెప్పుకునే ఆ పార్టీలో తెలంగాణలో మాత్రం కమలం పువ్వుకు ఎన్ని రెక్కలుంటాయో అన్ని గ్రూపులున్నాయి. ఓ వైపు గ్రూపులు...మరోవైపు అధిష్టానం చురకలతో ఆ పార్టీలో ఏం జరుగుతుందో అన్న మీమాంస ఆ పార్టీ శ్రేణుల్లోనే నెలకొంది.

ఎయిర్ ఇండియా పేరు

ఆకాశవాణిగా మార్పు

న్యూఢిల్లీ : ప్రభుత్వ ప్రసార సంస్థ ప్రసార భారతి తన రేడియో సర్వీసు సేవలు 'ఆల్ ఇండియా రేడియో (ఎఐఆర్)'ను 'ఆకాశవాణి'గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అంతర్గత ఉత్తర్వులను ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ వసుధా గుప్తా బుధవారం జారీ చేశారు. ఈ చట్టబద్ధమైన మార్పును తక్షణమే అమల్లోకి తీసుకునిరావాలని ఉత్తర్వుల్లో కోరారు. 'ఇది ప్రభుత్వం తీసుకున్న పాత నిర్ణయం. ఇప్పటి వరకూ అమలు చేయలేదు. మేం ఇప్పుడు దీనిని అమలు చేస్తున్నాం' అని ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గౌరవ్ ద్వివేది తెలిపారు. ప్రసార భారతి చట్టం 1997 నవంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఆకాశవాణి అంటే కార్యాలయాలు, స్టేషన్లు, ఇతర ఏర్పాట్లు మాత్రమే. రేడియో సేవలకు 'ఆల్ ఇండియా రేడియో' అనే పేరే ఉండేది. ఈ సేవలను ఇప్పుడు ఆకాశవాణిగా మార్చారు. ప్రస్తుతం ఆకాశవాణికి దేశవ్యాప్తంగా 470 ప్రసార కేంద్రాలు ఉన్నాయి. 23 భాషల్లో, 179 మాండలికాల్లో ప్రసారాలు చేస్తోంది. దేశ విస్తీర్ణంలో 92 శాతాన్ని, మొత్తం జనాభాలో 99.19 శాతాన్ని కవర్ చేస్తోంది.

'ది కేరళ స్టోరీ' పిటిషన్లు అత్యవసరంగా పరిశీలించండి

హైకోర్టుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : 'ది కేరళ స్టోరీ' సినిమాపై దాఖలైన పిటిషన్లను అత్యవసరంగా పరిశీలించాలని కేరళ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను అత్యవసరంగా పరిశీలించాలన్న డిమాండ్‌ను తిరస్కరించిన జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కేరళ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్లను ఆదేశించింది. శుక్రవారం సినిమా విడుదలవుతున్నందున, ఈ పిటిషన్లపై అత్యవసర నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు హైకోర్టును ఆదేశించింది. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది వృందా గ్రోవర్ వాదిస్తూ, సినిమా వెనుక నిరాధారమైన వాస్తవాలను నిజమంటూ ప్రచారం చేసే ఎత్తుగడ ఉందన్నారు.

నేడే ఎస్‌సిఓ విదేశాంగ మంత్రుల సమావేశం

ఆర్థిక సహకారం పెంపు, జాతీయ కరెన్సీల్లో చెల్లింపులే ప్రధాన ఎజెండా



బెనాలిమ్, గోవా : షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) విదేశాంగ మంత్రుల సమావేశం శుక్రవారం బెనాలిమ్‌లో ప్రారంభం కానుంది. పరస్పర వాణిజ్యం కోసం జాతీయ కరెన్సీల్లో చెల్లింపులతో సహా ఆర్థిక సహకారాన్ని పెంపొందించడం ప్రధానంగా ఈ సమావేశం ఎజెండాలో వుంది. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై ఆంక్షలు విధించడంతో సెంట్రల్ ఆసియన్ సభ్యుల నుండి ఈ ప్రతిపాదన వచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో ఇప్పటికే ఎస్‌సిఓ సభ్య దేశాలైన రష్యా, చైనా, భారత్, పాకిస్తాన్, కజకస్తాన్, కిర్గిస్తాన్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌ల మధ్య ఈ అంశంపై ప్రాథమిక చర్చలు ప్రారంభమ య్యాయని తెలుస్తోంది. జాతీయ కరెన్సీలను ఉపయోగించే చెల్లింపులు జరపడంపై భారత్ ఇప్పటికే రష్యాతో ద్వైపాక్షిక చర్చలు జరిపింది. అమెరికా, యురోపియన్ యూనియన్‌లు ఏకపక్షంగా విధించిన ఆంక్షలను తప్పించుకోవడానికి గల ఇతర మార్గాలపై కూడా చర్చిస్తోంది. బ్రిక్స్ గ్రూపులో భాగంగా బహుళపక్ష చెల్లింపుల యంత్రాంగంపై కూడా చర్చిస్తున్నారు. సాధారణంగా భద్రత, తీవ్ర వాదం అంశాలు ఎస్‌సిఓ ఎజెండాలో ప్రధా నంగా వుంటాయి. కానీ భారత్ అధ్యక్షురాలిగా వ్యవహరించే ప్రస్తుత సమయంలో సభ్య దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక సహకారం వంటి అంశాలను కూడా చర్చకు తీసుకువస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. స్టార్టప్‌లు,వినూత్న అన్వేషణలు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి ఇతర అంశాలు కూడా ఎజెండాలో వుంటాయని సూచనప్రాయంగా తెలిపారు. విదేశాంగ మంత్రి జై శంకర్, ఎస్‌సిఓ సెక్రటరీ జనరల్ ఝాంగ్ మింగ్ గురువారం ఉదయం ఈ అంశాలన్నింటినీ చర్చించారు. శుక్రవారం ఉదయం ఎస్‌సిఓ సమావేశానం తరం విదేశాంగ మంత్రులు చర్చించి, ఆమోదించే 15 నిర్ణయాంశాలను కూడా వారు సమీక్షించారు. అవగాహనా ఒప్పందాలపై కూడా సంతకాలు జరగనున్నాయి. ఈ ఏడాదిజులైలో ఎస్‌సిఓ దేశాధినేతల సదస్సులో జాతీయ కరెన్సీలో చెల్లింపులతో సహా అన్ని అంశాలపై తుది నిర్ణయం తీసుకుంటారు.

ఎఆర్ రెహమాన్‌పై సంఘ్ పరివార్ సైబర్ దాడి

ముంబై : కేరళలో మత సామరస్యం, మానవత్వం కోసం పిలుపునిస్తూ వీడియోను షేర్ చేసిన తర్వాత, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ రెహమాన్‌పై సంఘ్ పరివార్ సైబర్ దాడి చేసింది.

కుల, మతాలకు అతీతంగా మలయాళీలు సహకరిస్తారని నిరూపించిన అలప్పుజాలో అంజు, శరత్‌ల పెళ్లిని ట్విట్టర్ ద్వారా ప్రపంచానికి పరిచయం చేశాడు రెహమాన్. ది కేరళ స్టోరీ సినిమా ద్వారా లౌకికవాదానికి వ్యతిరేకంగా సంఘ్ పరివార్ ప్రచారం చేస్తున్న సమయంలోనే రెహమాన్ స్పందించడం విశేషం. సుదీప్తో సేన్ దర్శకత్వం వహించిన ఆర్ఎస్ఎస్ విద్వేష ప్రచార చిత్రం ది కేరళ స్టోరీ విడుదల అంశం చర్చనీయాంశమైనప్పుడు రెహమాన్ స్పందన వచ్చింది. రెహమాన్ షేర్ చేసిన వీడియోలో వందలాది మంది కేరళను అభినందిస్తూ కామెంట్ చేశారు. ఇది అసలు కేరళ కథ అని చాలా మంది స్పందించారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 5-5-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 124 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50



కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో జమాయిల్ చెట్లు నరికే పని కోసం వచ్చిన ఆదివాసీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్న సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్

చంపాలనుకుంటే.. చంపండి!



ఖాకీల అమానుషంపై రెజ్లర్ల తీవ్ర ఆవేదన

దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టేందుకు అంతర్జాతీయ వేదికలపై పోరాడిన మహిళ రెజ్లర్లపై అర్థరాత్రి సమయంలో ఢిల్లీ పోలీసులు దాడికి దిగారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న ప్రాంగణం వద్ద అర్థరాత్రి భయానక వాతావరణం సృష్టించారు. ఉన్నతస్థాయి పోలీసు అధికారులు కూడా వారిని దుర్భాషలాడారు. పోలీసుల అసభ్య ప్రవర్తనతో రెజ్లర్లు కన్నీటి పర్యంతమయ్యారు. మమ్మల్ని చంపాలనుకుంటే.. చంపేయండి.. కానీ మాకు న్యాయం చేయండంటూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. న్యాయం కావాలని నిరసన వ్యక్తం చేస్తుంటే.. అవమానాలకు గురిచేస్తున్నారనీ మల్లయోధులు వాపోయారు. పోలీసుల దాడిలో రెజ్లర్ దుష్యంత్ తల పగిలింది. మరో రెజ్లర్ రాకేష్ యాదవ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో వీరిద్దరిని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు.

- ఆందోళన ప్రాంగణం వద్ద అర్థరాత్రి ఢిల్లీ పోలీసుల దాడి
- మద్యం తాగి అసభ్య ప్రవర్తన
- కన్నీటిపర్యంతమైన మహిళా మల్లయోధులు
- సిగ్గుచేటు : దాడికి పలువురి ఖండన
- మద్దతు ఇచ్చేందుకు వచ్చిన వారిని ఎక్కడిక్కడే అరెస్టు



న్యూఢిల్లీ : ఢిల్లీలో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు పడటంతో జంతర్ మంతర్‌లో నడిరోడ్డుపైనే ఆందోళన కొనసాగిస్తున్న రెజ్లర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి కూడా వారు అక్కడే బస చేస్తున్నారు. బుధవారం భారీ వర్షం పడటంతో రెజ్లర్లు బస చేసే ప్రాంతంలో నీరు చేరింది. అలాగే వారు బస చేసే సామాగ్రి పూర్తిగా తడిచిపోయింది. దీంతో రెజ్లర్లు బస చేసేందుకు మడత మంచాలు (ఫోల్డబుల్ మంచాలు) తెచ్చుకుంటుండగా.. పోలీసులు గందరగోళ వాతావరణం సృష్టించారు. ఆ సమయంలోనే ఆప్ ఎమ్మెల్యే సోమనాథ్ భారతి రావడంతో మరింత రెచ్చిపోయిన పోలీసులు దాడికి తెగబడ్డారు. ముందుగానే వందలాది పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు రెచ్చిపోయి ఆందోళనకారులను, మీడియా ప్రతినిధులను ఈడ్చిపారేశారు. మూకుమ్మడిగా పోలీసులు దాడికి యత్నించారు. ఉన్నతాధికారులతో సహా పోలీసులు అసభ్య పదజాలంతో దుర్భాషలాడారు. దీంతో అసలేం జరుగుతుందో కూడా మల్లయోధులకు అర్థం కాలేదు. ఈ విషయం తెలుసుకొని ఢిల్లీ మహిళా కమిషన్ (డీసీడబ్ల్యూ) చైర్‌పర్సన్ స్వాతి ...5లో

మా పతకాలు, అవార్డులు వెనక్కి ఇస్తాం : రెజ్లర్లు



ఢిల్లీ పోలీసుల అనుచిత ప్రవర్తనతో ఆగ్రహం వ్యక్తం చేసిన రెజ్లర్లు గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పోలీసుల నీచమైన ప్రవర్తనతో బాధపడి నిరసనకు దిగిన రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా గురువారం తమ పతకాలు, అవార్డులను తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. న్యాయం కావాలని నిరసన వ్యక్తం చేస్తుంటే, తమను అవమానాలకు ...5లో

బేటీ బచావో ఇదేనా?: సీపీఐ(ఎం)

రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల చర్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. నిరసనకారులను వేధించే బదులు నేరుగా హెూంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలోని ఢిల్లీ పోలీసులు బీజేపీ, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని హితవు పలికింది. బేటీ బచావో అంటే ఇదేనా? అని ప్రశ్నించింది. దేశంలోని రెజ్లర్లు, రైతులు, జర్నలిస్టులు, యువతను అరెస్టు చేయడం దేశంలో కొత్త విప్లవానికి నాంది పలుకుతుందని రైతు నేత రాకేష్ టికాయిత్ అన్నారు. అరెస్టు చేసిన వారిని ఢిల్లీ పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెజ్లర్లపై క్రూరమైన దాడి వారి నిరసనను విధ్వంసం చేసే కుట్రకు పరాకాష్ట అని డీవైఎఫ్ఐ జాతీయ ...5లో

చెప్పకుండానే...!

పొంగులేటితో ఈటల భేటీపై బండి పెదవి విరుపు



- ఫోన్ లేకపోవడంతోనే అంటూ ముక్తాయింపు
- బండి వర్సెస్ ఈటల అన్నట్టుగా వ్యవహారం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కమలనాథుల్లో విభేదాలు గుప్పుమన్నాయి. పార్టీ అధ్యక్షుడికి తెలియకుండానే కొన్ని నిర్ణయాలు జరిగిపోతున్నాయి. తాజాగా బండి సంజయ్‌కి చెప్పకుండానే ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నాయకత్వంలో బృందం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో భేటీ కావడం చర్చనీయాంశమవుతున్నది. పార్టీకి సంబంధం లేని ఓ కీలకమైన నాయకుడితో సమావేశం కావడానికి ముందు పార్టీ అధ్యక్షుడితో మాట వరసకైనా చెప్పకపోవడంతో పార్టీలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి. చేరిక కమిటీ చైర్మెన్‌గా ఉన్న ఈటల రాజేందర్‌కు పొంగులేటిని కలవాలనే ఆదేశాలున్నప్పటికీ బండిని టేకోవర్ చేయడం పట్ల పార్టీ నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నది. అందులోనూ ఈటల, కొండా విశ్వేశ్వరరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముగ్గురు కూడా ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన వారే. కాబట్టి పార్టీలో వారి పెత్తనమేంటని బండి అనుచరులు ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావును పార్టీలో చేర్పించి మార్కులు కొట్టేయాలనుకున్న ఈటల బృందానికి ఈ పరిణామాలు తలనొప్పిగా మారాయి. ఇదే విషయంపై మీడియా బండి సంజయ్‌ని ప్రశ్నిస్తే తనకు ఆ విషయం తెలియదంటూ పెదవి విరుస్తున్నారు. పైగా, తన ఫోన్ పోయింది కాబట్టి కాల్ చేయకపోయి ఉండవచ్చంటూనే..ఎవరైనా, ఎవరినైనా కలువొచ్చు అంటూ దాటవేశారు. తాజా పరిణామాల్లో ఈటలకు, బండికి పొసగడం లేదనే విషయం బహిర్గతమవుతున్నది. నిప్పులేనిదే పొగ రాదన్నట్టుగా...రాజకీయ నేతలూ తమతో విభేదాలున్న నేతల పట్ల సూటిగా కాకుండా భావాల్లో వ్యక్తపరుస్తుంటారు. చెప్పకనే తమ మాటల్లో చెప్పాల్సిందంతా చెప్పేస్తారు. వారి మాటల్లో ఆ నేతల మధ్య సఖ్యత ఎతుందనే విషయం స్పష్టమవుతుంది. ఇప్పుడు బీజేపీలో అదే జరుగుతున్నది. రాష్ట్ర ...2లో

కనిపిస్తే కాల్చేయండి



మణిపూర్ గవర్నర్ ఆదేశాలు

- హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేయిదాటడంతో నిర్ణయం
- సంబంధిత ఉన్నతాధికారులకు ఉత్తర్వులు
- అల్లర్లలో చిక్కుకున్నవారి కోసం సహాయ కేంద్రాలు

వివరాలు 2లో..

ఢిల్లీలో బీఆర్ఎస్ భవన్

కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన పార్టీ అధినేత కేసీఆర్

- భద్రత పేరుతో తెలంగాణ పోలీసుల ఓవరాక్షన్
- మీడియాకు నో ఎంట్రీ



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) జాతీయ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. గురువారం నాడిక్కడ వసంత్ విహార్‌లో నిరాడంబరంగా బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభమైంది. మధ్యాహ్నం 1:05 గంటలకు రిబ్బన్ కట్ చేసిన కేసీఆర్ పార్టీ కార్యాలయంలోకి అడుగుపెట్టారు. అనంతరం పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1:30 నిమిషాలకు మొదటి అంతస్తులో పార్టీ అధ్యక్షుడిగా తనకు కేటాయించిన సీట్లో కూర్చొని నేతలతో కాసేపు ముచ్చటించారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో భాగంగా కేసీఆర్, గురువారం ఉదయం 11:40 నిమిషాలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో కేసీఆర్‌కు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం ...5లో



రాజకీయంగా కొట్లాడాలనుకుంటే మళ్లీ బీజేపీలో చేరొచ్చుగా?

బిల్లుల్లో తప్పులున్నాయా? రాజ్యాంగ వ్యతిరేక అంశాలున్నాయా?

- వాటిని ఆపడంతో విద్యార్థులకు నిరుద్యోగులకు,రాష్ట్రానికి నష్టం :హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజకీయంగా బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోరాడాలనుకుంటే గవర్నర్ తమిళిసై మళ్లీ బీజేపీలో చేరొచ్చుగా... అంటూ ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సూచించారు. గురువారం హైదరాబాద్ బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపించిన తొమ్మిది బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో ...5లో



తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి

నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వండి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ - నకిరేకల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లోని లక్ష్మీసుజాత ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని గురువారం తమ్మినేని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాలు ...5లో

సిమ్లాలో బీజేపీకి ఎదురుదెబ్బ

కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం

- సమ్మర్‌హిల్‌లో సీపీఐ(ఎం) గెలుపు



సిమ్లా : హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ జయకేతనం ఎగరేసింది. ఆ పార్టీ మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించింది. కార్పొరేషన్‌లో మొత్తం 34 వార్డులు ఉండగా కాంగ్రెస్‌కు 24 వార్డులు లభించాయి. ఇప్పటివం కూ బీజేపీ చేతిలో ఉన్న ఈ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ చేజిక్కించుకుంది. బీజేపీకి కేవలం 9 వార్డులు మాత్రమే దక్కాయి. సీపీఐ(ఎం)కు ఒక వార్డు రాగా అమ్ ఆద్మీ పార్టీ ఖాతా తెరవలేకపోయింది. సమ్మర్‌హిల్ (ఐదవ వార్డు)లో సీపీఐ(ఎం) అభ్యర్థి వీరేంద్ర ఠాకూర్ 78ఓట్ల మెజారిటీతో గెలుపొం దారు. గత ఎన్నికలలో కూడా సీపీఐ(ఎం) ఇదే స్థానంలో విజయం సాధించింది. బీజేపీ, కాంగ్రెస్ ...5లో

సంపాదకీయం

రెచ్చగొట్టే పశ్చిమ దేశాల మరో దుష్టయత్నం!

ఉక్రెయిన్ సంక్షోభంలో మరో మలుపు ఏమిటి? కొద్ది రోజుల క్రితం చైనా అధినేత షీ జిన్‌పింగ్ ఫోన్ ద్వారా జెలెన్‌స్కీకి చేసిన శాంతి ప్రతిపాదనలను ముందుకు పోకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందా? తన చేజారిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు పశ్చిమ దేశాల

డ్రోన్ల ఉదంతంపై అమెరికా, ఇతర ప్రధాన దేశాల స్పందన వెల్లడికావాల్సి ఉంది. తమ దాడులు తమ గడ్డ మీద తప్ప రష్యామీద జరపటం లేదని జెలెన్‌స్కీ చేతులు దులుపుకుంటే కుదరదు. వీటిని తాము నమ్మటం లేదని అమెరికా అన్నా చెల్లదు. దీనికి ప్రతిగా జెలెన్‌స్కీనే లేపేయాలని రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ పిలుపునివ్వటం పశ్చిమ దేశాల వలలో పడటమే. రేపు పశ్చిమ దేశాలే ఆ పని చేసి దాన్ని రష్యా మీద నెట్టగల సమర్థులున్నారు.

మద్దతుతో అటు ఉక్రెయిన్ సిద్ధం అవుతోంది. స్వాతంత్ర్యం ప్రకటించుకున్న డాన్ బోస్ రిపబ్లిక్‌లను కాపాడేందుకు, గత ఏడాది కాలంలో తన ఆధీనంలోకి తెచ్చుకున్న ప్రాంతాల మీద పట్టు నిలుపుకుంటూ భారీ ఎత్తున కొత్తగా దాడులు చేసేందుకు ఇటు రష్యా సన్నద్ధం అవుతోందన్న వార్తల గురించి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారు జామున మాస్కోలోని అధికార కేంద్రమైన క్రెమ్లిన్ సమీపంలో రెండు ఆధునిక డ్రోన్ల (పైలెట్లులేని చిన్న విమానాలు)ను కూల్చివేసినట్లు రష్యా ప్రకటించింది. తమ నేత పుతిన్‌ను హతమార్చేందుకు ఉక్రెయిన్ జరిపిన ఉగ్రదాడి ఇది అని పేర్కొన్నది. వాటితో తమకు సంబంధం లేదని జెలెన్‌స్కీ, దాని గురించి మాస్కో చెప్పే మాటలను నమ్మటం లేదని అమెరికా ప్రకటించింది. గతంలో ఇలాంటి ఉగ్రదాడులు జరిపినప్పుడల్లా ఇలాగే ఉటంకించారు.

ఉక్రెయిన్‌లో ఉన్నది పేరుకు పౌర ప్రభుత్వం తప్ప దాని ఆచరణ, చర్యలన్నీ ఉగ్రవాద శక్తుల స్వభావాన్నే కలిగి ఉన్నట్లు ఎప్పటి నుంచో అనేక మంది చెబుతున్నారు. గత ఏడాది కాలంలో రష్యా నుంచి ఐరోపాకు వెళ్లే ఇంధన పైప్ లైన్ విధ్వంసం, క్రిమియాలో ఒక వంతెన పేల్చివేత ఉదంతం, రష్యా మిలిటరీ స్థావరాల మీద జరిగిన దాడులన్నీ ఉగ్రవాదులు జరిపే వాటి స్వభావం కలిగినవే. వీటిలో ఏ ఒక్కదానినీ జెలెన్‌స్కీ లేదా అతగాడికి మద్దతు ఇస్తున్న పశ్చిమదేశాలేవీ ఖండించలేదు. నాటో, అమెరికా ఇచ్చిన పాత అస్త్రాలన్నింటినీ జెలెన్‌స్కీ సేనలు అవగొట్టాయి. ఆధునిక ఆయుధాలను ఇస్తే వాటిని సక్రమంగా వినియోగించే సత్తా వాటికి ఉందా లేదా అన్న అనుమానాలు పశ్చిమ దేశాలకు ఉన్నాయి. పరిమితంగా దాడులు చేస్తూ భారీ ఎత్తున విరుచుకుపడేందుకు పుతిన్ సేనలు సన్నాహాలు చేసుకుంటున్నట్లు చెప్పటం తప్ప అది ఎలా ఉంటుందన్నది ఇంతవరకు నాటో వేగులు తెల్సుకోలేకపోయారు. ప్రాణ నష్టం కలగకుండా ఉక్రెయిన్ మిలిటరీ, ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తూ రష్యా మిలిటరీ చర్యలను కొనసాగిస్తున్నది. అందుకే పుతిన్‌ను రెచ్చగొట్టి సంక్షోభ తీవ్రతను పెంచాలని పశ్చిమ దేశాలూ, ఉక్రెయిన్ చూస్తున్నది. వాటిలో భాగమే తాజా డ్రోన్ల ఉదంతం అన్నది



స్పష్టం. క్రెమ్లిన్ మీద డ్రోన్లు ఎగిరిన రోజే ఓల్నా అనే రష్యా చమురు నిల్వకేంద్రంపై జరిపిన డ్రోన్ దాడిలో అది దగ్ధమైనట్లు టాస్ వార్తా సంస్థ తెలిపింది. అది ఉక్రెయిన్ సరిహద్దుకు సమీపంలో ఉంది.

ఈ పరిణామం ప్రపంచ దేశాలకు సరికొత్త ఉగ్రవాద ముప్పును సూచిస్తున్నది. గంటకు 150కిలోమీటర్ల వేగంతో ఏడు గంటల పాటు ఎగురుతూ 25 నుంచి 95 కిలోల బరువును మోసుకపోగల మానవరహిత డ్రోన్లు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. వీటి ధర కూడా పది నుంచి ఇరవై వేల డాలర్లలోపే ఉంటుంది. వాటి కొనుగోలుతో పోలిస్తే కూల్చివేసేందుకు లక్షా నలభై నుంచి ఐదు లక్షల డాలర్ల వరకు ఖర్చు అవుతుందని టైమ్ పత్రిక పేర్కొన్నది. వీటిని బాంబులతో నింపి నిర్ణీత లక్ష్యంపై పేలే విధంగా చేయవచ్చు. క్రెమ్లిన్ కూల్చివేసిన రెండు డ్రోన్లు ఇలాంటివే. పుతిన్‌ను లేదా మరేదేశనేతనైనా ఇలాంటి వాటితో హతమార్చటం అంత తేలికకాదు. అందుకే జనంలో దిగజారుతున్న తన ప్రతిష్టను నిలుపుకొనేందుకు జెలెన్‌స్కీ ఇలాంటి వాటితో పబ్బంగడుపుకొనే ప్రచార ఎత్తుగడగా కొందరు వర్ణిస్తున్నారు. తాము కూడా రష్యన్ భూ భాగంపై దాడులు జరపగలమనే సంకేతాలను పంపటం తప్ప ఇది మరొకటి కాదు. నిజానికి ఇలాంటి డ్రోన్లను ఒక్క క్రెమ్లిన్ మీదనే కాదు వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్ మీదకూ పంపవచ్చు.

డ్రోన్ల ఉదంతంపై అమెరికా, ఇతర ప్రధాన దేశాల స్పందన వెల్లడికావాల్సి ఉంది. తమ దాడులు తమ గడ్డ మీద తప్ప రష్యామీద జరపటం లేదని జెలెన్‌స్కీ చేతులు దులుపుకుంటే కుదరదు. వీటిని తాము నమ్మటం లేదని అమెరికా అన్నా చెల్లదు. దీనికి ప్రతిగా జెలెన్‌స్కీనే లేపేయాలని రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ పిలుపునివ్వటం పశ్చిమ దేశాల వలలో పడటమే. రేపు పశ్చిమ దేశాలే ఆ పని చేసి దాన్ని రష్యా మీద నెట్టగల సమర్థులున్నారు. గతంలో జరిగిన అనేక యుద్ధాలు ఇలాంటి గిల్లీ కజ్జాలు, కుట్రలతోనే ప్రారంభమయ్యాయి. పుతిన్ బతికి ఉన్నంత వరకు చర్చలు జరిపేది లేదని ఉక్రెయిన్ గతేడాది ఒక తీర్మానం చేసుకుంది. షీ జిన్‌పింగ్ ప్రారంభించిన శాంతి చర్చలను మొగ్గలోనే తుంచేందుకు జరిగిన కుట్రలో భాగంగా కూడా తాజా డ్రోన్ దాడి జరిగి ఉండవచ్చు. ఇలాంటి కుట్రలను లోకానికి వెల్లడిస్తూనే రాజకీయ పరిష్కారం కోసం పుతిన్ యంత్రాంగం రెచ్చిపోకుండా వ్యవహరించాల్సి ఉంది.

ఒక బుద్ధుడి మౌనముద్ర ఈ ప్రపంచాన్ని శాసించింది!

బుద్ధుడు వేదానికైనా, జాతికైనా, పౌరోహిత్యానికైనా, ఆచారానికైనా తలొంచనివాడు. సత్యాన్వేషణలో నిబ్బరం, దిట్టతనం ఉంచుకుని, సర్వ ప్రాణులపైన ప్రేమ, కరుణ కురిపించిన ఉన్నతమైన వ్యక్తి. అలాంటి వాడు ప్రపంచంలో మరొకరు లేరు. నేను బుద్ధుడి సేవకుడికి సేవకుణ్ణి. అతనికి ముందుగానీ, వెనకాల గానీ ఎవరూలేరు. ఆయన తన స్వంతానికి ఏమీ చేసుకోలేదు. ఎంతటి కరుణానిధీ? ఒక గొర్రెపిల్ల కోసం తన ప్రాణాన్ని ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. ఆకలితో ఉన్న ఒక పులి కోసం తనను తాను అర్పించుకోవడానికి సిద్ధమయ్యాడు. చండాలుడి ఆతిథ్యం సైతం స్వీకరించి ఆశీర్వదించాడు. మొత్తం ప్రపంచాన్ని కౌగలించుకునేంత అనుకంపనను అందించాడు. ఈ భూమి మీద జీవించిన శ్రేష్టమైన వారిలో బుద్ధుడు మిక్కిలి శ్రేష్టమైనవాడు. తనను ఒక మహా మానవుడిగా భావించి, అందరూ తనని ఆరాధించాలని ఆయన ఎప్పుడూ అనుకోలేదు. అది ఆయనకు ఇష్టంలేని పనికూడా!

- బుద్ధుడి గురించి స్వామి వివేకానంద
- (వేరు వేరు సందర్భాలలో చెప్పిన విషయాలు)



డాక్టర్ దేవరాజు మహారాజు

గౌతమ బుద్ధుడు సాధారణ శకానికి ముందు 563-483 బిసిఈ మధ్య జీవించిన వాడు. కపిలవస్తు సమీపంలోని లుంబిని వనంలో యువరాజు సిద్ధార్థగా జన్మించాడు. వీరిది శాక్య క్షత్రియవంశం. శాక్యవంశీయుడు. గనకనే తర్వాత కాలంలో శాక్యమునిగా వ్యవహరింపబడ్డాడు. జ్ఞానోదయం అయిన తర్వాత బుద్ధుడయ్యాడు. బోధనల సారాంశమే 'బౌద్ధం' అయ్యింది. ఒక వ్యక్తి మంచి జీవితం గడపడానికి బుద్ధుని బోధనలు ఉపయోగపడతాయి. లుంబిని వనం ప్రస్తుతం నేపాల్‌లో ఉంది. అది ఆకాలంలో భారతదేశంలో అంతర్భాగం. సిద్ధార్థుడి తల్లి మహామాయ. ఆమె కొల్లియా యువరాణి. తండ్రి శుద్ధోధనుడు కపిలవస్తు రాజు. సిద్ధార్థుడికి చిన్న వయసులోనే యశోధరతో వివాహం జరిపిస్తారు. సిద్ధార్థ - యశోధర దంపతులకు 'రాహుల్' అనే కుమారుడు పుడతాడు.

ఇరవై తొమ్మిదో యేట సిద్ధార్థుడు ఇంటిని త్యజించాడు. దానినే 'మహాభినిష్క్రమణం' అని అంటారు. రాజమందిరం వదలి అడవిలో తిరుగుతున్నప్పుడు ఆయనకు అలరా కలామాతో పరిచయమయ్యింది. అతనే సిద్ధార్థుడికి తొలి గురువు. ఆయనే ధ్యానం గురించి, సాంకేతిక పరిజ్ఞానం నేర్పించాడు. సిద్ధార్థుడు తన ముప్ఫయి అయిదవ యేట నిరంజన నది ఒడ్డున బుద్ధగయ వద్ద - బోధి వృక్షం కింద నలభై తొమ్మిది రోజులు ధ్యానం చేశాడు. నిరంతరాయంగా ఏకధాటిగా చేసిన ఆ ధ్యానం వల్ల, సిద్ధార్థుడికి జ్ఞానోదయమైంది. నిరంజన నదికి ఇప్పటిపేరు ఫల్గు. బుద్ధ గయ బీహార్‌లో ఒకప్పుడు చిన్న గ్రామం. ఇప్పుడు అది ఒక పెద్ద బౌద్ధక్షేత్రమయ్యింది. బుద్ధుడి వల్లనే గయకు బుద్ధగయ అనే పేరొచ్చింది. ఇప్పుడు అది జిల్లా కేంద్రం. మహాబోధి మందిరం, పద్మాలు పూసే సరస్సులూ అక్కడ ఉన్నాయి. మగధ విశ్వవిద్యాలయం కూడా అక్కడే ఉంది. బుద్ధుడికి జ్ఞానోదయమయ్యాక రెండు వందల ఏండ్లకు అశోక చక్రవర్తి ఆ స్థలాన్ని సందర్శించాడు. ఆ బోధివృక్షం మొదట్లో ఒక వజ్రాసనాన్ని ఏర్పరిచాడనీ, అక్కడే ఒక మందిరం కట్టించాడనీ చెపుతారు. ఇప్పుడు అవి అక్కడ లేవు గానీ, వాటి అవశేషాలు మాత్రం తప్పక కనిపిస్తాయి.

భారతదేశంలో రెండువేల ఆరువందల సంవత్సరాల క్రితం - మతంగా కాక, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మార్గంగా బౌద్ధం ప్రారంభమయ్యింది. బుద్ధుడు తన తొలి ఉపదేశం (బోధన), తన ఐదుగురు శిష్యులకు సారనాథ్‌లో చేశాడు. దీన్నే ధర్మచక్రం అంటారు. ఇది ఉత్తర ప్రదేశ్‌లో ఉంది. ఇక్కడి ధమేక స్థూపం చాలా పెద్దది. ఇది సాధారణ శకం 500లో నిర్మాణమైంది. తెల్లని మకరానా పాలరాయితో నలభైమూడు మీటర్ల ఎత్తు - నిర్మించబడింది. బుద్ధుడి ఐదుగురు శిష్యుల పేర్లు - కౌండిన్య, అస్సాజి, భద్దియ, వప్పా, మహానామా, జ్ఞానోదయం అయిన తర్వాత బుద్ధుడు ఒక్కొక్క వారం ఒక్కొక్క చోట గడిపాడు. ఆ క్రమంలో ఏడవవారం ఆగ్నేయంలో ఉన్న రాజాయతన వృక్షం కింద గడిపాడు. ఇక్కడ బుద్ధుణ్ణి ఇద్దరు బర్మాదేశపు వ్యాపారస్తులు కలిశారు. వారు ప్రార్థన రూపంలో బుద్ధుణ్ణి శరణుకోరారు. "బుద్ధం శరణం గచ్ఛామి" - అని అన్నారు. అంటే నేను బుద్ధుణ్ణి శరణు కోరుతున్నాను అని అర్థం అదే ఆ తర్వాత ప్రార్థనగా ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం బుద్ధగయలో అనేక మఠాలు, స్మారక కట్టడాలు, దేశంలోనే అతి పెద్ద బుద్ధ విగ్రహం - అక్కడ ఉన్నాయి.

బౌద్ధంలో త్రిరత్నాలు అంటే మూడు ఆభరణాలు ఉన్నాయి. అవి ఏవంటే 1. బుద్ధుడు 2. ధమ్మం 3. సంఘం. ఇవే బుద్ధం శరణం గచ్ఛామి. ధమ్మం శరణం గచ్ఛామి. సంఘం శరణం గచ్ఛామిగా మనకు తెలుసు. బుద్ధుడు నాలుగు గొప్ప సత్యాలు చెప్పాడు. 1. దుఃఖం - అంటే బాధ. అందులో నిజం ఉంది. బౌద్ధం ప్రకారం ప్రతిదీ బాధే! అందుకే 'సబ్బం దుఃఖం' అన్నారు. అంటే సర్వం దుఃఖమయమే అని అర్థం! ఇది నొప్పిని అనుభవించే సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఒక వ్యక్తి అనుభవించే అసలైన నొప్పి - బాధ... దుఃఖం మాత్రమే! సముదాయ బాధకు ఒక కారణం ఉంటుంది.


2. తృష్ణ (కోరిక) బాధకు ప్రధాన కారణం అదే. బాధ జీవితంలో ఒక భాగం. 3. నిరోధ - అంటే బాధకు ముగింపు. అందుకు అష్టాంగిక మార్గం ఉంది. 4. నిబ్బానా అంటే మోక్షం. దుఃఖాలకు అంతం. బాధలకు ముగింపు. బాధల ముగింపునకు అష్టాంగిక మార్గాలు ఉపయోగపడతాయి. అవి ఏవంటే...

1. సమ్మా దిత్తి -సరైన అవగాహన.
2. సమ్మ సంకల్ప - సరైన ఆలోచన
3. సమ్మ కమ్మంట - సరైన చర్య
4. సమ్మ ఆజీవ - సరైన జీవనోపాధి
5. సమ్మ వాయమా - సరైన ప్రయత్నాలు
6. సమ్మ వాకా - సరైన ప్రసంగం
7. సమ్మా సతి - సరైన బుద్ధి
8. సమ్మ సమాధి - సరైన ఏకాగ్రత

బాధల ముగింపు ఎనమిది విధాలుగానూ ఎనిమిది రెట్లుగానూ ఉంటుంది.

సాధారణ శకానికి ముందు 483 బిసిఈలో బుద్ధుడు తన 80వ యేట ఖుషీనగర్‌లో మరణించాడు. ఇది ఉత్తరప్రదేశ్‌లో ఒక పట్టణం. గోరక్‌పూర్‌కు తూర్పున 53 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇప్పుడది ప్రసిద్ధ బౌద్ధక్షేత్రం. ఇక్కడే బుద్ధుడు 'మహా పరినిర్వాణం' చెందాడని బౌద్ధం చెపుతుంది. బుద్ధుడు తన సిద్ధాంతాలలో మధ్యమ మార్గానికి ప్రాధాన్యమిచ్చాడు. అయితే బుద్ధుడి జనన మరణాల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. 563 బిసిఈలో పుట్టాడని కొందరు చెపితే, లేదు 480 బిసిఈ అని మరికొందరంటారు. 483 బిసిఈలో పరినిర్వాణం చెందాడని కొందరంటే 400 బిసిఈ అని మరికొందరంటున్నారు. కొన్ని సంత్సరాల తేడా ఉన్నా, అందరూ ఒప్పుకున్నది సాధారణ శకానికి ముందే అని! 80ఏండ్లు జీవించాడని!! సంస్కృత భాషా ప్రభావంతో ఆయన పేర్లు - సిద్ధార్థుడు, గౌతముడుగా మారాయి. అసలైతే ఆనాటి పాలి భాషలో సిద్ధత్తా అని, గోటమా అని అనాలి. సంస్కృత ప్రభావంతోనే పాలి-పాళీ అయ్యింది. ధమ్మం - ధర్మం అయ్యింది.

సంస్కృత భాష మీద బ్రాహ్మణుల గుత్యాధిపత్యం ఉండేది. అందుకు విరుద్ధంగా బుద్ధుడు తన సందేశాల్ని ఆనాటి ప్రజల భాష అయిన పాలి భాషలో సరళంగా, మృదువుగా ప్రజలకు అందించేవాడు. అతని దయా గుణం, ప్రశాంత వదనం, సౌమ్య వచనం - చక్రవర్తిగా రాజ్యమేలాల్సినవాడు, సర్వస్వాన్నీ త్యజించి, ప్రజల కోసం పరిత్యాగ జీవితం కోరుకున్న ఆయన - ప్రజల్ని విశేషంగా ఆకర్షించేవాడు. ప్రజా సమస్యలకు ఆయన దగ్గర నైతిక పరిష్కారాలు సిద్ధంగా ఉండేవి. తెరచిన పుస్తకం లాంటి ఆయన జీవితమే ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజలకు



గొప్ప స్ఫూర్తినిస్తోంది. దేశంలోను విదేశాలలోనూ బౌద్ధం గొప్ప ప్రజాదరణ పొందడానికి, కాలక్రమంలో బలహీన పడడానికీ అనేక కారణాలు ఉన్నాయి. అశోక చక్రవర్తి మద్దతుతో, చొరవతో మధ్య ఆసియా దేశాలలో, శ్రీలంకలో బౌద్ధం ఉచ్ఛస్థితికి చేరింది. తన తర్వాత రాజు కావల్సిన వాణ్ణి - తన కుమారుడైన మహేంద్రను, కూతురు సంఘమిత్రను అశోకుడు బౌద్ధ ప్రచారం కోసం శ్రీలంకకు పంపాడు. ప్రసేన్‌జిత్, బింబిసారుడు, కనిష్కుడు మొదలైన రాజులు బౌద్ధాన్ని ఆదరించారు. రాజుల ప్రోత్సాహం, రాజపోషకుల కారణంగా ఆనాడు బౌద్ధం అనేక దేశాలకు వేగంగా వ్యాపించింది. బౌద్ధం వ్యాపించడానికి మరికొన్ని ముఖ్యకారణాలు ఉన్నాయి. వైదిక ధర్మం లాగా ఇది పిడివాదంగా లేదు. ఉదారవాదంగా ఉంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఉండం వల్ల అన్ని కులాల వారూ దీనిపట్ల

ఆధునిక కాలంలో కూడా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆరు లక్షల మందితో బౌద్ధం స్వీకరించారు. ఈ దేశానికి ఒక దిశా నిర్దేశం చేశారు. దాన్ని 'నవయానం' అన్నారు. మొన్నటికి మొన్న గుజరాత్‌లో 50వేల మంది బౌద్ధం స్వీకరించారు. మనుషులందరిదీ ఒకే స్థాయి - నైతికతే మనిషి వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది - మానవీయ విలువలే ముఖ్యం - లాంటి విషయాలకు ఆకర్షితులై... మతాల అడ్డుగోడలు కూల్చి బౌద్ధమార్గం స్వీకరిస్తున్నారు. విదేశాల నుండి ప్రముఖులు ఎవరు వచ్చినా మన దేశభక్తి - దేశ నాయకులు వారికి ఒక బుద్ధ విగ్రహం బహూకరిస్తున్నారు. అది మంచి పనే - కానీ, బుద్ధుడు చెప్పిన ఒక్క అంశమైనా మన దేశ నాయకులు తమ మెదళ్ళకు ఎక్కించుకుంటున్నారా? అన్నది అనుమానం!

ఆకర్షితులయ్యారు. పైగా మహిళలను కూడా సంఘంలో చేర్చుకోవడం వల్ల, బౌద్ధం అట్టడుగు హృదయాలను గెలుచుకుంది. ఆనాటి మగధలోని బ్రాహ్మణులు శూద్రులను చిన్నచూపు చూసి అవమానించేవారు. అందువల్ల కూడా, కుల కట్టుబాట్లను తెంచుకుని అధిక సంఖ్యలో ప్రజలు బౌద్ధాన్ని అక్కున చేర్చుకున్నారు. వివేకవంతులైన కొందరు బ్రాహ్మణులు కూడా బౌద్ధం స్వీకరిస్తూ ఉండేవారు.

ఆ రోజుల్లోనే కాదు, ఆధునిక కాలంలో కూడా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆరు లక్షల మందితో బౌద్ధం స్వీకరించారు. ఈ దేశానికి ఒక దిశా నిర్దేశం చేశారు. దాన్ని 'నవయానం' అన్నారు. మొన్నటికి మొన్న గుజరాత్‌లో 50వేల మంది బౌద్ధం స్వీకరించారు. మనుషులందరిదీ ఒకే స్థాయి - నైతికతే మనిషి వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది - మానవీయ విలువలే ముఖ్యం - లాంటి విషయాలకు ఆకర్షితులై... మతాల అడ్డుగోడలు కూల్చి బౌద్ధమార్గం స్వీకరిస్తున్నారు. విదేశాల నుండి ప్రముఖులు ఎవరు వచ్చినా మన దేశభక్తి - దేశ నాయకులు వారికి ఒక బుద్ధ విగ్రహం బహూకరిస్తున్నారు. అది మంచి పనే - కానీ, బుద్ధుడు చెప్పిన ఒక్క అంశమైనా మన దేశ నాయకులు తమ మెదళ్ళకు ఎక్కించుకుంటున్నారా? అన్నది అనుమానం! ఎక్కడి పాట అక్కడ పాడే వారు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా దేశ ప్రజలు అనుమానిస్తారే గాని, విశ్వసించరు. మానవీయ విలువలు నిలుపుకోలేనివారు ఎంతటి వారైనా - వారు, మనిషి కన్నా తక్కువే - బుద్ధుడు తెలియనివారు ఎవరూ ఉండరు. నిజానికి ప్రపంచంలో అత్యధికంగా తయారవుతున్న విగ్రహాలు బుద్ధుడివే. ఇంట్లో ఓ బుద్ధ విగ్రహం పెట్టుకోగానే సరిపోదు. 2500ఏండ్ల క్రితమే ఆ మహా మానవుడు ఏం చెప్పాడన్నది కొద్దిగానైనా తెలుసుకోవాలి. మనిషిగా మిగలాలంటే ఆ మార్గంలో ప్రయాణిస్తూ ఉండాలి. తరాలు మారుతున్నాయి. నిజమే- కానీ, ఆ మహాజ్యోతి అందించిన స్ఫూర్తి యొక్క తీవ్రత - ఏమాత్రం తగ్గడం లేదు. అందుకే బుద్ధుడు ఇంకా సజీవంగానే ఉన్నాడు!

(నేడు బుద్ధ జయంతి)

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.



అతన్ని పిలవండి!

బేటీ బచావో... బచావో!
వాడి ముఖంపై కొన్ని కన్నీళ్లు చల్లి లేపండి
తలపై మోది చెప్పండి
లేచి కళ్లు తెరచి చూడమనండి
వాళ్లు ఏడుస్తున్నారు.
నడిరోడ్డుపైనే వ్యధను ప్రవహిస్తున్నారు
అరుస్తున్నారు, అర్థిస్తున్నారు,
ఆక్రోశిస్తున్నారు, ఆవేదిస్తున్నారు
కాపాడమని చేతులు జోడించి
కళ్లల్లో నిప్పులు రాజేస్తున్నారు

అతన్ని పిలవండి.
ముఖం చాటేస్తున్న వాన్ని
ఖడ్గమృగాల కాపు కాస్తున్న వాన్ని
అధికారంకై భిక్షమెత్తుతున్న వాన్ని
చెప్పడమే తప్ప వినటం తెలియని వాన్ని

పిలవండి! పిలవండి!!
నిద్రిస్తున్నాడా! నటిస్తున్నాడా!!
చెంప చరిచి లేపండి!

ఇక్కడ
ఆడపిల్లలేడుస్తున్నారు...
ప్రశ్నలై మొలుస్తున్నారు
ఒట్టిమాటల్ని నిలేస్తున్నారు!
పిడికిళ్ళై లేస్తున్నారు.

- ఆనంద

ఆర్థిక సంక్షోభాల గుట్టు విప్పిన కారల్ మార్క్స్

ప్రపంచ ఆర్థిక మాంద్యం అన్ని దేశాలను ఆందోళన పరుస్తున్నది. ఈ మాంద్యం మరింత తీవ్రమై ఈ అక్టోబర్ నాటికి ప్రపంచ ఆర్థిక సంక్షోభంగా మారుతుందని అనేక మంది ఆర్థికవేత్తలు చెబుతున్నారు. 'ప్రపంచ దేశాలు ఈ ఆర్థిక మందగమనాన్ని తప్పించుకోలేవు' అని స్వయంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్ వాఖ్యానించాల్సి వచ్చింది. 80 సంవత్సరాల తర్వాత ఒకే దశాబ్దంలో రెండు ప్రపంచ మాంద్యాలు సంభవించడం ఇదే ప్రథమం అవుతుంది. మూడు దశాబ్దాల కాలంలో ప్రపంచ ఆర్థికాభివృద్ధి మూడోసారి అత్యంత అథమ స్థాయికి పడిపోయిందని ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. 107 దేశాల్లో 69 దేశాలు ఆహారం, ఇంధన ధరలు, ఆర్థిక కష్టాలను తీవ్రంగా ఎదుర్కొంటాయని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఉద్యోగులు తొలగించ బడుతున్నారు. చిన్న, మధ్యతరహా కంపెనీలు మూతపడుతున్నాయి. ఇంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ప్రపంచం ఎందుకు పదేపదే ఎదుర్కొంటున్నది? అనే ప్రశ్నకు సమాధానం తెలియాలంటే... సంక్షోభాలకు కారల్ మార్క్స్ చెప్పిన కారణాలను పరిశీలించాల్సిందే.




వి. రాంభూపాల్

కారల్ మార్క్స్ జర్మనీలోని ట్రియర్‌లో 1818 మే 5న జన్మించాడు. మార్క్స్ యుక్తవయసుకు వచ్చే నాటికి యూరప్‌లో పారిశ్రామిక విప్లవం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థ ఖండ ఖండాంతరాలకు విస్తరిస్తున్నది. రాచరిక పాలన స్థానంలో బూర్జువా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నది. ఆయన ఈ దశలో నాటి సామాజిక, రాజకీయ, ఆర్థిక విషయాలను పరిశీలించడం ప్రారంభించారు. విద్యార్థిగా, న్యాయవాదిగా, జర్నలిస్టుగా, తత్వవేత్తగా, ఆర్థికవేత్తగా, చరిత్రకారుడిగా అన్నిటికన్నా మించి మహా మనిషిగా, విశ్వనరుడిగా మానవ సమాజ పురోగతికి అనన్య సామాన్యమైన కృషి చేశాడు కారల్ మార్క్స్. పెట్టుబడిదారీ వ్యవస్థ ధగ ధగ వెలుగుల ముందు అందరూ సాగిలపడుతుంటే... మార్క్స్ మాత్రం పెట్టుబడి పొట్ట విప్పి అందులోని కుళ్ళును, దోచుకున్న రక్తమాంసాలను, దోపిడీ విధానాన్ని, అమానవీయతను, దాన్ని అంతం చేయాల్సిన అవసరాన్ని కార్మిక జనానికి చేప్పేందుకు తన యావజ్జీవితాన్ని త్యాగం చేశాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో అనివార్యంగా వచ్చే ఆర్థిక సంక్షోభాల మూలాలను, వాటిని పరిష్కరించే విధానాన్ని అత్యంత శాస్త్రీయంగా వివరించాడు. నేడు మార్క్స్ 205వ జయంతి. ప్రపంచమంతా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నది. అనేకమంది సంక్షోభాన్ని దాని ప్రభావాలను విశ్లేషిస్తున్నారు.

ప్రస్తుత సంక్షోభం తీవ్రత

2022 ప్రారంభంలో ప్రపంచ ఆర్థిక పురోగతి రేటు 6.1 శాతం ఉంటుంద్న అంచనా, అదే సంవత్సరం జూన్ నాటికి 3.0శాతం, ఇప్పుడు 1.7శాతానికి మించదని చెబుతున్నారు. ఐఎంఎఫ్ ప్రకటించిన '2023 నవంబర్ ప్రపంచ ఆర్థిక దృష్టి' ప్రకారం 2023లో 3.4శాతం నుండి 2.8శాతానికి పడిపోయిం దంటూనే 2024 నాటికి 3శాతం ఉంటుందని తెలిపింది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వృద్ధి నేలకు అతుక్కుపోతున్నట్లుగా 2023లో 2.7శాతం నుండి 1.3శాతానికి పడిపోయింది. అమెరికా 0.2, బ్రిటన్ 0.3, ఫ్రాన్స్ 0.7శాతానికి పరిమితం కావచ్చని, ఐరోపా యూనియన్ వృద్ధి ఈ సంవత్సరం 0 శాతంగా ఉంటుందని అంచనా. వర్ధమాన దేశాలన్నింటి వృద్ధి 2022లో 3.8శాతం ఉండగా, 2023లో 2.7శాతం ఉంటుందని అంచనా.

ఈ కాలంలో అమెరికాలోని ముఖ్యమైన రెండు పెద్ద బ్యాంకులు సిలికాన్ వ్యాలీ బ్యాంక్, సిగ్నేచర్ బ్యాంక్ కుప్పకూలాయి. ప్రఖ్యాత క్రెడిట్ సూయిస్ కూడా దాని ఈక్విటీ ధరల పతనాన్ని ఎదుర్కొంటున్నది. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నివారించేందు కోసమని ఫెడరల్ రిజర్వు బ్యాంకు వడ్డీరేట్లను భారీగా పెంచింది. 2022 ఫిబ్రవరి నాటికి అమెరికా వడ్డీరేటు 0.25 ఉండగా, 2023 ఫిబ్రవరి నాటికి 4.75శాతానికి పెంచింది. ఫెడరల్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపుతో 90దేశాల కరెన్సీ



విలువలు పతనమయ్యాయి.

మన దేశంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అబద్ధాలనే పునాదిగా కలిగి ఉంది. ఆర్థిక విషయాల్లో కూడా అబద్ధాల అంకెలనే ప్రచారం చేసుకుంటున్నది. ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా బాకా ఊదుకుంటున్నప్పటికీ వాస్తవంగా సగటు తలసరి ఆదాయంలో అంగోలా, ఐవరి కోస్ట్ దేశాల కంటే వెనుక ఉన్నాం.

నిరుద్యోగం- అసమానతలు

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) 2023 జనవరి 14న ప్రకటించిన 'ప్రపంచ ఉపాధి, సామాజిక అంచనాల' నివేదిక ప్రకారం ఈ సంవత్సరం 5.2కోట్ల పూర్తికాలం ఉద్యోగాలకు సమానమైన పని గంటలు తగ్గిపోతాయని పేర్కొంది. సర్వీసు రంగం ముఖ్యంగా ఐటి రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగుల వేతనాల కుదింపు, తొలగింపు, కొత్త ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ నిలిపివేత జరుగుతున్నాయి. గత 60 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఆహార ధరలు 2022లో పెరిగినట్లు ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ (డబ్ల్యుఎఫ్ఎఒ) తెలిపింది. పొరుగున ఉన్న పాకిస్థాన్‌లో ఈ సంవత్సరం 40శాతానికి పైగా ద్రవ్యోల్బణం పెరిగింది. ఒకవైపు పెరిగిన ద్రవ్యోల్బణం వల్ల కార్మికుల నిజ వేతనాలు ప్రపంచంలో 33,700 కోట్ల డాలర్ల మేర తగ్గిపోయాయి. మరోవైపు 2020 తరువాత 42లక్షల కోట్ల డాలర్ల కొత్త సంపద సృష్టించబడితే దానిలో మూడొంతులు పై స్థాయిలోని ఒక్క శాతం ధనికుల జేబుల్లోకి వెళ్లింది. ప్రపంచ శత కోటీశ్వరుల సంపద సగటున ప్రతి రోజు 270కోట్ల డాలర్ల చొప్పున పెరిగిపోయింది.

ఆర్థిక సంక్షోభాలు ఎందుకు వస్తాయి?

సులభంగా చెప్పాలంటే వరుసగా రెండు త్రైమాసికాలు (ఆరు నెలలు) గనుక స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు తిరోగమనంలో సాగితే ఆ దేశం మాంద్యంలోకి వెళ్లినట్లు పరిగణిస్తారు. మాంద్యం పెరిగి ఆర్థిక పునరుత్పత్తిలో తీవ్రమైన నిలుపుదల ఏర్పడితే ఆర్థిక సంక్షోభం అంటారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉత్పత్తి, పంపిణీ, వినిమయం గురించి విశ్లేషించే క్రమంలో కారల్ మార్క్స్ మాంద్యం గురించి సూత్రీకరించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ జీవకణం సరుకుల ఉత్పత్తి. ఉపయోగపు విలువ (మనిషి ఏదో ఒక అవసరాన్ని తీర్చే గుణం)తో పాటు, మారకపు విలువ ఉండేదే అమ్మబడుతుంది, కొనబడుతుంది. సరుకుకు మారకపు విలువ ఆ సరుకులో ఉన్న శ్రమ నుండే వస్తుంది. అందుకే సరుకులు అమ్మబడడం, లేదా కొనబడడం జరుగుతుందంటే ఆ సరుకులోని శ్రమ అమ్మబడుతుంది, లేదా కొనబడుతుంది అని అర్థం. సమస్త సరుకులు శ్రమ జనితాలే. సరుకు అమ్మడంలో వచ్చే లాభాలే పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రాణం. లాభం కోసమే ఉత్పత్తి, లాభం కోసమే అమ్మకం. లాభం లేకపోతే ఎలా మరీ. అని అమాయకంగా ఈ వ్యవస్థను బలపరచే వారు అంటారు. నిజమే కాని... ఆ లాభం ఎక్కడిదో చెప్పమంటాడు మార్క్స్. వారు నిజం చెప్పరు, చెప్పలేరు. ఒకవేళ చెబితే డిమాండ్, సప్లయ్ అనో, తక్కువ కొని ఎక్కువకు అమ్మడమనో, ముందే ధర నిర్ణయించుకోవడమనో కాకమ్మ కథలు చెబుతారు.

లాభం ఎక్కడి నుండి ఎలా వస్తుంది, అది ఎలా పెరుగుతుంది, చివరకు ఆ లాభమే ఈ వ్యవస్థ పతనానికి కారణమవుతుందో మార్క్స్ కులంకుషంగా వివరించాడు. లాభం ఉత్పత్తి క్రమంలో ఏర్పడి, మర్కెట్‌లో చేతికి వస్తుందన్నాడు. పెట్టుబడిదారుడు మార్కెట్‌లో భూమి, యంత్రాలు, ముడి పదార్థాలను కొంటాడు. వాటి నిజమైన ధరకే మరో పెట్టుబడిదారుడు ఉత్పత్తి చేసే పెట్టుబడిదారునికి అమ్ముతాడు. వీటితోపాటు మార్కెట్‌లో మరో ప్రత్యేక లక్షణమున్న సరుకును కొంటాడు అదే శ్రమ. వ్యవస్థ సృష్టించిన లేబర్ మార్కెట్ లోని రిజర్వు సైన్యం నుండి వీలైనంత చౌకగా ఈ శ్రమ అనే సరుకును కొంటాడు. కార్మికుల ఇచ్చే వేతనాల కంటే అదనంగా పనిచేయించుకోవడం ద్వారా అదనపు విలువ లేదా లాభం పొందుతాడు. లాభం మరింతగా పెంచుకోవడం కోసం అధునాతన యంత్రాలను ఫ్యాక్టరీలో ప్రవేశపెట్టి, కార్మికుల పని వేగం పెంచి తక్కువ మంది కార్మికులతో ఎక్కువ ఉత్పత్తి, ఎక్కువ లాభాన్ని పొందుతాడు. పని గంటలను పెంచడం, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్, పీస్ రేటు, వర్క్ ఫ్రమ్ హోమ్ ఇలా అనేక రకాల మార్గాల ద్వారా అధికోత్పత్తిని పెంచుతారు. దీనివల్ల కార్మికుల తొలగింపు, చిన్న పరిశ్రమల మూత పెరుగుతాయి.

దేశీయ, విదేశీ పెద్ద పెట్టుబడిదారులు తమలో తాము పోటీపడి వినియోగదారులను ఆకర్షిస్తారు. ఈ పోటీకి నిలబడలేని మధ్యతరహా కంపెనీలు మరింతగా మూతపడడం లేదా విలీనం చేయడం జరుగుతుంది. అదనపు నిరుద్యోగులు మరింతగా పెరిగి వారి కొనుగోలు శక్తి మరింతగా క్షీణిస్తుంది. ఇది సంక్షోభాన్ని తీవ్రం చేస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి రంగం మందగించడమే కాదు, సరుకుల ఉత్పత్తే సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. తన గొయ్యిని తానే తవ్వుకుంటాడు. ఆ గోతిలో తనే సృష్టించుకున్న కార్మిక వర్గపోరాటాల్లో ఈ వ్యవస్థ అంతం అవుతుందన్నాడు మార్క్స్.

అప్పటికే ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కోల్పోయిన వారు తోడవుతారు. వీరందరి కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. మిగిలిన ఆ కొద్దిపాటి కొనుగోలు శక్తిని తామే ఆక్రమించుకుని, తమ సరుకులే అమ్ముకునేందేకు దేశీయ, విదేశీ పెద్ద పెట్టుబడిదారులు తమలో తాము పోటీపడి వినియోగదారులను ఆకర్షిస్తారు. ఈ పోటీకి నిలబడలేని మధ్యతరహా కంపెనీలు మరింతగా మూతపడడం లేదా విలీనం చేయడం జరుగుతుంది. అదనపు నిరుద్యోగులు మరింతగా పెరిగి వారి కొనుగోలు శక్తి మరింతగా క్షీణిస్తుంది. ఇది సంక్షోభాన్ని తీవ్రం చేస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి రంగం మందగించడమే కాదు, సరుకుల ఉత్పత్తే సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. తన గొయ్యిని తానే తవ్వుకుంటాడు. ఆ గోతిలో తనే సృష్టించుకున్న కార్మిక వర్గపోరాటాల్లో ఈ వ్యవస్థ అంతం అవుతుందన్నాడు మార్క్స్.

ప్రపంచీకరణ విధానాల వల్ల సంక్షోభం కూడా ప్రపంచవ్యాప్తమైంది. సంక్షోభానికి శాశ్వత పరిష్కారం పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో సోషలిస్టు వ్యవస్థను నిర్మించడం. అందుకోసం కారల్ మార్క్స్ రచనలను విస్తృతంగా అధ్యయనం చేయాలి, నూతన సమాజ నిర్మాణానికి ఆచరణలో కృషి చేయాలి.

(నేడు మార్క్స్ 205వ జయంతి)



ఎక్కువ కాలం మన్నాలంటే..?

ఓవెన్, వాషింగ్ మెషీన్, డిష్‌వాషర్.. ఇలా ఇంట్లో ఎన్నో ఖరీదైన వస్తువులు ఉపయోగిస్తుంటాం. అయితే వాటి విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే త్వరగా పాడయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. మరి అవి ఎక్కువ కాలం మన్నాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..!

❑ కిచెన్‌లో మనం తరచూ ఉపయోగించే ఓవెన్, టోస్టర్, గ్రిల్.. వంటి వస్తువులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. వాటిలో వండేటప్పుడు నూనె, ఆహార పదార్థాల అవశేషాలు పాత్ర లోపల అతుక్కుపోతుంటాయి. వీటిని సరిగ్గా శుభ్రం చేయకపోతే వాటి పనితీరు క్రమంగా దెబ్బతింటుంది. కాబట్టి వంట పూర్తై, ఆయా వస్తువులు చల్లబడిన తర్వాత డిష్ వాషింగ్ లిక్విడ్ లేదా వెనిగర్ కలిపిన నీటిలో ఒక క్లాత్‌ను ముంచి, దాంతో వాటిని శుభ్రం చేయాలి. ఆపై పొడిగా తుడవాలి. ఇలా చేయడం వల్ల అవి ఎక్కువ కాలం మన్నుతాయి.

❑ కొంతమంది వాషింగ్ మెషీన్‌లో ఎలా ఉన్న బట్టలు అలానే వేస్తుంటారు. అలా వేసిన కొద్దిసేపటికి అందులోంచి శబ్దాలు వస్తుంటాయి. తీరా ఏంటని చూస్తే ప్యాంట్ జేబుల్లోంచి కాయిన్స్ బయట పడుతుంటాయి. కొన్ని సందర్భాల్లో ఈ కాయిన్స్ మెషీన్‌లో ఇరుక్కుపోయి అందులోని డ్రమ్‌ని డ్యామేజ్ చేసే అవకాశం ఉంటుంది. ఫలితంగా రిపేర్‌కి ఎక్కువ డబ్బులు ఖర్చు చేయాల్సి రావచ్చు. కాబట్టి వాషింగ్ మెషీన్‌లో బట్టలు వేసే ముందే పాకెట్లన్నీ చెక్ చేయడం, మడతలు విడదీసి వేయడం ఉత్తమం.

❑ వాషింగ్ మెషీన్‌లో బట్టలను పరిమితంగానే వేయాలి. కానీ, కొంతమంది ఒక్కసారికే పని అయిపోవాలని లోడ్‌కు మించి వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల మెషీన్‌లో ఉండే డ్రమ్ పనితీరు క్రమంగా తగ్గిపోతుంది. కాబట్టి మెషీన్ సామర్థ్యానికి తగ్గట్లే అందులో బట్టలు వేయాలి.

❑ డిష్‌వాషర్లకు క్రమంగా ఆదరణ పెరుగుతోంది. అయితే ఇందులో వేసే పాత్రల విషయంలో శ్రద్ధ తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా షార్ప్‌గా ఉండే పాత్రలు డిష్‌వాషర్‌లో వేయడం వల్ల అందులోని వినైల్ కోటింగ్ దెబ్బతినే అవకాశం ఎక్కువ. దాంతో తుప్పు సమస్య పొంచి ఉంటుంది. కాబట్టి డిష్ వాషర్‌ని ఉపయోగించేటప్పుడు షార్ప్‌గా ఉండే కత్తులు, ఫోర్క్స్, స్పూన్లు వంటి వాటిని అందులో వేయకపోవడం మంచిది.

❑ కొంతమంది గ్యాస్ స్టౌ బర్నర్లని శుభ్రం చేయడానికి సబ్బుని ఉపయోగిస్తుంటారు. ఇలా చేయడం వల్ల బర్నర్ రంధ్రాలు క్రమంగా మూసుకుపోయి మంట సరిగ్గా రాదు. అందుకే వీటిని శుభ్రం చేసేటప్పుడు తడి గుడ్డను మాత్రమే ఉపయోగించాలి.

గెలుపు అనేది అంత సులభం కాదు. చేసే పనిలో సఫలీకృతం కావడం, మంచి పేరు సంపాదించడం చాలా కష్టం. అనేక కష్టాలు అనుభవించి.. వాటి ఫలితాలు రుచి చూసి.. జీవితంపై కసితో గెలిచి తీరాలన్న పట్టుదలతో... ఒక్కొక్కమెట్టు ఎక్కి అనుకున్న గమ్యం చేరడానికి ఎన్నో ఎన్నెన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారు. మాటల తూటాలు గుండెల్లో గునపాలలాగా గుచ్చుతున్నా చలించక తమ గమ్యానికి చేరేవారు నూటికో కోటికో కొందరుంటారు. అలాంటి వారిలో ఈ బామ్మలు కూడా ఉన్నారు. వారే పెన్మెత్స ఉషా, దాట్ల సీతా రాజేశ్వరి.



బామ్మల వంట.. నోరూరేనంట

ఉరుకుల పరుగుల ఈజీవితంలో సరైన తిండి తినే సమయమే దొరకడంలేదు ఎవరికీ. యంత్రంలా బతుకుతు ఆధునిక పోకడల్లో కొట్టుకుపోతున్నారు ఎందరో. సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్న ఈ తరుణంలో సంప్రదాయ వంటకాల రుచి చూపిస్తున్నారు ఈ బామ్మలు.



ఓటమి గెలుపుకు నాంది

న్యూ బోయిన్‌పల్లిలోని వారి ఇంటిలోనే వంటలు చేస్తున్నారు ఈ అక్కాచెల్లెళ్ళు. పచ్చళ్లు, వివిధరకాల పొడులు, రకరకాల చిరుతిండ్లు, స్వీట్లు ఇలా ఏం కావాలన్నా మనం ఆర్డర్ ఇచ్చిన వెంటనే సిద్ధం చేస్తారు. మన ఇంటికి కూడా పంపిస్తారు. వీరి వంటకాల సువాసన కేవలం హైదాబాద్‌కే పరిమితం కాలేదు. దేశ విదేశాలకు కూడా విస్తరించింది. ఆర్డర్లపై విదేశాలకు సైతం పార్శిల్‌లలో పంపుతున్నారు. అయితే ఈ గెలుపు వారికి అంత సులభంగా దరి చేరలేదు. ఓటమి గెలుపుకు నాందీ అంటారు పెద్దలు. అవి వీరి విషయంలో చక్కగా వర్తిస్తుంది.



అరవై ఏండ్ల వయసులో...

మొదట్లో వీరు కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అయినా కూడా సహనంతో, ధైర్యంతో ఒక్కొక్క అడుగు ముందుకు వేసుకుంటూ వెళ్ళారు. రుచికరమైన వంటలు అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. ఈ బంగారు బామ్మలు 60 ఏండ్ల వయసులో కూడా ఇంకా కష్టపడుతున్నారు. తాము సంపాదించడంతో పాటు ఎందరికో పనికల్పిస్తున్నారు. మరెందరికో ఆదర్శంగా నిలబడుతున్నారు.

యువతకు ఆదర్శం

చదివిన చదువుకు సరైన ఉద్యోగాలు రాలేదని చింతించే నేటి యువతకు వీరు చక్కని ఆదర్శం. ఒక్క శాఖాహార వంటలే కాదు మాంసాహార వంటకాల్లోనూ వీరిది అందెవేసిన చెయ్యి. వారి చేతి వంట ఒక్కసారి రుచిచూసారంటే మళ్ళీ మళ్ళీ అడగాల్సిందే. ఆర్డర్ ఇచ్చి ఇంటికి తెప్పించుకోవలసిందే. అంతటి మహాద్భుతమైన రుచులతో అందరి మనసు దోచేస్తున్నారు.

వంటిల్లే వ్యాపార కేంద్రంగా

నేటికీ ఎంతో మంది మహిళలు బయటకు రాకుండా వంటింటికే పరిమితం అవుతున్నారు. అనేక కట్టుబాట్లు, మూఢాచారాలను బలవంతంగా మోస్తున్నారు. అలాంటి పరిస్థితులను ఎదిరించిన ఈ మహిళలిద్దరూ ఆ వంటింటినే తమ వ్యాపార సామ్రాజ్యంగా మార్చుకున్నారు. దేశ, విదేశాలలో సైతం ఒక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. స్త్రీలు అబలలు కారు ఏదైనా సాధించే సత్తా కలిగిన సబలలని నిరూపించారు ఈ అక్కాచెల్లెళ్ల అయిన పెన్మెత్స ఉషా, దాట్ల సీతా రాజేశ్వరి. తాము స్థాపించిన బాణలి అనే సంస్థ ద్వారా ఇంత మంచిపేరు తెచ్చుకున్నారు.

విజయ రహస్యం

సామాన్య ప్రజలే కాదు వీరి వంటకాలను ఎందరో ప్రముఖులు కూడా రుచి చూస్తున్నారు. మరిచిపోయామనుకున్న మన బామ్మల నాటి వంటకాలు తిరిగి మళ్ళీ ఇప్పుడు పరిచయం చేస్తున్నారు. నేటితరం వారికి తెలియని ఎన్నో వంటకాలకు పెద్దపీట వేస్తున్నారు. సందర్భానికి తగ్గట్లుగా స్వీట్లు చేయడం వీరి ప్రత్యేకం. పండుగలకు తగ్గట్టు స్వీట్లు తయారు చేసి అమ్మడం వీరి మరో ప్రత్యేకత. శుచిగా, రుచిగా, శుభ్రంగా చేసే ఈ వంటకాలు పిల్లలను, పెద్దలను కూడా ఆకర్షిస్తూ నోరూరించడం మాత్రం తథ్యం. అది వీరి విజయ రహస్యం మాత్రమే కాదు విజయ రహస్యం కూడా.

- వలిపే సత్యనీలిమ, 9502156813



పెరిగిన ఎన్నికల బాండ్ల విక్రయం

• కర్నాటకలో 2018తో పోలిస్తే తొమ్మిది రెట్లు అధికం

బెంగళూరు : కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలకు బాండ్ల రూపంలో పెద్ద మొత్తంలో విరాళాలు అందాయి. 2018తో పోలిస్తే ఇప్పుడు బాండ్ల రూపంలో పార్టీలకు తొమ్మిది రెట్ల సొమ్ము అధికంగా లభించింది. రాజకీయ పార్టీలకు నిధులు అందించేందుకు ఉద్దేశించిన ఈ బాండ్ల విక్రయాన్ని ఎస్‌బీఐ ఏప్రిల్ 3న ప్రారంభించి 12న ముగించింది. 29 శాఖల ద్వారా బాండ్లను విక్రయించింది. రాజకీయ పార్టీలకు అందించేందుకు ప్రజలు లేదా కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల నుంచి బాండ్లను కొనుగోలు చేయవచ్చు. కేంద్ర ప్రభుత్వం 2018 జనవరిలో ఎన్నికల బాండ్లను ప్రవేశపెట్టింది. గత నెలలో రూ. 970.50 కోట్ల విలువైన 1,470 ఎన్నికల బాండ్లను బ్యాంక్ విక్రయించింది. సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు సమాధానంగా బ్యాంక్ ఈ వివరాలు అందించింది. 2018 ఎన్నికల సమయంలో ఏప్రిల్‌లో రూ. 114.90 కోట్ల విలువైన 256 బాండ్లు అమ్ముడుపోయాయి. ఈ సంవత్సరం అమ్మిన బాండ్లలో 58 శాతం బాండ్లను ఢిల్లీలో పార్టీలు నగదుగా మార్చుకున్నాయి. హైదరాబాద్ ఎస్‌బీఐలో అత్యధికం గా రూ.335.30 కోట్ల విలువైన బాండ్లను విక్రయించారు. కోల్‌కతా, ముంబయి, చెన్నై, ఢిల్లీ బ్రాంచీలు ఆ తర్వాతి స్థానాలలో నిలిచాయి.

రాజకీయంగా కొట్లాడాలనుకుంటే మళ్లీ బీజేపీలో చేరొచ్చుగా?

(మొదటిపేజీ తరువాయి)

పెట్టారనీ, ఆ బిల్లుల్లో తప్పులున్నాయా? రాజ్యాంగ వ్యతిరేక అంశాలున్నాయా? అని ప్రశ్నించారు. బిల్లులను పెండింగ్‌లో పెట్టడం ద్వారా విద్యార్థులు, నిరుద్యోగులతో పాటు రాష్ట్రం నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ పద్ధతి సరిగా లేదని తెలిపారు. ఒకవైపు నా ప్రభుత్వమంటూనే....రాష్ట్రం ప్రతిష్ట దెబ్బతీసేలా సీ-20 సమ్మిట్‌లో మాట్లాడారని అభ్యంతరం వ్యక్తం చేశారు.

అభివద్ధి కోణంలో ఆలోచించి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి నాలుగేండ్లు పెంచితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ప్రయివేటు యూనివర్సిటీల బిల్లులను ఎందుకు ఆపారో చెప్పాలన్నారు. దీంతో ప్రొఫెసర్ల నియామకం చేపట్టలేకపోయామనీ, విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యారని విమర్శించారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వంగా తాము కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తే దాన్నెందుకు ఆపాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఏడు నెలలుగా యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు పెండింగ్‌లో పెట్టారనీ, దాంట్లో తప్పేముందో చెప్పాలని హరీశ్ రావు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు మెట్లు ఎక్కితే తప్ప కదలిక ఉండని పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో 1960 నుంచి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నియామకాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఒడిశా ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా కామన్ నియామకాలు చేపడుతున్నదని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా గవర్నర్ చర్యలుంటున్నాయని తప్పుపట్టారు.

సచివాలయం ప్రారంభానికి గవర్నర్ పిలవాలని రాజ్యాంగంలో ఉందా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. పార్లమెంటు భవనం, వందేమాతరం రైళ్ల ప్రారంభానికి రాష్ట్రపతిని పిలుస్తున్నారా? అని నిలదీశారు. తాము మహిళా గవర్నర్ అని గౌరవిస్తే...ఆమె రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తున్నారని తెలిపారు. "ఎమ్మెల్యే పోడెం వీరయ్య వినతి పత్రం ఇచ్చారని గవర్నర్ భద్రాచలం విలీన గ్రామాల బిల్లును ఆపారు.. ఇంతకన్నా అన్యాయం ఉంటుందా? అని ఆవేదన వ్యక్తం చేశారు. .వైద్యశాఖలో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు పెంచడానికి సంబంధించిన బిల్లును గవర్నర్ ఆపారు..ఆ బిల్లులో అభ్యంతర కరమైన అంశాలు ఏమున్నాయి. .అనేక రాష్ట్రాల్లో 65 నుంచి 70 ఏండ్లకు పదవీ విరమణ పెంచారు.

నేషనల్ మెడికల్ కౌన్సిల్ 70 ఏండ్లకు పదవి విరమణ వయసును పెంచవచ్చని మార్గదర్శకాల్లోనే ఉంది. వేరే రాష్ట్రాల్లో లేని అభ్యంతరం ఇక్కడ గవర్నర్ కు ఎందుకు? ఉమ్మడి జాబితా లో కొన్ని అంశాలు రాష్ట్రం జాబితాలో మరి కొన్ని అంశాలు ఉంటాయి.. వాటి కనుగుణంగా బిల్లులు ఉన్నాయా? లేదా? అని చూడటం వరకే గవర్నర్ భాధ్యత. సుప్రీం కోర్టులో ఏమైనా కేసులు ఉంటే గవర్నర్ బిల్లులు ఆపొచ్చు.ఈ బిల్లుల్లో అలాంటివి ఏమైనా ఉన్నాయా?. ...పదవీ విరమణ వయస్సు బిల్లును ఏడు నెలలు ఆపడం ద్వారా ప్రజలకు నష్టం చేశారు. .బెంగాల్లో 70 యేండ్లు ఉన్నపుడు ఇక్కడ 65 కు కూడా గవర్నర్ ఒప్పుకోరా? .... " అని హరీశ్ రావు ప్రశ్నించారు.

ఒక డాక్టర్ అయి ఉండి తమిళ సై ప్రజలకు వైద్య సదుపాయాలు అందకుండా చేయడం భావ్యం కాదన్నారు. ముఖ్యమైన బిల్లులు ఆపడం ద్వారా గవర్నర్ ప్రజలకు విద్య వైద్యం దూరం చేస్తున్నారని విమర్శించారు. నోటితో నవ్వుతూ నొసటితో గవర్నర్ వెక్కిరిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో 5 ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లుకు ఆమోదం తెలిపిన గవర్నర్ ఇపుడు అలాంటి బిల్లునే అడ్డుకుంటున్నారని గుర్తుచేశారు. మహారాష్ట్ర కర్నాటకల్లో ప్రైవేట్ యూనివర్సిటీలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని తెలిపారు. సిద్దిపేటలో వెటర్నరీ కాలేజీ మంజూరైనా...బిల్లు ఆమోదించకపోవడం వల్ల దానికి ప్రొఫెసర్ల కొరత ఉందని తెలిపారు.

కేసీఆర్ మామూలు వ్యక్తి కాదు...

సీఎం కేసీఆర్‌పై గవర్నర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని మంత్రి హరీశ్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. గవర్నర్ ఎన్నిసార్లు పోటి చేసినా గెలిచారా? అని ప్రశ్నించారు. ఒకేసారి ఎనిమిది మెడికల్ కాలేజీలు సీఎం కేసీఆర్ ప్రారంభించారనీ, ఒక్క ఎయిమ్స్ తెచ్చి పీఎం డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సూపర్ స్టార్ రజినీకాంత్ రాష్ట్రం గురించి తెలిసినంత కూడా గవర్నర్‌కు తెలియదని విమర్శించారు.

సిమ్లాలో బీజేపీకి ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలు అన్ని వార్డులకూ పోటీ చేశాయి. సీపీఐ(ఎం) నాలుగు చోట్ల అభ్యర్థులను నిలిపింది. 2017లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో బీజేపీ 17 వార్డులు గెలుచుకొని అధికారాన్ని దక్కించుకుంది. కాంగ్రెస్‌కు 12, సీపీఐ(ఎం)కు ఒక్క వార్డు రాగా నలుగురు స్వతంత్రులు గెలుపొందారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆలస్యంగా ప్రారంభమయ్యాయన్నారు. కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో పట్టాల్లేక ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతుందని చెప్పారు. ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గోనె సంచుల కొరత తీవ్రంగా ఉందన్నారు. 10 లారీలకు సరిపడా పంపాల్సిన గోనె సంచులను ఒకటి రెండు లారీలకు మాత్రమే సరఫరా చేస్తున్నారన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల నుంచి అన్‌లోడ్ మిల్లర్ల వద్ద జాప్యం జరుగుతుందని వివరించారు. ధాన్యాన్ని తూకం వేయడానికి తేమను సాకుగా చూపుతున్నారని, తరుగు తీయడం, బిల్లులో కోతలు పెట్టడం ద్వారా రైతులకు నష్టం కలుగుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐకేపీ కేంద్రాల్లో సరిపోయే విధంగా గోనెసంచులు, లారీలు, పట్టాలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన అన్ని పంటల వివరాలను సేకరించి పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. ఆయన వెంట తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, డీవైఎఫ్ఐ డివిజన్ మాజీ కార్యదర్శి రవీంద్రచారి, స్టాలిన్, సురేష్ ఉన్నారు.

ఢిల్లీలో బీఆర్ఎస్ భవన్

(మొదటిపేజీ తరువాయి)

పలికారు. అనంతరం నేతలతో కలిసి ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా మధ్యాహ్నం 12:54 నిమిషాలకు వసంత్ విహార్‌లోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కేసీఆర్‌కు మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా, ప్రారంభోత్సవ శిలాపలకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన భవనంలో వేద పండితులు సుదర్శన హెూమం నిర్వహించారు.

ఈ పూజల్లో మంత్రి కేటీఆర్, ఎంపీ సంతోష్ కుమార్‌లతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి కేసీఆర్ నేరుగా తుగ్లక్ రోడ్‌లోని అధికారిక నివాసానికి చేరుకున్నారు. అక్కడ కాసేపు పార్టీ ముఖ్య నేతలతో ముచ్చటించారు. అనంతరం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరారు.

తెలంగాణ పోలీసుల అత్యుత్సాహం

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా తెలంగాణ పోలీసులు అత్యుత్సాహం చూపారు. భద్రత పేరుతో హడావుడి చేశారు. ఉదయం నుంచే బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లే మార్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇక పదుల సంఖ్యలో వాహనాలతో ముఖ్యమంత్రి కాన్వాయ్ పార్టీ కార్యాలయానికి చేరుకోగానే...

కాన్వాయ్‌లోని సీఎం భద్రతా సిబ్బంది, ప్రత్యేక బృందాలు పోలీసులు అత్యుత్సాహం చూపారు. పార్టీ కార్యాలయానికి అరకిలో మీటర్ దూరంలో ఉన్న ప్రధాన మార్గాన్ని సైతం మూసివేసారు.

మీడియాకు నో ఎంట్రీ

బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మీడియాకు అనుమతి నిరాకరించారు. బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభ కార్యక్రమాన్ని రిపోర్టు చేసేందుకు తెలుగు మీడియా ప్రతినిధులతో సహా జాతీయ మీడియా ప్రతినిధులు ఉదయమే అక్కడకు చేరుకున్నారు.

మీడియాకు అనుమతి లేదని పోలీసులు, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. దీంతో కార్యక్రమం ముగిసిన వరకు మీడియా ప్రతినిధులు రోడ్డుపైనే నిరీక్షించారు.

చంపాలనుకుంటే..చంపండి!

(మొదటిపేజీ తరువాయి)

మాలివల్ జంతర్ మంతర్‌కు చేరుకున్నారు. ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. తాను ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్‌నని, బాధిత మహిళాలకు మద్దతు ఇవ్వడం తన బాధ్యతని స్వాతి మాలివల్ అన్నారు. ఆమె పట్ల కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. స్వాతి మాలివల్, హర్యానా కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ హుడా, ఆప్ ఎమ్మెల్యే సోమనాథ్ భారతిలను పోలీసులు అరెస్టు చేశారు. దీపేందర్ హుడాను వసంత్ విహార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే మహిళ మీడియా ప్రతినిధులను, రైతు సంఘాల నేతలను అరెస్టు చేశారు.

మరోవైపు జంతర్ మంతర్ వద్ద గురువారం భారీ స్థాయిల్లో పోలీసులను దించారు. బారికేడ్లనూ పెంచి ఆందోళన వద్ద అనేక ఆంక్షలను పెట్టారు. రెజ్లర్లకు మద్దతుగా జంతర్ మంతర్‌కు చేరుకున్న వారిని ఎక్కడిక్కడే అరెస్టు చేశారు. రెజ్లర్ గీతా ఫోగట్‌ను కర్నాల్ బైపాస్‌పై ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ మేరకు ఆమె ట్విట్టర్‌లో ఢిల్లీలోకి ప్రవేశించకుండా తనను పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. సింఘూ సరిహద్దు వద్ద రైతులను అరెస్టు చేసి బవానా సెక్టార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రెజ్లర్లకు బాలీవుడ్ నటి గౌహర్ ఖాన్ మద్దతు తెలిపారు.

ఢిల్లీ పోలీసులు మద్యం తాగి అసభ్య ప్రవర్తన

ఢిల్లీ పోలీసులు పీకలదాకా మద్యం తాగి తమను దుర్భాషలాడుతూ అసభ్యంగా ప్రవర్తించారని మహిళా రెజ్లర్లు ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి రోజులు చూడ్డానికేనా.. మేం పతకాలు సాధించింది?' అని రెజ్లర్ వినేష్ ఫోగట్ విరుచుకుపడ్డారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేతలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. 'నన్ను మగ పోలీసులు దుర్భాషలాడి నెట్టేశారు. మీరు మమ్మల్ని చంపాలనుకుంటే, చంపండి. మేం తిండి కూడా తినలేదు. మహిళలను దుర్భాషలాడే హక్కు ప్రతి పురుషుడికీ ఉందా? ఈ పోలీసులు తుపాకులు పట్టుకున్నారు. వారు మమ్మల్ని చంపగలరు" అని వినేష్ ఫోగట్ అన్నారు. "వర్షం కారణంగా పరుపులు తడిసిపోయాయి. దీంతో మేం నిద్రించడానికి మడత మంచాలు తీసుకువస్తున్నాం, దీనికి పోలీసులు అనుమతించలేదు. మద్యం మత్తులో ఉన్న పోలీసు ధర్మేంద్ర రెజ్లర్ వినేష్ ఫోగట్‌ను దుర్భాషలాడాడు. మాతో గొడవకు దిగాడు" అని మాజీ రెజ్లర్ రాజ్‌వీర్ తెలిపారు.

సిగ్గుచేటు : దాడికి పలువురి ఖండన

అంతర్జాతీయ వేదికలపై దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన రెజ్లర్లపై రాత్రిపూట ఢిల్లీ పోలీసులు ప్రవర్తించిన తీరును యావత్తు దేశం ఖండించింది. రాజకీయ పార్టీలు, నేతలతో పాటు దేశంలోని వివిధ రంగాలకు చెందిన వారు ఖండించారు. జాతీయ క్రీడాకారిణుల పట్ల వ్యవహరించిన తీరు సిగ్గు చేటని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల దాడిని ఖండించారు. మన దేశ క్రీడాకారులతో ఇటువంటి ప్రవర్తన సిగ్గు చేటు అని తెలిపారు. 'ఆడ పిల్లలను కాపాడండి' అని ఇస్తున్న నినాదం నయవంచన అని ఆరోపించారు. మన దేశ ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడటంలో బీజేపీ ఏమాత్రం వెనుకాడటం లేదన్నారు. ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లకు మద్దతుగా మార్చ్ చేపట్టిన ఢిల్లీ యూనివర్శిటీలో చదువుతున్న యువతుల పట్ల ఢిల్లీ పోలీసులు అన్యాయంగా ప్రవర్తించిన తీరు బాధాకరం, కలవరం కలిగిస్తోందని ఎన్‌సీపీ అధినేత శరద్ పవర్ పేర్కొన్నారు. "మన ఆడ బిడ్డల గౌరవ, మర్యాదలను ఈ విధంగా మంటగలపడం సిగ్గు చేటు" అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

రెజ్లర్ల పిటిషన్‌పై ముగిసిన సుప్రీం విచారణ

మహిళా రెజ్లర్ల ఫిర్యాదులపై డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టు గురువారం విచారణను ముగించింది. తదుపరి ఉపశమనం కోసం ఫిర్యాదుదారులు జ్యూరిడిక్షనల్ మేజిస్ట్రేట్, లేదా ఢిల్లీ హైకోర్టును సంప్రదించవచ్చని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. విచారణను పర్యవేక్షించాలని ఫిర్యాదుదారుల తరపు న్యాయవాది సుప్రీంకోర్టును కోరారు. కానీ అందుకు ధర్మాసనం నిరాకరించింది. 'అధికార మేజిస్ట్రేట్ కోర్టు లేదా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడానికి మేం మీకు స్వేచ్ఛ ఇచ్చాం' అని పేర్కొంది.

బేటీ బచావో ఇదేనా?: సీపీఐ(ఎం)

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఎఎ రహీం అన్నారు. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ, ఆలస్యం చేయకుండా బ్రిజ్ భూషణ్‌ను కటకటాల వెనక్కి నెట్టాలని డిమాండ్ చేశారు.

మా పతకాలు, అవార్డులు వెనక్కి ఇస్తాం : రెజ్లర్లు

(మొదటిపేజీ తరువాయి)

గురిచేస్తున్నారనీ, ఈ గౌరవం తమకెందుకని రెజ్లర్లు ప్రశ్నించారు. 'మా పట్ల ఇలాగే వ్యవహరిస్తే, మేం అన్ని పతకాలు, అవార్డులను తిరిగి ఇస్తాం' అని ఒలింపిక్ కాంస్య పతక విజేత బజరంగ్ పునియా అన్నారు. బ్రిజ్ భూషణ్‌ను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మహిళలను దుర్భాషలాడే హక్కు పురుషులకు ఉందా? అని ఖేల్ రత్న అవార్డు గ్రహీత వినేష్ ప్రశ్నించారు. "తాము పతకాలన్నింటినీ తిరిగి ఇస్తాం, మా ప్రాణాలను కూడా ఇస్తాం. అయితే కనీసం మాకు న్యాయం చేయండి" అంటూ వేడుకున్నారు.





రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

ధాన్యం కొనుగోలుకు మిల్లర్ల కొర్రీలు

ధాన్యం కొనుగోళ్లపై రోడ్డెక్కిన రైతులు

- 17 శాతం తేమ నిబంధనలకు మిల్లర్ల పాతర
- తడిసిన ధాన్యం కొంటామన్న ప్రభుత్వ ఆదేశం గాలికి

నవతెలంగాణ- రామాయంపేట/బెజ్జంకి

వరిధాన్యం సేకరణలో మిల్లర్లు సిండికేట్‌గా మారి నిబంధనలకు పాతరేసి రైతులకు కొర్రీలు పెడుతున్నారని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని తేమ పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నిబంధనల ప్రకారం మిల్లర్లు వరిధాన్యం సేకరించుకోవాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనలు చేశారు. మెదక్, సిద్దిపేట జిల్లాల్లో కొనుగోలు కేంద్రం వద్ద మిల్లర్లు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ గురువారం రైతులు నిరసనలకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారం గ్రామ ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద మిల్లర్లు.. ఎక్కడాలేని నిబంధనలను అమలు చేస్తూ కొర్రీలు



మొలకలు వచ్చిన ధాన్యాన్ని చూపుతున్న రైతు

పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దుక్కి దున్నినకాడి నుంచి పంట చేతికొచ్చే వరకు అడుగడుగునా అవస్థలు తప్పడంలేదన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినా.. 13 నుంచి 14 తేమ శాతమున్న వరిధాన్యాన్నే కొనుగోలు చేస్తామని కరాకండిగా చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 17 శాతం తేమ ఉన్న వరిధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా భేషరుతుగా కొనుగోలు చేయాలని, లేకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

మెదక్ జిల్లా రామాయంపేట మండలం డి ధర్మారం గ్రామ రైతులు.. ధాన్యంలో తేమ పేరుతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డెక్కారు.

ఆరుగాలం శ్రమించి పండించిన పంట, రాళ్ల వర్షానికి పంటపైనే నేలరాలిందని, మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే తేమ పేరుతో కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరబోసిన ధాన్యం ఎండగానే, తిరిగి మళ్లీ వర్షం పడి.. తడిసిపోతుందని, మొలకలు వచ్చి ఇప్పటికే బరువు పూర్తిగా తగ్గిపోయిందని రైతులు వాపోయారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చచెప్పారు. ధాన్యం కొనుగోలు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి

వారి డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయండి • సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రొబేషన్ కాలం ముగిసినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్)ను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి వాటిని పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు గురువారం ఆయన లేఖ



రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా జేపీఎస్‌లు 2019 ఏప్రిల్ నుంచి వివిధ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్నారని తెలిపారు. నోటిఫికేషన్ ప్రకారం వారి ప్రొబేషన్ కాలం గతేడాది ఏప్రిల్ నాటికే పూర్తయ్యిందని పేర్కొన్నారు. అయినా మరో ఏడాది పెంచుతూ ప్రభుత్వం జీవో ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ గడువు కూడా గతనెల 11వ తేదీతో ముగిసిందని వివరించారు.

రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ ఉండకూడదన్న సీఎం జేపీఎస్‌ల నాలుగేండ్ల ప్రొబేషన్ గడువు పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమని తెలిపారు. జేపీఎస్‌లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో వివిధ గ్రామాలకు అనేక అవార్డులు కూడా వారు తీసుకొచ్చారని తెలిపారు. స్థానిక సంస్థల్లో వారి పాత్ర చాలా కీలకమైనదని పేర్కొన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, గత ఏడు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని కోరారు.

డిమాండ్లు

- జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవోను విడుదల చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గడిచిన నాలుగేండ్ల ప్రొబేషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలి.
- ప్రస్తుతం పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులనందరినీ జేపీఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌లో భాగంగా పరిగణించి వారిని రెగ్యులరైజ్ చేయాలి.
- రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించాలి.
- మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాల నుంచి కారుణ్య నియమకాలు చేపట్టాలి.
- అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలి.
- జీవో నెంబర్ 317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలి. పరస్పర బదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశమివ్వాలి.

ఓఆర్‌ఆర్‌లో కేటీఆర్ పాత్ర

ఆ టెండర్‌ను వెంటనే రద్దు చేయాలి

- తనఖా పెడితే ఏ బ్యాంకైనా రూ.15వేల కోట్ల రుణమిస్తుంది
- ప్రభుత్వాస్తుల అమ్మకంపై తొందరెందుకు?
- ఎన్‌హెచ్ఐ అభ్యంతరాలను రాష్ట్ర సర్కారు పట్టించుకోలేదు
- బ్లాక్ లిస్ట్‌లోని కంపెనీకి టెండర్ ఎలా దక్కింది?: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

"ఔటర్ రింగ్ రోడ్డు టెండర్ల వెనుక వేల కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఐఆర్బీ సంస్థను ముందు పెట్టి ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్ చేసి కేటీఆర్ మిత్రులు ఈ సంస్థలోకి వస్తారు. తద్వారా అది కేటీఆర్ చేతుల్లోకి వెళ్తుంది. రేపు కేటీఆర్ అమెరికాలో స్థిరపడ్డా, కేసీఆర్ ఫామ్ హౌస్లో సేద తీరుతున్నా నెలకు రూ.100 కోట్ల ఆదాయం వచ్చే వనరుగా ఓఆర్‌ఆర్‌ను వినియోగించుకునే ప్రయత్నం" అని టీపీసీసీ అధ్యక్షులు ఎ. రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓఆర్‌ఆర్‌పై ఇంత రాద్ధాంతం జరుగుతుంటే సంబంధిత అంశంపై వివరణ ఇవ్వకుండా కేటీఆర్ ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. " ఓఆర్‌ఆర్ పై 2006లో తీసుకున్న రూ. 6,696 కోట్ల రుణం గతేడాది మార్చి 31తో తీరిపోయింది. ఓఆర్‌ఆర్‌కు ప్రస్తుతం ఏ రకంగా చూసినా లక్ష కోట్ల రూపాయల ఆస్తులున్నాయి. ఏడాదికి రూ.700 కోట్ల ఆదాయం వస్తున్నది. 30 ఏండ్లలో రూ.22 వేల కోట్ల ఆదాయం సమకూరే అవకాశాలున్నాయి. 30 ఏండ్ల ఆదాయాన్ని తనఖా పెడితే..వచ్చే ఆదాయంలో 70 శాతం 15 వేల కోట్ల రుణం ఏ బ్యాంక్ అయినా ఇస్తుంది. 48 గంటల్లో రుణం ఇప్పించేందుకు నేను కృషి చేస్తా. కేసీఆర్ ప్రభుత్వానికి..ప్రభుత్వ ఆస్తులను అమ్మేందుకు తొందరెందుకు? మూడు నెలల్లో పోయే ప్రభుత్వం 30 ఏండ్లకు లీజుకిస్తున్నది. తక్షణమే ఓఆర్‌ఆర్ టెండర్లను రద్దు చేసి స్విస్ ఛాలెంజ్ విధానంలో బేస్‌ప్రైస్ రూ. 7,388 కోట్లతో కొత్త టెండర్లను ఆహ్వానించాలి' అని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కొంటామన్న కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆస్తిని ఎందుకు ప్రయివేటుకు కట్టబెడుతున్నారని ప్రశ్నించారు. ఓఆర్‌ఆర్ టెండర్ల విషయంలో ఎన్‌హెచ్‌ఏఐ అభ్యంతరాలను సైతం పట్టించుకోలేదని విమర్శించారు. ఓఆర్‌ఆర్‌ను ఐఆర్బీకి కట్టబెట్టేందుకే హెచ్ఎండీఏ పరిధిలోకి మార్చడం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఓఆర్‌ఆర్ వెంట గ్రీనరీ బాధ్యతను సర్కారే తీసుకున్నదనీ, దీనిని వల్ల ఐఆర్‌బీకి రూ.1,200 కోట్ల రూపాయలు మిగులుతాయని చెప్పారు. వాస్తవంగా రూ. 6000 కోట్లకే టెండర్ దక్కినట్టు లెక్క అని వివరించారు. మాజర్ సంస్థ నివేదిక ప్రకారం టెండర్లు ఇచ్చామని అర్వింద్‌కుమార్ చెప్పడం సరిగాదనీ, ఆ సంస్థపై అనేక దేశాల్లో కేసులున్నాయని చెప్పారు. బ్లాక్‌లిస్టులో ఉన్న ఐఆర్‌బీకి టెండర్ ఎలా కట్టబెడుతారని నిలదీశారు.

"అర్వింద్‌కుమార్ మేం లేవనెత్తిన ఏ ప్రశ్నకు కూడా సమాధానం చెప్పలేదు. ఆర్టీఐ ప్రకారం అడిగిన సమాచారాన్నీ ఇవ్వలేదు. తెలంగాణ ఆస్తుల్ని కేసీఆర్ ప్రయివేటుకు అమ్మడానికి వీల్లేదు. లక్ష కోట్ల విలువైన ఓఆర్‌ఆర్‌ను అగ్గువకే ప్రయివేటుకు కట్టబెడుతున్నారు. ఓఆర్‌ఆర్ బిడ్‌లో అవినీతి నిజం. దోపిడీ నిజం. దీనికి సూత్రధారి, పాత్రధారి అర్వింద్‌కుమార్‌నే. ఆయనపై స్టేట్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేస్తాం. కేంద్రంలోని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, డీవోపీటీకు అరవింద్ కుమార్‌పై ఫిర్యాదు చేస్తా. ఓఆర్‌ఆర్ అంశంపై విచారణ చేయాల్సిందిగా కాగ్ కూడా ఫిర్యాదు చేస్తాం" అని రేవంత్ రెడ్డి అన్నారు. అవసరమైతే దీనిపై న్యాయ పోరాటానికి కూడా వెళ్తామని స్పష్టం చేశారు.

సరూర్‌నగర్ సభలో యూత్ డిక్లరేషన్

సరూర్‌నగర్‌లో ఈ నెల 8న నిర్వహించే సభకు ప్రియాంక గాంధీ హాజరవుతారనీ, ఆ సభలోనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యార్థులు, నిరుద్యోగులను ఎలా ఆదుకుంటామనే విషయాన్ని డిక్లరేషన్ రూపంలో వివరిస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు.

దేశం గర్వించేలా చేసినందుకు... రెజ్లర్లకు ఇదేనా రివార్డ్? : రేవంత్ రెడ్డి

దేశ రాజధాని ఢిల్లీలో మహిళా రెజ్లర్లతో ఢిల్లీ పోలీసులు దురుసుగా ప్రవర్తించడంపై ట్విటర్ వేదికగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "మహిళా సాధికారతపై బీజేపీ బూటకపు మాటలు చెబుతుండగా, ఒక ఒలింపిక్ పతక విజేత, ఇతర రెజ్లర్లపై ఢిల్లీ పోలీసులు అర్ధరాత్రి దురుసుగా ప్రవర్తించారు. ప్రభుత్వం నిరసనకారులపై తన బలాన్ని ప్రయోగిస్తోంది. కానీ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు!. పతకాలు తెచ్చి దేశం గర్వించేలా చేసినందుకు ఇదేనా రివార్డ్...?!" అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

అనుమతుల్లేని వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం ఆపాలి

- కృష్ణాబోర్డుకు సర్కారు లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భవిష్యత్తులో ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేసేసమయంలో బేసిన్‌లోని ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కృష్ణా ట్రిబ్యునల్-1 (బచావత్ ట్రిబ్యునల్) అవార్డులో పేర్కొన్నా ఏపీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాబోర్డుకు లేఖ రాసింది. ఈమేరకు రాష్ట్ర సాగునీటి పారుదల, ఆయకట్టు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్ మూడు పేజీల లేఖను ఇటీవల కృష్ణాబోర్డు చైర్మెన్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. తదనుగుణంగానే, బచావత్ ట్రిబ్యునల్ సెప్టెంబర్ 1960 తరువాత చేపట్టిన ప్రాజెక్టులకు కేటాయింపులు చేసినప్పుడు, కేవలం కృష్ణా నది బేసిన్ లోపలి ప్రాజెక్టులకు మాత్రమే నీటి కేటాయింపులు చేసిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు వ్యతిరేకంగా, వెలిగొండ ప్రాజెక్టు లాంటి కృష్ణా బేసిన్ ఆవలి ప్రాజెక్టులను, మిగులు జలాలను కేటా యించిందని లేఖలో సవివరంగా తెలియజేశారు. ఈ ప్రాజెక్టుల వల్ల, బేసిన్ లోని కరువు ప్రాంతా లకు నీరందించే తెలంగాణ ప్రాజెక్టులు (ఇప్పటికే నిర్మించినవి, నిర్మాణంలో ఉన్నవి) నష్ట పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల శ్రీశైలం రిజర్వాయర్ నుంచి రోజుకు ఒక టీఎంసీ చొప్పున బేసిన్ ఆవలకు నీటిని మళ్లించే వెలిగొండ ప్రాజెక్టును వెంటనే నిలువరించాలని కృష్ణా బోర్డుని తెలంగాణ కోరింది.

గోల్‌మాల్ గుజరాత్ మోడల్ కాదు.. గోల్డెన్ తెలంగాణ మోడల్

- జలదశ్యం నుంచి ఢిల్లీలో అద్వితీయ దశ్యం వరకు: ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి కావాల్సింది గోల్‌మాల్ గుజరాత్ మోడల్ కాదు..గోల్డెన్ తెలంగాణ మోడల్. జలదశ్యంలో ఒక్కరితో మొదలైన ప్రయాణం.. మహాప్రస్థానమై దేశ రాజధాని ఢిల్లీలో అద్వితీయ దృశ్యంగా అవతరించింది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా గులాబీ శ్రేణులందరికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవంలో కేటీఆర్ మాట్లాడుతూ 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదాన్ని నిజం చేసే వరకు విశ్రమించకుండా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం కేవలం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకే కాదని యావత్తు తెలంగాణ ప్రజలకి గర్వకారణం అన్నారు. కేసీఆర్ సారథ్యంలో పార్టీ కార్యశ్రేణుల పట్టుదల వల్లనే తెలంగాణ ఆత్మగౌరవ పతాకైన బీఆర్ఎస్ జెండా ఇవాళ సమున్నతంగా ఢిల్లీలో రెపరెపలాడిందని గుర్తుచేశారు. ఉద్యమ నాయకుడే.. ఉత్తమ పాలకుడని యావత్ దేశం కొనియాడుతున్న వేళ పార్టీ జాతీయ ప్రస్థానం నేడు ఒక చారిత్రక అవసరమని వెల్లడించారు. నాడు ఉద్యమ పార్టీగా పురుడుపోసుకుని, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన గులాబీ జెండా ఇప్పుడు దశాబ్దాలపాటు దగాపడ్డ దేశ ప్రజలను గెలిపించడానికే హస్తినలో అడుగుపెట్టిందని అన్నారు. ఉద్యమపాఠాల నుంచి మొదలుకుని యావత్ దేశానికి ఉజ్వలమైన పరిపాలనా పాఠాలు నేర్పిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని వివరించారు. ఈ మహాప్రస్థానంలో బీఆర్ఎస్ వేసిన ప్రతి అడుగు సంచలనమని, అధికార పార్టీగా తీసుకున్న ప్రతి నిర్ణయం ఓ సువర్ణ అధ్యాయమని కేటీఆర్ గుర్తుచేశారు. గోల్ మాల్ గుజరాత్ మోడల్ పనికిరాదని దేశప్రజలు గ్రహించిన నేపథ్యంలో గోల్డెన్ తెలంగాణ మోడల్‌పైనే ప్రస్తుతం చర్చ జరుగుతన్నదని చెప్పారు. జాతీయ రాజకీయ యవనికపై బీఆర్ఎస్ బలమైన ముద్ర వేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. బీఆర్ఎస్‌ను అజేయశక్తిగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న ప్రతి ఒక్క గులాబీ సైనికుడి బాధ్యత ఇప్పుడు మరింత పెరిగిందని, రానున్న రోజుల్లో మరింత సమరోత్సాహంతో కదంతొక్కాలని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ సాధన కోసం ఏ సంకల్పంతో బయలుదేరామో, అదే స్ఫూర్తితో దేశం కోసం కదంతొక్కాలని అన్నారు.

నష్టపరిహారం కోరడం నేరమా? : ఏఐపీకేఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం కోరడం నేరమా?అని అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం (ఏఐపీకేఎస్) ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాయల చంద్రశేఖర్, వి ప్రభాకర్, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి దేవారం, పి రామకృష్ణ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద కోదండరామ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, డీబీఎఫ్ శంకర్, రైతు నాయకులు కె రవి, విస్సా కిరణ్‌లను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.లక్ష, ధాన్యం, మామిడి తోటలకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హైకోర్టు ఎదుట వ్యక్తి దారుణ హత్య

- డబ్బుల విషయంలో గొడవ వల్లే..
- పరారీలో నిందితుడు

నవతెలంగాణ-ధూల్ పేట్

రాష్ట్ర హైకోర్టు ముందు నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి దారుణంగా హత్యకు గురయ్యాడు. డబ్బుల విషయంలో గొడవ వల్లే ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. హైదరాబాద్ చార్మినార్ పోలీస్టేషన్ ఇన్‌స్పెక్టర్ గురు నాయుడు తెలిపిన వివరాల ప్రకారం..

జియాగూడకు చెందిన మిథున్(35) ఐదారేండ్లుగా హైకోర్టు ముందున్న సులబ్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్నాడు. ఆ సమీపంలో అజాం అనే వ్యక్తి బండిపై పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. వీరిద్దరికి పరిచయం ఉంది. ఈ క్రమంలో మిథున్ వద్ద అజాం డబ్బులు తీసుకున్నాడు. ఆ డబ్బులు ఇవ్వాలని అజాంను తరచూ అడుగుతున్నాడు. ఇదే విషయంలో గురువారం మధ్యాహ్నం ఇద్దరి మధ్య గొడవ జరిగి వాదులాడుకున్నారు. మాటామాటా పెరగడంతో.. అజాం కోపంతో పండ్ల బండిపై ఉన్న చాకుతో మిథున్‌పై దాడి చేశాడు. తలకు, గొంతుకు తీవ్ర గాయాలు అవ్వడంతో మిథున్ అక్కడికక్కడే మృతిచెందాడు. పదివేల రూపాయల కోసమే ఈ దారుణం జరిగిందని స్థానికులు అంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు పరారీలో ఉన్నాడు. అజాం పాతబస్తీ తలాబ్ కట్ట ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ భేటీ.. చేరికపై తేల్చని పొంగులేటి

- జూపల్లితో కలిసి మాజీ ఎంపీతో చేరికల కమిటీ చర్చలు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో బీజేపీ చేరికల కమిటీ గురువారం భేటీ అయింది. ఖమ్మంలోని పొంగులేటి నివాసంలో దాదాపు 3 గంటలకుపైగా చర్చలు సాగాయి. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో పొంగులేటి ఇంటికి బీజేపీ చేరికల కమిటీ చైర్మెన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నేతృత్వంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, నేతలు ఏనుగు రవీందర్‌రెడ్డి, వెన్నం శ్రీనివాసరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి వచ్చారు. వీరు రావడానికి ఓ అరగంట ముందే జూపల్లి పొంగులేటి ఇంటికి చేరుకున్నారు. పొంగులేటి, జూపల్లి చేరికల కమిటీతో భేటీ అయ్యారు. చివరకు పొంగులేటి ఏ పార్టీలో చేరబోతున్నారనే అంశంలో ఎలాంటి స్పష్టతా రాలేదు.

చర్చల అనంతరం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. ఆ సమయంలో పొంగులేటి, జూపల్లి వారి వెంట లేరు. తామంతా వ్యక్తిగత స్నేహితులమని, తమ ఎజెండా ఒక్కటేనని కేసీఆర్ నియంత పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడమేనని ఈటల చెప్పుకొచ్చారు. పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మెన్ అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకే తాము ఇక్కడికి వచ్చామన్నారు. బీజేపీలో చేరాలని పొంగులేటి, జూపల్లిని కోరామన్నారు. తమ ఆశయం.. వారి ఎజెండా ఒక్కటే కాబట్టి సానుకూలంగా స్పందిస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. అయితే, పొంగులేటితో భేటీ విషయం తనకు తెలియదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కరీంనగర్‌లో చెప్పారు. తన దగ్గర ఫోన్ లేదు కాబట్టి సమాచారం ఇవ్వకపోయి ఉండొచ్చని, దీనిలో తప్పేమీ లేదనడం కొసమెరుపు.

ఇంకా ఎలాంటి నిర్ణయం లేదు : పొంగులేటి, జూపల్లి

బీజేపీ చేరికల కమిటీ బృందానికి వీడ్కోలు పలికాక పొంగులేటి, జూపల్లి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం లేదన్నారు. బీఆర్ఎస్ వ్యతిరేక ఓటు చీలకుండా పార్టీలను సంఘటితం చేస్తామన్నారు. ఏ చర్చలైనా ప్రాథమిక దశలోనే ఉన్నాయని పొంగులేటి చెప్పారు. ఇంకా ఎన్నికలకు ఐదారు నెలల సమయం ఉంది.. అనుచరులు, అభిమానుల అభీష్టం మేరకే నిర్ణయం ఉంటుందని పొంగులేటి, జూపల్లి తెలిపారు.

ఐసెట్ దరఖాస్తు గడువు 6 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ దరఖాస్తు గడువును ఈనెల ఆరో తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఐసెట్ కన్వీనర్ పి వరలక్ష్మి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో ఈనెల ఆరో తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశముందని తెలిపారు. ఆలస్య రుసుం రూ.250తో ఈనెల 12 వరకు, రూ.500తో 18 వరకు దరఖాస్తుల సమర్పణకు గడువుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తుల సవరణకు అవకాశముందని వివరించారు. ఈనెల 26,27 తేదీల్లో రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణలో 16, ఏపీలో నాలుగు కలిపి 20 ప్రాంతీయ కేంద్రాల పరిధిలో 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు **https://icet.tsche.ac.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పొరేషన్ చైర్మెన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్

- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర గీత కార్మిక సహకార, ఆర్థిక సంస్థ కార్పొరేషన్ చైర్మెన్‌గా సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్‌గౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉండనున్నారు. రవికుమార్ నల్గొండ జిల్లాలోని చండూరు మండలం బొడంగిపర్తి గ్రామానికి చెందినవారు. ఆయన జర్నలిస్టుగా వివిధ దినపత్రికలలో సుదీర్ఘ కాలం పని చేశారు. ప్రస్తుతం 'తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్' వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 'పీపుల్స్ ఫౌండేషన్' పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులందరిని ఏకం చేసి పోరుబాట పట్టించారు. తెలంగాణ ఉద్యమంలో మైలురాయిగా నిలిచిపోయిన మిలియన్ మార్చ్, సాగర హారం, సకల జనుల సమ్మెలో జర్నలిస్టు నేతగా ముందు నిలిచారు. తెలంగాణ ఉద్యమంలో తన పాత్రను గుర్తించి కార్పొరేషన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రవికుమార్‌గౌడ్ కతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి.. ముగ్గురు మృతి

- సిద్దిపేట జిల్లాలో విషాదం

నవతెలంగాణ-మర్కుక్

ప్రమాదవశాత్తు చెరువులో పడి ముగ్గురు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని యాకత్‌పురకు చెందిన షేక్ కైసర్(28), అతని అన్నకొడుకు షేక్ ముస్తఫా(3), బంధువు షాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్(17) బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి గజ్వేల్ మండలం మాక్త మాసాన్‌పల్లిలోని బంధువుల ఇంటికి వచ్చారు. గురువారం మధ్యాహ్నం అందరూ కలిసి వర్గల్ మండలం నెంటూరు-సామలపల్లి గ్రామాల మధ్యలో ఉన్న చెరువు వద్దకు వెళ్లారు. చిన్న బాబు ముస్తాఫ్ ప్రమాదవశాత్తు చెరువులో పడటంతో బాలున్ని కాపాడేందుకు షేక్ కైసర్, సొహెల్ ఇద్దరూ చెరువులోకి దిగారు. వీరిద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ రోధిస్తుండటంతో చుట్టుపక్కల వారు వచ్చి ఈతగాళ్ల సహాయంతో నీటిలో పడిన ముగ్గురిని ఒడ్డుకు చేర్చారు. అప్పటికే వారు మృతి చెందడంతో మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆస్పత్రుల

పనులు వేగవంతం చేయాలి

ఇక నుంచి నెలవారీగా పురోగతిపై సమీక్ష

- పది రోజుల్లో నిమ్స్ కొత్త నిర్మాణం టెండర్ పూర్తి చేయాలి
- నెలాఖరు వరకు పల్లె దవాఖానలు పూర్తి స్థాయిలో పని చేయాలి
- పని వేళలు, వైద్యుడి ఫోన్ నెంబర్ బోర్డులపై ప్రదర్శించాలి : వైద్యారోగ్యశాఖపై సమీక్షలో మంత్రి హరీశ్ రావు ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. వరంగల్ హెల్త్ సిటీ పనులు దసరా నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలనీ, ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని చెప్పారు. గ్రేటర్ పరిధితోపాటు, నగర శివారు ప్రాంత ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న సనత్‌నగర్, ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిమ్స్ విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించే 2,000 పడకల బిల్డింగ్‌కు పది రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక నుంచి నెలవారీగా వీటి పురోగతిపై సమీక్ష చేస్తానని, అధికారులు పురోగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆసుపత్రులు, నిమ్స్ కొత్త భవనం, డయాలిసిస్ సేవలు, బస్తీ దవాఖానలు, పల్లె దవాఖానలు, కంటి వెలుగు తదితర అంశాలపై మంత్రి హరీశ్ రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే దిశగా ఒక వైపు వైద్యం, మరోవైపు వైద్య విద్యను విస్తృతం చేస్తున్నట్టు చెప్పారు. వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ నిర్మాణాలకు సంబంధించి వైద్యారోగ్య శాఖ తరుపున అవసరమైన అన్ని –చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. కాబట్టి ఆర్ అండ్ బి అధికారులు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

డాక్టర్ నెంబర్ బోర్డుపై ప్రదర్శించాలి...

ఈ నెలాఖరు వరకు 3,206 పల్లె దవాఖనలు పూర్తి స్థాయిలో పని చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు అవసరం అయిన 321 ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించారు. 9 నుంచి 4 గంటల వరకు పని చేయాలనీ, పల్లె దవాఖాన పని వేళలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. డాక్టర్ ఫోన్ నెంబర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉండేలా బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు.

డయాలసిస్ సెంటర్లు ప్రారంభించాలి

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న డయాలిసిస్ కేంద్రాలు స్థానిక ఎమ్మెల్యేలతో ప్రారంభించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. మూడు క్లస్టర్లుగా విభజించి గాంధీ, ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులకు పరిశీలన బాధ్యతలు అప్పగించినట్టు చెప్పారు.

జూన్ ఆఖరుకు 500 బస్తీ దవాఖానలు...

హైదరాబాద్ పరిధిలో 350, ఇతర పట్టణాల్లో 150 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 363 బస్తీ దవాఖానలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మరో 57 బస్తీ దవాఖానలు. వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూన్ నెలాఖరు వరకు 500 బస్తీ దవాఖానలు పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ఆదివారం కూడా సేవలు అందిస్తున్నామనీ, అందరికీ తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు సేవలు అందించాలని చెప్పారు.



కంటి వెలుగు పరీక్షలు అందరికీ చేయాలి...

కంటి వెలుగు పరీక్షలు అందరికి చేయాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. 67 పని దినాల్లో 1.31 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులో ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ కోసం ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, ఆర్ అండ్ బి ఈఎన్సీ గణపతి రెడ్డి, డీఎంఈ డాక్టర్ కె.రమేష్ రెడ్డి, డీహెచ్ డాక్టర్ శ్రీనివాస రావు, టీవీవీపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, టిఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, సీఈ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖలో.... 1,331 మంది కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలోని ఏడు విభాగా ల్లోని మొత్తం 1,331 కాంట్రాక్టు ఉద్యో గులను క్రమబద్ధీకరిస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాల యంలో మంత్రి హరీశ్‌రావు ఉత్తర్వు ప్రతులను యూనియన్ల ప్రతినిధులకు అందజేశారు. రెగ్యుల రైజ్ అయిన వారిలో కుటుంబ సంక్షేమ విభాగంలో పలు పోస్టులు ఉన్నట్టు అధికారులు తెలిపారు ప్రభుత్వ నిర్ణయం పట్ల యూనియన్ల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికలు వస్తున్నాయ్

- మావోయిస్టుల యాక్షన్ టీమ్‌లపై కన్నేసి ఉంచండి: ఎస్పీలకు డీజీపీ ఆదేశాలు
- సరిహద్దు ప్రాంతాల ఎస్పీతో డీజీపీ వర్క్ షాప్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

త్వరలోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నాయని ఈ సంధర్భంగా మావోయిస్టు యాక్షన్ టీమ్‌లపై కన్నేసి ఉంచాలని రాష్ట్ర డీజీపీ ఐజీలు, ఎస్పీలను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ లో ని బస్తర్ దక్షిణ ప్రాంతంలో మావోయిస్టులు పేల్చిన మందుపాతరలో 10 మంది సాయుధ జవాన్లు బలైన నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ఎ న్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎత్తుగడలపై పోలీసు అధికారులతో ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ వర్క్‌షాప్‌లో ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న జిల్లాల ఎస్పీలు, డీఎస్పీలతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో డీజీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు దాదాపుగా అణచినప్పటికీ ఛత్తీస్‌గఢ్‌లో సాగుతున్న వారి కార్యకలాపాల తో ఎల్లప్పుడూ రాష్ట్ర పోలీసులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో పలు బహుళజాతి కంపెనీలు భారీ ఎత్తున పెట్టుబడులతో కార్యకలాపాలు సాగిస్తున్న నేపథ్యంలో మావోయిస్టుల ద్వారా జరిగే ఏ చిన్న విధ్వంసమైన పారిశ్రాకాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఏ చిన్న విధ్వంసమైనా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితికి సవాల్ గా నిలుస్తుందని డీజీపీ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాలలోని పోలీసు యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా మెలగాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా త్వరలోనే ఎన్నికలు సమీపిస్తుండటంతో దానిని ఆసరాగా తీసుకుని మావోయిస్టు యాక్షన్ టీమ్‌లు రంగప్రవేశం చేసే ప్రమాదం ఉందని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్ర పోలీసు శాఖలో ఎనభై శాతం మంది కొత్తగా రిక్రూట్ అయిన వారున్నందున మావోయిస్టుల కార్యకలాపాలపై వారికి సమగ్రంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు తగిన రీతిలో ఆయా జిల్లాల ఎస్పీలు యాక్షన్ ప్లాన్‌లను రూపొందించుకుని అనుసరించాలని అన్నారు. గ్రేహౌండ్స్ అదనపు డీజీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మావోయిస్టుల కార్యకలాపాలకనుగుణంగా వారిపై ఆధిపత్య ం సాధించే తీరులో పోలీసు బలగాలకు శిక్షణ నిస్తున్నామని అన్నారు.

ప్రకృతి వైపరీత్యాలకు రైతులే బలిపశువులు

- కేంద్ర నిధులను కూడా రాష్ట్రం అన్నదాతలకు ఇవ్వడం లేదు
- పంట నష్టాలకు బీమా అవసరం
- కోర్టులు తోసిన బండరాయి కదట్లేదు : రైతు స్వరాజ్య వేదికలో వక్తలు



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

ప్రకృతి వైపరీత్యాలకు రైతులే బలిపశువులవుతున్నారని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. నష్టపోయినా కౌలు రైతులను నమోదు చేసి అకౌంట్లలో నేరుగా చెల్లించాలని కోరారు. పంట నష్టం పరిహారం ఇవ్వాలంటూ కోర్టులు చెబుతున్నా...రాష్ట్ర ప్రభుత్వం బండరాయిలా కదట్లేదని విమర్శించారు.పంట నష్టపోయిన బీమా కల్పించాల్సిన అవసరముందని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనాలనీ, ధాన్యం సేకరణ కేంద్రాలు పెంచాలన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో 'తెలంగాణలో ప్రకృతి వైపరీత్యాలు, పంట నష్టాలు పంటల బీమా అవసరం' అనే అంశంపై వేదిక నాయకులు కన్నెగంటి రవి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా ఇప్పటివరకు దాదాపు రూ 56వేల కోట్ల పంట నష్టపోయిందని చెప్పారు. పంట బీమా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. పంట నష్ట ప్రాంతాల్లో సీఎం, మంత్రులు పర్యటించి, ఎకరాకు రూ. 10వేలు ఇస్తామని చెప్పినా, రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాల కోసం కేంద్రం ఏటా నిధులు ఇస్తున్నా...రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వడం లేదన్నారు. కర్నాటక, కేరళ, మహారాష్ట్రలో మద్దతు ధరలపై బోనస్ ఇస్తున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకం ధనవంతులకు ఉపయోగ పడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ ప్రణాళికే లేదని ఎద్దేవా చేశారు. ధరణి లోపాలను గుర్తించిన ప్రభుత్వం వాటిని సరిచేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా రైతుల ఇబ్బందుల దృష్ట్యా పంట బీమా అమలు చేయాలని కోరారు. టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం మాట్లాడుతూ రైతులకు రుణ సౌకర్యం లేకపోవడంతో ప్రయివేటు వ్యాపారుల వద్ద అప్పులు చేస్తున్నారని చెప్పారు. అప్పులు తీర్చేందుకు అడ్డికి పావుసేరు లెక్కన అమ్ముకుంటున్నారని తెలిపారు. రైతులు ఉపయోగించే ఉపకరణాల ధరలు పెరిగి, రైతులపై భారం పడుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అందుకోసం సీఎం ఇంటివద్ద ధర్నా చేయాల్సిన అవసరముందన్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ నేత కోదండరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కంటే వడగండ్ల వాన నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. రైతు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేశాయని విమర్శించారు. వ్యవసాయ విపత్తులను బీఆర్ఎస్, బీజేపీ రాజకీయాలకు ఉపయోగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మార్కెట్లలో రైతు తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. సోషల్ డెమొక్రటిక్ ఫోరం అధ్యక్షులు ఆకునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల సమస్యలపై డ్రామా ఆడుతున్నదని విమర్శించారు. రైతులను పట్టించుకోవడంలేదని చెప్పారు. అనంతరం రైతు సమస్యలపై వినతిపత్రం సమర్పించేందుకు వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన నాయకులను సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద అరెస్టు చేశారు. వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో సోమశేఖరరావు, విస్సాకిరణ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత డాక్టర్ సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు పి శంకర్ పాల్గొన్నారు.

లెక్క తేలింది..సాయం మిగిలింది..!

కొన్ని జిల్లాల్లో పంట నష్టం సర్వే వివరాలు పూర్తి

వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటను చూపిస్తున్న ఈ రైతు పేరు రమేష్. నేరడిగొండ మండలం కుప్టి గ్రామం. నాలుగెకరాలు కౌలుకు తీసుకొని మొక్క జొన్న పంట వేశారు. వడగండ్ల వర్షానికి పంటంతా నేలవాలింది. దీంతో ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఇలాంటి రైతులకు కూడా సాయం అందించేలా చర్యలు చేపడుతోంది.

- కొన్ని జిల్లాల్లో పూర్తయిన మొదటి విడత సర్వే
- ఈ నెల 12 నుంచి రైతుల ఖాతాల్లో పరిహారం జమ

రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలల్లో రెండుసార్లు వడగండ్ల వర్షాలు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వడగండ్ల వర్షాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టాల లెక్క కొలిక్కి వచ్చింది. వండగండ్ల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సేకరించారు. క్లస్టర్ల వారీగా నష్టం జరిగిన ప్రాంతాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకున్న అధికారులు ఆన్‌లైన్‌లో క్రోడీకరించే ప్రక్రియ చేపడుతున్నారు. సీఎం ప్రకటించిన ప్రకారం ఎకరాకు రూ.10వేల నష్ట పరిహారాన్ని ఈనెల 12వ తేదీ నుంచి అందజేస్తామని మంత్రి ఇటీవల ప్రకటించారు. ఆ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 3వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. తొలి విడతలో 1002 ఎకరాలు, రెండో విడతలో మరో 2వేల ఎకరాల వరకు నష్టం వాటిల్లినట్టు తేల్చారు. వీరితోపాటు వ్యవసాయాన్ని నమ్ముకొని సాగు చేస్తున్న కౌలు రైతులను కూడా ఆదుకోవాలని సీపీఐ(ఎం), సీపీఐ కోరడంతో సీఎం ఆ మేరకు స్పందించి ప్రకటించారు. నష్టపోయిన రైతులతోపాటు కౌలు రైతులకు కూడా ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం అందజేయనుంది. ఈ సాయం డబ్బులను ఈ నెల 12వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుందని అధికారులు చెబుతున్నారు.

పంట ఇంటికొచ్చే సమయంలో వడగండ్ల వర్షం కురవడంతో చేతికొచ్చిన పంట నేలపాలైంది. వేసవిలో రబీలో సాగైన పంటలు కూడా భారీ వర్షాలకు నష్టం జరగడంతో రైతులు దీనస్థితిలో ఉన్నారు. ఈ తరుణంలో రైతులను ఆదుకుంటామని అధైర్యపడకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు గ్రామాల వారీగా సర్వే చేయాలని ఆదేశించడంతో అధికార యంత్రాంగం ఆ సమయంలో ఆదిలాబాద్ జిల్లాలో 1002 ఎకరాల్లో నష్టం జరిగిందని సర్వే పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించింది. ఇందుకు ప్రభుత్వం రైతుల వారీగా ఎకరానికి రూ.10వేల చొప్పున జమ చేసేందుకు ఆదిలాబాద్ జిల్లాకు రూ.కోటి విడుదల చేసింది. అన్ని జిల్లాల్లోనూ మొదటి విడతగా నిధులను విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. తాజాగా వారం రోజుల కిందట మళ్లీ వడగండ్ల వర్షం రావడంతో మొక్కజొన్న, జొన్న, వరి, మిర్చి ఇతరత్రా పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో అన్నదాతలు ఆందోళనకు గురయ్యారు. ఇది వరకు నష్టం జరిగిన పంటలకే పరిహారం రాకపోగా.. తాజాగా మరింత నష్టం జరగడంతో రైతులు కోలుకోలేని పరిస్థితికి చేరుకున్నారు. దాంతో ప్రభుత్వం మరోసారి సర్వే చేసి వివరాలు అందజేయాలని చెప్పడంతో అధికార యంత్రాంగం ఈ దిశగా చర్యలు చేపట్టింది.

ఈ నెల 12నుంచి పరిహారం..!

ప్రస్తుతం వ్యవసాయశాఖ ద్వారా రెండు విడతల్లో సర్వే పూర్తిచేసిన అధికారులు ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ నెల 10వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తిచేయనున్నారు. మరోపక్క నష్టపోయిన రైతులకే కాకుండా కౌలు రైతులకు సంబంధించి కూడా అధికారులు గ్రామాల వారీగా వీరి వివరాలను తీసుకుంటున్నారు. రైతుల బ్యాంక్ ఖాతా, పట్టాదారు పాసుపుస్తకం తదితర వివరాలన్నీ నమోదు చేసుకుంటున్నారు. ఈ పరిహారం నేరుగా రైతుల ఖాతాలకే ప్రభుత్వం జమ చేయనుంది.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వివరాలు



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఈ ఏడాది రెండు సీజన్లలో పంటలు తీవ్రంగా నష్టపోయాయి. వానాకాలం అతివృష్టి, యాసంగి అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటలు నేలపాలయ్యాయి. కనీసం పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ఉమ్మడి జిల్లాలో 12,489 ఎకరాల్లో సుమారు రూ. 62 కోట్ల పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారు. 8,822 రైతు కుంటుబాలు రోడ్డున పడ్డాయి. రంగారెడ్డి జిల్లాలో 4721 ఎకరాల పంటలు తీవ్రంగా నష్టపోయాయి. వికారాబాద్ జిల్లాలో 7,766 ఎకరాలో 4,369 మంది రైతులు పంట నష్టపోయారు.

సర్వే పూర్తయింది

పుల్లయ్య, జిల్లా వ్యవశాఖ అధికారి, ఆదిలాబాద్

జిల్లాలో వడగండ్ల వర్షంతో నష్టపోయిన పంటల వివరాలను సేకరించాం. ఈ ఏడాది మార్చిలో కురిసిన వర్షాలతోపాటు ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం. 12వ తేదీ నుంచి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో పరిహారం జమ చేస్తుంది.

ఘనంగా మాజీ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త జన్మదిన వేడుకలు హ్యూమన్ రైట్స్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ శాసన మండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్ జన్మదిన వేడుకలను గురువారం రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొగ్గారపు వరుణ్ వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ పెద్ది శంకర్, యువత కమిటీ అధ్యక్షుడు శివ నేత, కోఆర్డినేటర్ ప్రవీణ్, అఖిల్, సుధీర్, సాత్విక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఎంపీ భూషణ్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వనస్థలిపురం పనమా చౌరస్తా వద్ద బీజేపీ ఎంపీ బీచ్ భూషణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చరణ్‌రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ ఉమెన్ రెజ్లర్లను జాతీయ రెజ్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బీచ్ భూషణ్ లైంగికంగా వేధించడం సిగ్గుచేటన్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీచ్ భూషణ్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమెన్ రెజ్లర్లకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతీయువకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తమా దినోత్సవం సందర్భంగా

'అందరికీ ఆస్తమా వైద్యం'



నవతెలంగాణ-హయత్‌నగర్

కామినేని హాస్పిటల్స్ ప్రతి ఏటా మొదటి మంగళవారం నిర్వహించే ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా 'అందరికీ ఆస్తమా వైద్యం' పేరుతో ఉచితంగా చెకప్, అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి, కామినేని హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీఓఓ) డాక్టర్ గాయత్రి కామినేనిలు మాట్లాడారు. ఆస్తమా వ్యాధి దేశంలో 33 మిలియన్ల మంది, ప్రపంచ వ్యాప్తంగా 300 మిలియన్లకుపైగా ప్రజలను ప్రభావితం చేస్తోందన్నారు. ఆస్తమా అనేది జీవితకాల రుగ్మత అని, దీన్ని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. ఆస్తమాతో బాధపడు తున్న వారిని ఆదుకోవడానికి కామినేని ఆసుపత్రి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ ప్రపంచ ఆస్తమా దినోత్సవం, ఉబ్బసం గురించి అవగాహన పెంచడానికి కామినేని హాస్పిటల్స్ మే 2 నుండి మే 6 వరకు ఉచిత ఆస్తమా స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామినేని ఆస్పత్రి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ రవీంద్రారెడ్డి ఉన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన కార్పొరేటర్ గీత



నవతెలంగాణ - ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని మహిళా భవన్‌లో నూతన కంటి వెలుగు కేంద్రాన్ని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, మెడికల్ ఆఫీసర్ సౌందర్యలతోకలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళా భవన్ కేంద్రంలో జూన్ 5వ తేదీ వరకు ఈ కంటి వెలుగు సెంటర్ ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ భోగ ప్రకాష్, సిస్టర్లు ప్రమీల, బీఆర్ఎస్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అబ్బే బాయ్, రామానుజన్, ఆటో శీను, రవీందర్ గౌడ్, యాదగిరి, పోచయ్య మహిళా అధ్యక్షురాలు సుభద్ర, డాక్టర్ అనిత, ఆప్తమాలజిస్ట్ గ్రేస్, డీఈఓ పారిజాత, ఏఎన్ఎంలు అండాలు, వసంత, ఆశా వర్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

'డా.బీఆర్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త'



నవతెలంగాణ- నాగోల్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని ఏడీజీ, హెచ్ఓడీ జనార్ధన ప్రసాద్ అన్నారు.జియాలజికల్ సర్వే ఆఫ్ ఆల్ ఇండియా (జీఎస్ఐ), ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆధర్ల మహేశ్, ప్రాంతీయ కార్యదర్శి మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నాగోల్ డివిజన్లోని బండ్లగూడలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఎస్ఎన్ మూర్తితో కలిసి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన ప్రసాద్ మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ మహిళలకు హక్కులను కల్పించి వారికి ఎంతో తోడ్పాటును అందించారన్నారు. అనంతరం పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు. అనంతరం దళిత రత్న అవార్డులను అందుకున్న బీఎస్ఐ ఉద్యోగులు మధిర సత్యనారాయణ, జి.శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీడీజీలు సంతోష్ కుమార్ త్రిపాఠి, ఎస్ఎన్ మహా పాత్ర, అంశుమన్ ఆచార్య, జీఎస్ఐ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.





మండుటెండల్లో ప్రయాణికులు



బస్సు షెల్టర్లు లేక బస్ స్టాప్‌కు వచ్చిన ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎండోచ్చినా.. వానోచ్చినా.. బస్‌స్టాప్ వద్ద రోడ్డుపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండ తీవ్రతను తట్టుకోలేక కొందరు ప్రయాణికులు నీరసపడి అల్లాడిపోతున్నారు. దీంతో అక్కడ వేచి ఉండలేక ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. మరి వీరి బాధను పట్టించుకునే నాథుడే లేడా..?

- నాగోల్ పరిధిలో పలుచోట్ల బస్సు షెల్టర్లు లేవు
- ఎండోచ్చినా.. వానోచ్చినా.. రోడ్లపైనే ప్రయాణికులు
- ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్న వైనం

నవతెలంగాణ - నాగోల్

నాగోలు డివిజన్‌లోని కొన్ని బస్ స్టాప్ లు మినాయిస్తే చాలా వరకు బస్సు స్టాప్‌లు బస్సు సెంటర్లకు నోచుకోలేకపోయాయి. కొన్ని ప్రాంతాలలో అవసరం లేకున్నా, ప్రయాణికులు నిల్వకపోయినా బస్సు సెల్టర్లను ఏర్పాటు చేశారు. అవి కేవలం వివిధ కంపెనీల ప్రచార బోర్డులకే పరిమిత అయ్యాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నాగోల్ డివిజన్‌లో ప్రధానంగా నాగోలు చౌరస్తా, నాగోల్ నుండి జైపూర్ వెళ్లే మార్గంలో రిలయన్స్ స్టోర్, అంబేద్కర్ చౌరస్తా, నాగోల నుండి బండ్లగూడ వైపు వెళ్లే రహదారులలో పాటు పలు బస్టాపులలో బస్ షెల్టర్లు లేవు. దీంతో బస్సుల కోసం వేచి చూస్తున్న పయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. పరిసర ప్రాంతాల్లో చెట్లు కూడా లేవు. కొంతమంది ప్రయాణికులు చుట్టుపక్కల ఉన్న వ్యాపార సంస్థల దుకాణాలను ఆశ్రయిస్తూ తమ బస్సు వచ్చినప్పుడు వెళ్తున్నారు.

మధ్యాహ్న సమయంలో బస్సులు కూడా అర కొరగా నడుస్తున్నాయి. ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండ తాపం తట్టుకోలేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నరు..

కొంతమంది ప్రయాణికులు బస్సుల కోసం పడి గాపులు కాస్తున్న సమయంలో ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. దీంతో డబ్బులు పోయినా పర్వాలేదని ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ తమ తమ గమ్యాలకు చేరుకుంటున్నారు. నాగోలు డివిజన్‌లోనే కాదు నగరంలోని ఎన్నో ప్రాంతాలలో బస్సు షెల్టర్లు లేక ఎన్నో అవస్థలు ఎదురవుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, సంస్థ అభివద్ధి కోసం తోడ్పడుతున్న ఆర్టీసీ సంస్థ ఎందుకు ప్రయాణికుల కోసం బస్సు సెంటర్ల ఏర్పాట్లపై దష్టి సారించలేకపోతుందని పశ్నలు వ్యక్తమవుతున్నాయి.

చెట్ల మధ్యలో బస్సు సెల్టరు..

బండ్లగూడ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కొన్ని బస్సు సెల్టర్లు చెట్ల మధ్యలో ఉండడంతో వాటిని ప్రయాణికులు ఆశ్రయించలేకపోతున్నారు. రోడ్లపైనే నిలబడి వారు వెళ్లాల్సిన బస్సు వచ్చినప్పుడు ఎక్కి వెళ్ళిపోతున్నారు. చెట్ల మధ్యలో ఉన్న బస్సు సెల్టర్లు పర్యవేక్షణ కరువై అవి కేవలం అడ్వర్టైజ్మెంట్ ప్రకటనలకే పరిమితం అయ్యావనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్సు సెంటర్లు లేని బస్టాప్లను గుర్తించాలి. వెంటనే బస్సు సెంటర్లను ఏర్పాటుచేసి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, మెరుగైన సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు.

బండ్లగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ వివరణ..

నాగోల్ ప్రాంతంలో సుమారు 17 బస్ స్టాప్‌లలో షెల్టర్లను ఏర్పాటు చేయాలని గుర్తించాం. దీనిపై జీహెచ్ఎంసీ వారికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని బండ్లగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం రమేష్ చెప్పారు. ప్రతిపాదనలు పంపిన తర్వాత ఈమధ్య కాలంలో కూడా బస్సు షెల్టర్ల ఏర్పాటును త్వరగా చేయాలని కలిసి మాట్లాడడం జరిగిందని ఆయన తెలిపారు. మరోసారి జీహెచ్ఎంసీ అధికారులను కలిసి త్వరలో ఏర్పాటు చేసేందుకు కషి చేస్తానని మేనేజర్ తెలిపారు.



'కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి'

నవతెలంగాణ - వనస్థలిపురం

ఈ నెల 8న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం స్టేడియంలో జరిగే ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటనలో భాగంగా తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జీవో 17ను రద్దు చేయాలి

- వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి
- ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి జెర్కోని రాజు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను రద్దు చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి జెర్కోని రాజు డిమాండ్ చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ లో గురువారం ఎన్‌పీఆర్‌డీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెర్కోని రాజుతో పాటు ఉపాధ్యక్షుడు ఏర్పుల జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సదరం క్యాంపు నిర్వహించాలన్నారు. ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన విధించే జీవో17ను వెంటనే రద్దు చేసి, వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలన్నారు. స్థలం ఉన్న వికలాంగులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. తెలంగాణలో సుమారుగా 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. వికలాంగ కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. వైకల్య ధవీకరణ పత్రం కలిగిన వికలాంగులకు బస్సులు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేసి, ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగులకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి, ఉచిత కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 40శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు యూడీ ఐడీ కార్డులు పంపిణీ చేసి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రతి మండలానికి 25 యూనిట్లు కేటాయించాలని కోరారు. అనంతరం అబ్దుల్లాపూర్ మెట్ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా అంతటి మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గ్యార జంగయ్య, కోశాధికారిగా జంగయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, వీరేశం, నర్సింహా, రాఘవేందర్, పంది యాదయ్య, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డితో ముఖాముఖి



తను రాజకీయ ఓనమాలు నేర్చుకున్నప్పటి నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని 35ఏండ్లుగా కన్నతల్లి లాంటి పార్టీ వెంట ఉండి, ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ అదే పార్టీలోఉంటూ..ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రస్తుతం రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్‌లో ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళపై నవతెలంగాణతో టీ పీసీసీ సభ్యులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి పంచుకున్న ముచ్చట్లు...

నవతెలంగాణ - హయత్‌నగర్

1.నవతెలంగాణ : అప్పటికి, ఇప్పటికి ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎలా ఉంది?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : అప్పటికి ,ఇప్పటికి, ఎప్పటికీ ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో, గ్రౌండ్ లెవల్‌లో కార్యకర్తలు వున్నారు. కాబట్టే కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే పార్టీ మారిన కూడా తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికల్లో సైతం ఎల్బీనగర్ నుండి అత్యధిక మెజార్టీ ఇదే నియోజక వర్గం నుండి వచ్చిందంటేనే కాంగ్రెస్ ఎల్బీనగర్ లో ఎలా వుందో అర్థం అవుతుందని స్పష్టం చేశారు.

2.నవతెలంగాణ : మీరు మాత్రమే మీ పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యేను సమస్యలపై ప్రశ్నిస్తూ వుంటారు కారణం?

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : 2004లో హుడా చైర్మన్‌గా ఉన్న సమయంలో ఎల్బీనగర్ ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఎల్బీనగర్‌కు పరిచయం చేసింది నేనే. కాంగ్రెస్ పార్టీ నుండి 3సార్లు పార్టీ టికెట్ ఇస్తే 2సార్లు ఎమ్మెల్యే గా గెలిచినా కూడా ఇప్పటికీ నియోజకవర్గ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం చాలా హాస్యస్పదంగా ఉందని తెలిపారు. ఎస్ఎన్ డీపీ లో నాణ్యత కొరవడిందని, పూర్తిగా అవినీతి జరుగుతుందని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు.

3.నవతెలంగాణ : ప్రియాంక గాంధీతో నిరుద్యోగుల సభ ఎల్బీనగర్‌లోనే ఎందుకు పెడుతున్నారు?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : తెలంగాణ కోసం మలి దశ ఉద్యమంలో నల్గొండ జిల్లాకు చెందిన శ్రీకాంతాచారి అమరుడు కావడంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రత్యేక తెలంగాణ వచ్చిందని, అందుకే ఎల్బీనగర్ పరిధిలో సభను పెడుతున్నామని, అధిక సంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

4.నవతెలంగాణ : ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యేను ఢీ కొట్టాలంటే ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నారు?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : స్థానిక ఎమ్మెల్యేను ఢీ కొట్టాలంటే ఎలాంటి వ్యూహాలు అవసరం లేదు. ఎందుకంటే ఇప్పటికీ ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బలంగా ఉంది. మా పార్టీకి అదే బలం, బలగం. మాకు ఓటర్లను కొనేంత స్థాయి లేకున్నా, ప్రజా సమస్యలపై పోరాడే శక్తి సామర్థ్యాలున్నాయి.

5.నవతెలంగాణ : ప్రస్తుతం ఎల్బీనగర్ రూపురేఖలు మారాయి, అది కేవలం స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితోనే సాధ్యం అంటున్నారు. దానికి మీ సమాధానం?

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : ఎల్బీనగర్ లో నిర్మించిన ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు, మెట్రోలు ప్రస్తుత ఎమ్మెల్యే సహకారంతో కాదు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉండడం వలన కాంగ్రెస్‌తో సాధ్యం అయిన పనులు. సుధీర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ద్వారా పేరు ప్రఖ్యాతలు వస్తే.. కేసీఆర్ మాత్రం సుధీర్ రెడ్డి జైలుకు వెళ్లకుండా జన్మ నిచ్చారు

6.నవతెలంగాణ : ఇప్పటి వరకూ మీ పార్టీ ఎంపీ ఎల్బీనగర్‌కు ఎన్ని నిధులు తెచ్చారు?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : ఎల్బీనగర్ కు ఇప్పటి వరకూ అధికార పార్టీ నుండి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. కేంద్రం నుంచి ఎంపీ నిధులు పూర్తిగా రద్దు అయ్యాయని, ఇప్పటికీ జీహెచ్ఎంసీ నిధులతో ప్రజలు చెల్లించే పన్నులతో ఎల్బీనగర్ కొంత మేర అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.

7. ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఎవరు ఉన్నారు?

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : ప్రస్తుతం ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ నుండి నేనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నాను. కానీ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటే తప్పా..రేవంత్ రెడ్డి వస్తే స్వాగతిస్తాం. ఆయన గెలుపు కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తాం. ఏఐసీసీ మాత్రం తెలంగాణలో ఉన్న ఎంపీలకు అసెంబ్లీ టికెట్ లు ఇవ్వడం ప్రస్తుతం ఉన్న తరుణంలో కష్టంగా ఉన్నట్లు సమాచారం.

సికింద్రాబాద్‌లో ప్రారంభమైన మింగ్స్ కోర్ట్

- 25వ వార్షికోత్సవాన్ని వేడుక చేస్తోన్న ఓహ్రీస్ గ్రూప్



నవతెలంగాణ-బేగంపేట్

భారతదేశంలో ప్రతిష్టాత్మక రెస్టారెంట్ లైన్లలో ఒకటైన కర్రీస్, తమ అద్భుతమైన చైనీస్ ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ మింగ్స్ కోర్ట్ 25వ వార్షికోత్సవాన్ని తమ 3వ ఔట్లెట్ సికింద్రాబాద్‌లో బసేరా వద్ద ప్రారంభించడం ద్వారా వేడుక చేసుకుంటుంది. ఈ రెస్టారెంట్ అసాధారణ కల్గిన అనుభవాలు మరియు వాతావరణంతో చవులూరించే సెన్సేషనల్ రుచులను అందించే నూతన మెనూ అందిస్తుంది. ఓహ్రీస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అమర్ ఓహ్రీ మాట్లాడుతూ "కలినరీ పరిశ్రమలో సుప్రసిద్ధమైనది మింగ్స్ కోర్ట్ దీని తాజా గమ్యస్థానం సికింద్రాబాద్. ఈ మింగ్స్ కోర్ట్ అద్భుతమైన చైనీస్ డెకార్ కలిగి ఉంటుంది. దీనిలో హ్యాండ్ ప్రింటెడ్ మ్యురల్స్, లాంతర్లు ఉండటం వల్ల చక్కటి చైనీస్ సన్నిహిత భోజన అనుభవాలూ పొందవచ్చు.

బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే..

నవతెలంగాణ-కాప్రా



ఢిల్లీ వసంత విహార్ లో నిర్మాణం పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతులు మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులతో కలిసి ఢిల్లీ బయల్దేరారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పాన్నాల దేవేందర్ రెడ్డి సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, లేతకుల రఘుపతి, కాసం మహిపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, శీతల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేట్ కనుసంధానంలో మోడీ ప్రభుత్వం

- సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ
- ఇంటింటికి సీపీఐ పాదయాత్ర



నవతెలంగాణ-నేరేడ్‌మెట్/మల్కాజ్‌గిరి

కార్పోరేట్ కనుసంధానంల్లోనే నేడు నరేంద్రమోడీ ప్రభుత్వం పనిచేస్తూ, పరిపాలనను దిగజారుస్తు ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ విమర్శించారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్, ఈస్ట్ ఆనంద్ బాగ్, ఆర్.టి.సి కాలనీ, భరత్ నగర్, వినాయక్ నగర్, వాజ్ పేయ్ నగర్ నగర్, నేరేడ్‌మెట్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి సీపీఐ పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆనందబాగ్ చౌరస్తాలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందు పరిచిన సార్వభౌమత్వ విధ్వంసానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాడు 5 ప్రభుత్వ రంగ సంస్థలు, 400 ప్రభుత్వ సంస్థలను నిర్మించుకొని స్వాలంభన దిశగా అడుగులు వేస్తే మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ కాలంలో ప్రారంభించబడిన ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణల తలుపులు పూర్తిగా తెరువబడ్డాయన్నారు.దేశంలో లాభాలతో నడిచే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపనీలు, ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానాశ్రయం, ఆయిల్ కంపెనీలు, నౌకాశ్రయం, రక్షణ రంగంతో పాటు అన్ని రంగాలను ప్రయివేటీకరణ చేసేలా చట్టాలు చేయబడ్డాయని విమర్శించారు. నిరం కుశ, ఫాసిస్టు విధానాలను, నిరంకుశ హిట్లర్ తరహా పాలనను అందిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించి వామపక్ష, ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామిక శక్తులతో కూడిన ప్రభు త్వాన్ని అధికారంలోకి తీసుకరావడానికి కృషి చేస్తుందని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీలను సంపూర్ణంగా నెరవేర్చలేదని విమర్శించారు. పేదలకు ఇండ్ల స్థలాలు,డబుల్ బెడ్‌రూం ఇవ్వడంలేదని, బిల్డర్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను కబ్జాచేసి అమ్ముకుంటుంటే రెవిన్యూ అధికారులు చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నరని అన్నారు. పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే రెవిన్యూ, పోలీసు అధికారులు భటాభుట్టిన తొలగిస్తున్నరని అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి డిజి సాయిలు గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎస్ దశరథ, రొయ్యల క్రిష్ణమూర్తి, రచ్చ కిషన్, మల్కా జ్‌గిరి మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్, అల్వాల్ మండల కార్యదర్శి మహదేవ్, అల్వాల్ మండల కార్యదర్శి సహ దేవ్,సన్మాన్‌బేట్, సీసీఐ నాయకులుయాదగిరి, దర్శనం యాదగిరి, కాసర్ల నాగరాజ్, అశోక్, రొయ్యల గిరిజ, స్వరూప, రాజేశ్వరి, ప్రమీల, మాధవి, మహాలక్ష్మీ, రాములు, వెంకటరమణ, అజీజ్, సుజాత, చిలుముల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులు చిరస్మరణీయులు

- ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి



నవతెలంగాణ-కల్చరల్

కళాకారులకు జన్మ దినం మాత్రమే ఉంటాయని వారి కళల వల్ల చిరస్మరణీయంగా సమాజం లో నిలిచి ఉంటారని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ, ఆర్.ఆర్.ఫౌండేషన్ సంయుక్త నిర్వహణ లో యువ కళా వాహిణి సాంస్కృతిక సంస్థ స్థాపకుడు వై.కె. నాగేశ్వరరావు, ప్రముఖ గాయకుడు వెంకట రావు ల సంస్మరణ కార్యక్రమం శ్రీ త్యాగరాయ గాన సభ లో గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని వై.కె.నాగేశ్వరరావు సంస్థ స్థాపించి ఎందరో కళాకారులను ప్రోత్సాహించారని, ఆయన గొప్ప రంగస్థల నటుడు అని వివరించారు. వై.కె. శ్రమ శక్తి పురస్కరాలు ఆనంద రాజుకు, శ్రీనివాస్ రెడ్డి కి,సతీష్ గౌడ్ కు వెంకట రావు పురస్కరాలు సుభాష్, సీతా రామయ్య, బాల కామేశ్వర రావు తదిత రులకు బహుకరించారు. విదేసాంధ్రుడు డాక్టర్ జగదీష్ యల మంచి లికి ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డ్ తో అతిథులు సత్కరించారు. సాహితీవేత్త వోలేటి పార్వతీశం అధ్యక్షత వహించిన సభ లో వంశీ రామ రాజు,రఫీ,లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సంస్థ కార్యదర్శి అమని నిర్వహణ లో గాయనీ గాయకులు పలు సినీ గీతలతో ఆకట్టుకున్నారు

'ఆత్మ విశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు'

నవతెలంగాణ-కల్చరల్



ఎంచుకున్న రంగంలో విమర్శలను స్వీకరిస్తూ ఆత్మ విశ్వాసం తో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ రసమయి నిర్వహణలో వై.నందిని అన్న మాచార్య సంకీర్తన గానం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నందిని మొదటి తొలి సారి గాన గోష్టి చేసినా ఎట్టి బెరుకు లేకుండా శృతిపక్కంగా ఆలపించారని అభినందించారు. అధ్యక్షత వహించిన నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనల్లో సాహిత్యం ఎక్కువని వాటిని భావ ప్రధానంగా నందిని ఆల పించారని ప్రశంసించారు. డాక్టర్ ఎమ్.కె.రాము స్వాగతం పలుకుతూ సంగీతం గొప్ప వైద్యుడు విన్నా అభ్యసించినా ఎన్నో రుగ్మతలు పోతాయని వివ రించారు నందిని శృతి లాయ తాల బంధురంగా గానం చేసిందని అన్నారు. తండ్రి శ్రీనివాస్ యాదవ్ డాక్టర్ సుధీర్ సభలో పాల్గొన్నారు.

నాలలో పడి మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం

- కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్



నవతెలంగాణ-బేగంపేట్

జిహెచ్ఎంసి నిర్లక్ష్యం కారణంగా ఇటీవల కళాసి గూడ నాలాలో పడి మతి చెందిన మౌనిక కుటుంబానికి రాంగోపాల్ పెట్ డివిజన్ భాజపా కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ తమ సొంత నిధుల ద్వారా 51 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారికి ఆసరాగా నిలిచారు.. చిన్నారి మతితో తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపే ప్రయత్నం చేసి వారికి అన్నివేళలా వెన్నుదన్నుగా ఉంటూ ఆదుకుంటామని స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ హామీ ఇచ్చారు.. మౌనిక మతి విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, జిహెచ్ఎంసి అధికారుల అలసత్వం బట్ట బయలు అయిందని అన్నారు.. ప్రభుత్వం నష్టపరిహారం కింద ప్రజా సొమ్మును మౌనిక కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినప్పటికీ ప్రజాధనాన్ని తమ సొంత నిధుల లాగా భావించడం సిగ్గుచేటని అన్నారు.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలి అయిన మౌనిక కు వారి కుటుంబానికి అన్నివేళలా వారి వెంటే ఉంటూ ముందు వరుసలో నిలబడి వారికి చేయూత అందిస్తూ కుటుంబాన్ని ఓదారుస్తూ తమ వంతు సహాయం అందించామని స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ అన్నారు.. మౌనిక మృతి బాధాకరమైనప్పటికీ వారి కుటుంబం పడుతున్న వేదనను పంచుకుంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తానాని తెలిపారు..

ఖానాజిగూడలో కారు బీభత్సం



- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ -నేరేడ్ మెట్

అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఖానాజిగూడ టర్నింగ్ దగ్గర ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి ఓ కారు డ్రైవరు (కార్ నంబర్ టీఎస్ 07 సీఎం టీఆర్ 8037) అతి వేగంగా, అజాగ్రత్తగా కారు నడుపుతూ ఖానాజిగూడ టర్నింగ్ దగ్గర రాసపురం రాజు (30)అనే మోటార్ సైకిలిస్ట్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలపాలై రక్త స్రావం జరిగింది. బాధితుడిని వైద్య చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. అంతే కాకుండా అదే కారు, మరొక మోటార్ సైకిల్‌ను కూడా ఢీకొంది. దాంతో మరో వ్యక్తికి గాయాలయ్యాయి. అలాగే కారు పక్కనున్న కరెంట్ పోల్, టిఫిన్ సెంటర్, చెరుకు బండిని ఢీ కొట్టగా అవి కూడా డామేజ్ అయ్యాయి. అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెూం మంత్రితో కలిసి ఢిల్లీ బయల్దేరిన రామ్మోహన్



నవతెలంగాణ-కాప్రా

భారత రాష్ట్ర సమితి కేంద్ర కార్యాలయం ఢిల్లీ నడిబొడ్డున బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగగా.. ఈ కార్యక్రమానికి హెూం శాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి ఢిల్లీ ప్రయాణమైన నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్.



శ్రీ కష్ణ కన్వెన్షన్ చర్లపల్లి లో జరిగిన జనార్ధన్ కుమార్తె రితిక - వినోద్ కుమార్ వివాహానికి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలుతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి .

నవతెలంగాణ-కాప్రా

బండ చెరువును పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-మల్కాజ్‌గిరి

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని బండచెరువును గురువారం అధికారులు పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతారావు ఆదేశాల మేరకు కార్పోరేటర్ వై. ప్రేమ్‌కుమార్, రాజ్యలక్ష్మీ జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి బండ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ చేరువులో పూడిక పోరుకపోయి గుర్రపు డెక్క ఆకు పెరుగడంతో దోమలు చేరి కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. చెరువుల్లో ఉన్న గుర్రపు డెక్క ఆకు తొలగించాలి, చెరువును డిసిల్టింగ్ చేయాలని, చెరువు చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేసి సుందరీకరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసి రాజు, ఈఈ లక్ష్మన్, ప్రాజెక్ట్ సిఈ సురేష్, ఎస్ఈ ఆనంద్, డిఈ పవన్,ఏఈ పృధ్వీ, ఎసిపి గజానంద్, డిఈ మహేష్, లౌక్య, ఏఈలు సత్యలక్ష్మి, శ్రీకాంత్‌బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, బీజేపీ నాయకులు ఓం ప్రకాశ్,సాయి, సురేష్, శ్రీకాంత్, నరేష్, వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు పెంటయ్య, విజయకుమార్, రమేష్, యాదగిరి, బాబుసింగ్, ఉమేష్‌సింగ్, ఆగమయ్య, రామ్మోహన్ పాల్గొన్నారు.

రూ.4.79 కోట్లతో ప్రధాన రహదారి పనులు

- మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్ నగర్

సర్వాంగ సుందరంగా జవహర్ నగర్ కార్పొరేషన్ మారుతుందని.. మంత్రి మల్లారెడ్డి ఎప్పుడూ జవహర్ నగర్ తన గుండెకాయ అంటూనే... అభివద్ధి చేసి నిరూపిస్తున్నారని మేయర్ మేకల కావ్య అన్నారు. కార్పొరేషన్‌లో రూ. 4.79కోట్లతో ప్రధాన రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం మేయర్ కావ్య హెచ్ఆర్డీసీఎల్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఇప్పటికే రూ. 125కోట్లతో అభివద్ధి పనులు చేశామని, ప్రధాన రహదారి పనులు పూర్తి చేస్తే మంత్రి కేటీఆర్ జవహర్ నగర్ కు మరో రూ. 30కోట్లు మంజూరు చేస్తామన్నారని అన్నారు. నగరంలో పెండింగ్ లో ఉన్న పనులు త్వరలోనే పూర్తికానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు: ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలందరికీ జీవో 58 ద్వారా పట్టాలు అందజేయడంతో ఏండ్లనాటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం లభించిందని తెలిపారు. అనంతరం ప్రధాన రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డీసీఎల్ డీఈఈ కిషోర్ బాబు , కాంట్రాక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌తో రక్షణ , శారీరక ధారుఢ్యం



- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కిక్ బాక్సింగ్ తో స్వీయ రక్షణ , శారీరక ధారుఢ్యం లభిస్తుందని వెస్ట్ వెంకటా పురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ అన్నారు. మంచిర్యాల్ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో వెస్ట్ వెంకటాపురంకు చెందిన సుబ్రమణ్యం, వినీతల పిల్లలు వి. అశ్రీ నాగసాయి (లైట్ వెయిట్ గోల్డ్), వి మోక్షిత్ సాయి కపీష్ (సిల్వర్) మెడల్స్ సాధించారు. గురువారం వీరిని కార్పొరేటర్ అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆగస్టులో ఝూర్ఖాండ్‌లో జరగబోయే నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలో పాల్గొనబోతున్న వీరు రాణించి రాష్ట్రానికి, మన దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు. చిన్న నాటి నుంచే చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడల ద్వారా ఉల్లాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాని పాల్గొన్నారు

నర్సింహ గౌడ్‌ను సత్కరించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నాచారం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఎల్బీనగర్ అధ్యక్షులుగా నర్సింహ గౌడ్ ఎన్నికైన సందర్భంగా ఆయనను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సత్కరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్నందుకు గాను యూనియన్ అధ్యక్షుల బాధ్యతలను అప్పగించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మున్సిపల్ కార్మికుల సమస్యలపై మరింత బాధ్యతగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి మహేష్, నర్సింగ్ రావు, విజయ్ కుమార్, ఎస్ బాబు ,అనిల్, శివ, బలరాం పాల్గొన్నారు.

స్టామ్ వాటర్ డ్రయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ జితేంద్ర నాథ్



నవతెలంగాణ- నేరేడ్ మెట్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ లలో వరద నీటి మళ్ళింపునకు, స్టామ్ వాటర్ డ్రయినేజీ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్ర నాథ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన అల్వాల్ సర్కిల్ అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ మమతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్ లలోని కచ్చా నాలాలను పునరుద్ధరించే క్రమంలో స్టామ్ వాటర్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ చిన్నారెడ్డి, ఈఈ రాజు,డీఈ మహేష్, బీఆర్ ఎస్ నా యకులు సురేందర్ రెడ్డి, శ్రీ శైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌకూర్‌లో వ్యక్తి దారుణహత్య

నవతెలంగాణ-జవహర్ నగర్



ఓ వ్యక్తిని గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేసిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న రాగం నాగేందర్ రావ్‌కు కౌకూర్ లో రెండు ఇండ్లు ఉన్నాయి. నెల్లురుకు చెందిన పొదలకూరు సురేశ్ మే1న నాగేందర్ రావ్ వద్దకు వచ్చి ఇల్లు అద్దెకు ఇవ్వాలని కొరడంతో రూ3 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. పక్కనే ఉన్న జనప్రియలో సురేశ్ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. అర్ధరాత్రి సమయంలో తన మిత్రులతో కలసి మద్యం సేవించి చుట్టుపక్కల వారిని ఇబ్బంది పెట్టడంతో ఇంటియజమాని ఇల్లు ఖాళీ చేయాలని సురేశ్ కు చెప్పడంతో ఇళ్లు ఖాళి చేశాడు. అడ్వాన్స్ గా ఇచ్చిన రూ. 1500 తిరిగి సురేశ్ కు యజమాని ఇచ్చాడు. గురువారం ఉదయం 3గంటలకు కౌకూర్ హనుమాన్ దేవాలయం సమీపంలో శిధిలవ స్తలో ఉన్న దేవేందర్ రెడ్డి ఇంటివద్ద సురేశ్ మతి చెంది కనిపించాడు. సమాచారం అందుకున్న ఎస్ హెచ్ వో.సీతారామ్ అక్కడకు చేరుకున్నారు. సురేశ్‌ను అతి దారుణంగా టవల్ తో గొంతునులిమి, ముఖంపై రాళ్లతో కొట్టి చంపినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మద్యం మత్తులోనే కొట్టిచంపి ఉంటారని నిర్ధారణకు వచ్చారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని సీఐ. సీతారాం తెలిపారు.

భారతీయ భాషల వార్తలకు ఎక్కువ విలువ కొత్త కంతార్- గూగుల్ నివేదిక

నవతెలంగాణ-హైదరాబాద్

కాంతర్ నిర్వహించిన సమగ్ర పరిశోధన నివేదిక ఫలితాలను గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ నేడు వెల్లడించింది. భారతీయ భాషలు- భారతదేశంలో డిజిటల్ వార్తల వినియోగదారుని అవగాహన అనే శీర్షిక కలిగిన ఈ నివేదిక, భారతదేశంలోని ఆన్లైన్ భారతీయ భాషా వార్తల వినియోగదారుని విభిన్న వార్తల కంటెంట్ వినియోగ ప్రాధాన్యతలు, ప్రవర్తనలను సంగ్రహిస్తుంది. పరిశోధన ఫలితాల గురించి కంతార్లోని బి2బి అండ్ టెక్నాలజీ డైరెక్టర్, బిశ్వప్రియ భట్టాచార్జీ మాట్లాడుతూ...ఆంగ్లభాషల్లో వార్తల వినియోగ దారునితో పోల్చితే భారతీయ భాషావార్తల వినియోగదారు సాంప్రదాయకంగా ఎల్లప్పుడూ తక్కువ సమృద్ధి, సంక్లిష్టమైన కంటెంట్ పట్ల తక్కువ ఆసక్తిని కలిగి ఉం టారనేది అపోహ అని ఈఅధ్యయనం తేటతెల్లం చేస్తుందన్నారు. గూగుల్ ఇండియా కంట్రీ హెడ్ అండ్ ఉపాధ్యక్షుడు సంజయ్‌గుప్త మాట్లాడుతూ... కంటెంట్ను పలు భారతీయ భాషల్లోకి అనువదించ గలిగేందుకు ఉన్న అవకాశాలు మెరుగు కావడంతో,భారతీయభాషల్లోని కంటెంట్ ప్రాంతీయతతో సంబంధంలేకుండా భౌగోళిక శాస్త్రానికి అతీతంగా ప్రపంచవ్యాప్త మైందన్నారు.

100 నగరాల్లో వేగవంతమైన విస్తరణకి సిద్ధంగా ఉన్న హీరో మోటోకార్ప్

నవతెలంగాణ-హైదరాబాద్

విదా, హీరో ద్వారా పవర్ చేయబడి, పైకి వస్తున్న హీరో మోటోకార్ప్ మొబిలిటి బ్రాండ్ - ప్రపంచంలోని అతిపెద్ద మోటార్సైకిల్స్, స్కూటర్ల తయారీదారు - దేశంలో దాని ఆపరేషన్స్ విస్తరించడానికి అంతా సిద్ధంగా ఉంది. ఈ క్యాలెండర్ సంవత్సరం 2023 లోపల విదా దాని ఉనికిని 100 నగరాలకు పెంచుకోవాలనే ప్రణాళికలో ఉంది. ఈసందర్భంగా హీరో మోటోకార్ప్ ఎమర్జింగ్ మొబిలిటీ బిజినెస్ యూనిట్ హెడ్ స్వదేశ్ శ్రీవాత్సవ మాట్లాడుతూ... గ్రీన్ మొబిలిటిని డెమోక్రటైజ్, ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) వర్గంలో వృద్ధిని వేగిరం చేయాలనే తమ విషన్తో పంక్తిలో, తాము దేశమంతటా వేగంగా విదా విస్తరణకి సిద్ధంగా ఉన్నామన్నారు.

తాము ఇప్పటికే ఉన్న హీరో మోటోకార్ప్ నెట్వర్క్ బలాన్ని 100 నగరాలకి ఆపరేషన్స్ విస్తరించడానికి వినియోగిస్తామన్నారు. తాము నమ్మకంగా ఉన్నామన్నారు. తమ కొత్త ధర పాయింట్స్ ఈవీ స్కూటర్ వర్గంలో మరింత మంది వినియోగదారులని తీసుకువస్తుందని, వారిని విదా ప్రపంచ శ్రేణి, చికాకులేని ఉచిత ఈవీ పర్యావరణ వ్యవస్థని అనుభవించనిస్తుందన్నారు.



పెద్ద చర్లపల్లి చౌరస్తాలో లేబర్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ .

నవతెలంగాణ-కాప్రా

రైల్ ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రైల్వే ఢీకొని గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. నాంపల్లి రైల్వే పోలీసులకు ఈనెల మూడో తేదీన అశోక్ అనే వ్యక్తి ఫిర్యాదు ఇచ్చినట్టు చెప్పారు. నాంపల్లి పోలీసులు వివరాల ప్రకారం లింగంపల్లి-హాఫీజ్ పేట్ రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడని తెలిపారు. మృతుడి వయసు సుమారు 60-65 ఏండ్లు ఉంటుందనీ, ఒంటిపై బ్లాక్ బ్రౌన్ కలర్ బనీన్, బ్లాక్ కలర్ ఫుట్వేర్, బ్లూ కలర్ టీ షర్ట్ దుస్తులు ధరించారని పేర్కొన్నారు. గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ తరలించినట్టు తెలిపారు. పూర్తి వివరాలకు 9848816334 కు సంప్రదించాలని సూచించారు.



నగర కమిషనరేట్‌లో ఇద్దరు అధికారులకు పదోన్నతి

- ఏడీజీగా విక్రమ్‌సింగ్, ఐజీపీగా విశ్వప్రసాద్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర పోలీస్ కమిషనరేట్‌లో అదనపు సీపీగా పని చేస్తున్న విక్రమ్‌సింగ్ మాన్‌కు ఏడీజీగా, జాయింట్ సీపీగా పనిబ చేస్తున్న పి.విశ్వప్రసాద్ ఐజీపీగా పదోన్నతులు పొందారు. ఈ సందర్భంగా నగర కమిషనరేట్‌లో ఇద్దరిని సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా అభినందించారు.



హామీలను వెంటనే అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- పదో రోజుకు నిమ్స్ కాంట్రాక్టు కార్మికుల రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిమ్స్ ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్ష 10వ రోజుకు చేరుకుంది. గురువారం దీక్షలో కూర్చున్న నాయకత్వానికి పూలమాలవేసి భూపాల్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. నిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 17వ తేదీ నుంచి కార్మికులు వివిధ రకాల పద్ధతుల్లో నిరసనలు, పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా నిమ్స్ యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమన్నారు. కార్మికులవి గొంతెమ్మ కోరికలు కాదన్నారు. ఇప్పటికైనా నిమ్స్ యాజమాన్యం



యూనియన్ నాయకత్వంతో చర్చలు జరపాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరారు. నిమ్స్‌లో పని చేస్తున్న కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ, రిటైర్ అయిన కార్మికులకు ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలు వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. 12 ఏండ్లుగా ఆస్పత్రి జీవో 68ని సవరించకపోవడం వల్ల ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులు రెండు ఇంక్రిమెంట్లు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరూ మేడే పోరాట స్ఫూర్తితో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగించాలని పిలుపు ఇచ్చారు. నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు నిమ్స్ యాజమాన్యం పరిష్కారం చేయకపోతే సీఐటీయూ అనుబంధ సంఘాలతో పాటు, ఇతరుల మద్దతు కూడగట్టి భారీ ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందితో సమానంగా వేతనమివ్వాలి



- ఈఎస్ఐ అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- 17 నుంచి నిరవధిక సమ్మె
- ఎండీ యూసుఫ్, ఎం.నర్సింహ్మ

నవతెలంగాణ-అడిక్‌మెట్/బేగంపేట

ఈఎస్ఐ డైరెక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల నర్సింగ్ సిబ్బందికి జీతాలు పెరగకుండా ఉన్నాయనీ, ఔట్ సోర్సింగ్ నర్సింగ్ స్టాఫ్ జీతాలు రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందితో సమానంగా పెంచాలి అనీ, ఈనెల 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఈఎస్ఐ వింగ్ (ఏఐటీయుసి) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ.యూసుఫ్, ఎం.నరసింహ తెలిపారు. గురువారం ఈఎస్ఐ అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ముషీరాబాద్ ఈఎస్ఐ డైరెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించి అసిసెంట్ డైరెక్టర్ బాలాజీకి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఈఎస్ఐ డైరెక్టర్ పరిధిలోని నాచారం, ఆర్సీపురం, జీడిమెట్ల, వరంగల్ జేడీ, హైదరాబాద్ జేడీ పరిధిలో దాదాపు 300 మంది నర్సింగ్ సిబ్బంది అవుట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్నట్టు తెలిపారు. ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి జీతాలు పెంచుతూ వచ్చారని కానీ, ప్రస్తుత పీఆర్సీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి రూ.32 వేలా 368 ఇస్తుండగా ఈఎస్ఐ డైరెక్టరేట్ పరిధిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి మాత్రం రూ.22,750 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రెండేండ్లుగా అధికారుల చుట్టూ కాళ్ళ అరిగేలా తిరుగుతున్నప్పటికీ ఈఎస్ఐకి పూర్తిస్థాయి డైరెక్టర్ లేకపోవడంతో పై స్థాయి నుంచి, కింది స్థాయి నుంచి వచ్చే ఫైల్స్‌ను పంపకుండా సిబ్బంది జీతాల పెంపుదలను అమలు చేయకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి 35 క్యాజువల్ లీవులు అమలు చేస్తుంటే ఈఎస్ఐ పరిధిలో మాత్రం కేవలం 23 క్యాజువల్ లీవులు మాత్రమే అమలు చేస్తున్నారనీ, అధికారులను ఎన్ని పర్యాయాలు అడిగినా తమ గోడును పట్టించుకోకపోవడం వల్లనే సమ్మెకు వెళ్లనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ జీవో విడుదల చేసి రెండేండ్లు అవుతున్నప్పటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలనీ, సిబ్బందికి రెండేండ్ల ఏరియర్స్‌తో కూడిన జీతాల పెంపుదలను అమలు చేయాలనీ, అప్పటివరకు నిరవధిక సమ్మె నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెంకటరాజ్యం, హైదరాబాద్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, నర్సింగ్ సిబ్బంది నాగమణి, మేరీ, సుమలత, కల్యాణి, మంగమ్మ, స్వాతి, మహేశ్వరి, సుహాసిని, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ హోంగార్డుపై దాడి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



మద్యం సేవించి ఎస్సార్‌నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద డ్యూటీ చేస్తున్న ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ హోంగార్డ్ ఏవీ కృష్ణారెడ్డిపై దాడికి పాల్పడ్డారు. ఎస్సార్‌నగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద హోంగార్డు ఏవి కృష్ణారెడ్డి డ్యూటీలో ఉన్నాడు. ఆ సమయంలో అటుగా వచ్చిన కారులో నరేష్ అనే వ్యక్తి కారు ఆపి కారులో ఉన్న మహిళను కాలుతో తన్నుచుండగా హోంగార్డు ఆమెను కాపాడాలని అడ్డుగా వెళ్ళాడు. మద్యం సేవించి ఉన్న వ్యక్తి హోంగార్డు తలపై, చెంపలపై బలంగా కొట్టగా కింద పడిపోయాడు. ఆ తర్వాత కూడా కింద పడిన హోంగార్డుపై దాడి చేస్తుండగా స్థానికులు అడ్డుకుని సమీపంలో ఉన్న పోలీసులకు చెప్పారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు అతన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించగా, పోలీసు అధికారులపై కూడా తిరగబడి, ఇష్టానుసారంగా బూతులు తిట్టే మీ అందరిని చంపేస్తా అని బహిరంగంగా కేకలు వేస్తూ తిట్టారు. దాడి చేసిన వ్యక్తి బోడుప్పల్‌లో ఉంటూ, బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ వద్దకు బంధువులతో కలిసి దావత్‌కు వచ్చినట్టుగా నిర్ధారించుకున్నారు. గురువారం అతనిపై ఐపిసి 332 సెక్షన్ కింద కేసు బుక్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు.

హైదరాబాద్‌లో బోర్జో సేవలు

నవతెలంగాణ-అంబర్‌పేట



సేమ్ డే డెలివరీ సర్వీస్ అయిన బోర్జో, హైదరాబాద్‌లో తన సేవలను విస్తృతంగా బలోపేతం చేయడానికి, నగరంలోని చిన్న చిన్న, మధ్య తరహా సంస్థలు, డీటుసీ బ్రాండులు, హై లోక్ విభాగాలపై దృష్టి పెట్టేందుకు తన ప్రణాళికను ప్రకటించింది. 'హైదరాబాద్ బోర్జోకు వ్యూహాత్మక మార్కెట్. అది దక్షిణ భారతదేశంలో తన ఉనికిని బలోపేతం చేయాలని చూస్తుంది. హైదరాబాద్‌లో కార్యకలాపాలను విపరీతంగా పెంచడానికి మా పెట్టుబడులను పెంచుతాం. మేం హైదరాబాద్‌లో అపారమైన సామర్థ్యాన్ని చూస్తున్నాం. దక్షిణ భారతదేశానికి మా గేట్ ఈ నగరం. ఇక్కడి డెలివరీ సేవల్లో చివరి మైలు అంతరాన్ని తగ్గించడం, మా బీ టు బీ, హైపర్-లోక్ కస్టమర్లకు తిరుగులేని డెలివరీ అనుభవాన్ని అందించడం మా లక్ష్యం. హైదరాబాద్‌లో మా సేవలను బలోపేతం చేయడం మా ఆశయం' అని బోర్జో ఇండియా జనరల్ మేనేజర్ యూసీన్ పాన్‌ఫిలోవ్ తెలిపారు.

లింగాయత్‌ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ధూల్‌పేట్

లింగాయత్‌ల సమస్యలను పరిష్కరించాలలని తెలంగాణ లింగాయత్ సమన్వయ సమితి కన్వీనర్ శంకరప్ప పాటిల్, బసవ కప మాసపత్రికి ప్రకాశకులు కల్వ మల్లిఖార్జునప్ప అన్నారు. జూన్ 4న ఛలో హైదరాబాద్ లింగాయత్ మహా ర్యాలీని చేపట్టేందుకు గురువారం జియాగూడలోని బసవ మండపంలో ఛలో హైదరాబాద్ లింగాయత్ మహార్యాలీ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లింగాయత్ సమాజంకు సదుపాయాన్ని కల్పించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో సైతం బసవేశ్వరుడు బోధనలు చేసినవి ఆచరించాలని చెప్పడం హర్షణీయమన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే లింగాయత్‌లను ఓబీసీలోకి చేర్చాలన్నారు. బసవేశ్వరుడి వచన సాహిత్యాన్ని పాఠ్యాంశాలుగా ప్రచురించాలన్నారు. హైదరాబాద్‌లో 150 అడుగుల బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ, బసవ లింగాయత్, వీర శైవ లింగాయత్‌ల ఫైనాన్స్ కార్పొరేషను ఏర్పాటు చేసి రూ.లక్ష కోట్లు కేటాయించాలన్నారు. దళిత బంధును లింగాయత్ బంధు పథకంగా రాష్ట్ర ప్రభుత్వం



నిరుపేద లింగాయత్ సమాజానికి అందజేయాలన్నారు. రాజకీయంగా అన్ని పార్టీలు గుర్తించి రాబోయే ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని కోరారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జూన్ 4న ఉదయం 10 గంటలకు నిర్వహించే ఛలో హైదరాబాద్ లింగాయత్ మహార్యాలీకి సుమారు రాష్ట్రంలోని 25 సంఘాల ప్రజలు విశేషంగా హాజరవుతున్నారన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఏపీలకు చెందిన పీఠాధిపతులు లింగాయత్ సమాజ్ ప్రతినిధులు దాదాపు 5 లక్షల వరకు హాజరవుతున్నట్టు తెలిపారు. బసవ మండప పీఠాధిపతి అనిమిషానందస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దినేష్ పాటిల్, విజయ్కుమార్ పట్నే, అనిల్కుమార్ పాటీల్, ప్రభాకరప్ప, నాగరాజ్ కాల్సే, ఐ.మధు, యశ్వంత్రెవు పాటీల్, శ్రీదేవి పాటీల్, సంజీవ్ పాటీల్, రాజ్యశ్రీ, సునిత కాల్సే తదితరులు పాల్గొన్నారు.



దేశ రాజధాని ఢిల్లీ వసంత్ విహార్‌లోని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి మంత్రి కేటీఆర్‌తో కలిసి పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశిష్ కుమార్ యాదవ్, తదితరులు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

20 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందిపై జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ వివరాల ప్రకారం నాంపల్లి 8వ మెట్రోపాలిటన్ కోర్టులో హాజర్చగా 18 మందికి ఒక్కొక్కరికి రూ.2,100 చొప్పున జరిమానా విధించారు. ఇద్దరికీ రెండు రోజుల జైలు, రూ.2,100 జరిమానా విధించి జైలుకు పంపారు. మొత్తం రూ.42 వేల జరిమానా వసూలు చేశారు.

దళతబంధు అవినీతిపరుల వివరాలను బహిర్గతం చేయాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మహాజన సోషలిస్టు పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ్రపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పంజాగుట్ట సర్కిల్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ బుషిపాక గణేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 2 నుండి 9వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయనీ, 10న అన్ని కలెక్టరేట్ల ఎదుట వేలాది మందితో మహాధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కో-కన్వీనర్ నరసింహారావు మాదిగ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జి మునరాతి రామకృష్ణ మాదిగ, నియోజవర్గ కో-ఇన్‌చార్జిలు బొలిగిద్ద కుమార్ మాదిగ, రామ్ కుమార్ మాదిగ, పల్లె నర్సింగరావు మాదిగ, సనత్ నగర్ ఇన్‌చార్జి వాసుదేవ్ మాదిగ, జూబ్లీహిల్స్ డివిజన్ నాయకులు శామ్సన్, కొమ్ము విజయ్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ మిస్రీగంజ్ సూఫీ మంజిల్లో సుల్తానుల్ వయజీన్ హజ్రత్ సూఫీ షా, ముహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఖాద్రి, చిస్తీ రాజ్ అలైరహ్మా 88వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మిస్రీగంజ్ లోని సూఫీ మంజిల్లో ఏప్రిల్ 29న ప్రారంభమైన ఉర్స్ ఏ షరీఫ్ గురువారం ముగిశాయి. 29న గుసుల్ ఏ షరీఫ్, ఫాతిహా, దువా 30న సంధల్ ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అనంతరం జరిగిన రెండు రోజుల ఉత్సవాల్లో ముస్లిం పెద్దలు, స్కాలర్స్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలతో ఉర్సు ఉత్సవాలు ముగిశాయి. ఉత్సవాల్లో ముస్లిం ప్రముఖులు మౌలానా అజ్మీర్ షరీఫ్ దర్గా ప్రముఖుడు హజ్రత్ సయ్యద్ ఖాజా గయాసుద్దీన్ చెస్ట్ ఆజ్మీరీ, మౌలానా ముజఫర్ ఆలీ సూఫీ, మౌలానా సూఫీ అబ్దుల్ ఖాదర్ సాని, మౌలాన జుబేర్ సూఫీ, మౌలానా సయ్యద్ తన్వీర్ పాషా, మౌలానా సయ్యద్ షా అబ్దుల్ రవూఫ్ హుసేని, మౌలనా హాఫిజ్ ఖాజా మొయినుద్దీన్ సూఫీ తబ్రేజ్ పాషా, సూఫీ అబ్దుల్ రాఫె తదితరులు పాల్గొన్నారు.



కట్టుబాట్లు ప్రకటించిన గాబుల్ ఇండియా

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రొక్టర్ అండ్ గాబుల్ ఇండియా తన నాలుగో వార్షికోత్సవ ఈక్వాలిటీ అండ్ ఇన్‌క్లూజన్ సమ్మిట్ 2023లో దేశవ్యాప్తంగా సమానత్వం, చేకూర్పుని పెంపొందించే లక్ష్యంతో కొత్త కట్టుబాట్లను ప్రకటించింది. సమానత్వం, చేరికపై సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను, లింగ సాధికారత, ప్రకటనలు, మీడియాలో చేకూర్పును పునర్నిర్వచించడం వంటి సమస్యలపై వివిధ వాటాదారులు కలిసి పురోగతిని ఎలా వేగవంతం చేయగలదో ఈ ఈవెంట్ విశిష్ట సామాజిక కార్యకర్తలు, వ్యక్తులను సమావేశపర్చింది.

కొత్త ప్రచారాన్ని ప్రారంభించిన హిమాలయా వెల్‌నెస్ కంపెనీ

నవతెలంగాణ-హైదరాబాద్

ఒత్తిడి స్థాయిలు పెరుగుతున్న తీరుకి, భారతదేశంలో అగ్రస్థానంలో ఉన్న వెల్నెస్ కంపెనీల్లో ఒకటి అయిన హిమాలయా వెల్నెస్ కంపెనీ, జీవితంలో చాలా విధాలుగా ఉండే ఒత్తిళ్ళని సంభాళించడానికి సహజమైన దారులపై దృష్టి కేంద్రీకరిస్తూ, పరిష్కరించబడని ఒత్తిడి ప్రభావం గురిచి అవగాహన పెంచడానికి అబ్ స్ట్రెస్ నహీ, డి-స్ట్రెస్ కీజియే ప్రచారాన్ని ప్రారంభించింది. ఈసందర్భంగా తాము ఇటీవలే ఒత్తిడి, జీవన వ్యాపార సంబంధమైన వైఫల్యాల ఈసీఎంఈ శీర్షికను నిర్వహించామని, ఇందులో డా.సంజీవ్ షాహ్ ఒత్తిడి సంబంధిత జీవన వ్యాపార వైఫల్యాలు పెరుగుతున్న సంఘటనలను నొక్కి వక్కాణించారు. ఈ ఈసీఎంఈ కి 500 మందికి పైగా వైద్యులు హాజరైనారు. ఈ సమస్య చాలా క్లిష్టంగా మారిందని ఎత్తి చూపుతూ, నేటి వైద్యుల అభ్యాసాలలో కేంద్ర బిందువుగా మారిందని తెలియజేసారని ఆయన తెలిపారు. సాధారణంగా అనిపించేవి లేదా తరచుగా గమనించకుండా పోయేవి స్వీయ ఒత్తిడిని ప్రేరేపించేవి అధునిక జీవితానికి దానివి దానికే ఉన్నాయన్నారు. కాని ఇది ఒకరి శరీరం, ఆలోచనలు, భావాలు, ప్రవర్తనని ప్ర భావితం చేసే ఒత్తిడికి దారితీస్తుంది. ఈ అంతర్ దృష్టిపైన నిర్మిస్తూ, ఈ ప్రచారం ఈ ప్రేరేపించే వాటిని వెలుగులోకి తీసుకువస్తాయన్నారు. మూడు ప్రభావితమైన డిజిటల్ ప్రకటనలతో, వైవిధ్యతతో ఉన్న నేపథ్యాలు కలిగిన ముగ్గురు వ్యక్తుల జీవనశైలి ఒత్తిడితో పోరాటం పైన ప్రచారం దృష్టి కేంద్రీకరిస్తుంది. ఈ ప్రకటన ఒత్తిడి తరువాత వచ్చే ఫలితాలని ఎత్తి చూపుతుందని తెలిపారు.

పెంచిన ఫీజులను తగ్గించాలని పీహెచ్డీ విద్యార్థుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

పెంచి ఫీజులను తగ్గించాలని పీహెచ్‌డీ విద్యార్థులు లా కళాశాల అంబేద్కర్ విగ్రహం ఎదుట కూర్చొని రీసెర్చ్ ఆర్టికల్స్ చదువుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీలో నాలుగేండ్ల నిరీక్షణ తర్వాత తమకు అడ్మిషన్లు వచ్చినట్టు తెలిపారు. దేశంలోని ఏ ప్రభుత్వ యూనివర్సిటీలో లేని విధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లాగా ఐదేండ్లకు మొత్తంగా రూ.6,250 ఉన్న ఫీజును రూ.లక్ష వరకు పెంచినట్టు తెలిపారు. రీయింబర్స్‌మెంట్ అవుతుంది అని యూనివర్సిటీ పాలకులు తమకు అబద్ధాలు చెబుతూ ఈ నిర్ణయాన్ని సమర్థించుకోవడం వాళ్ళ స్థాయికి తగదన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఫీజు పెంచడం వల్ల కొంత మంది విద్యార్థులు ఫీజు చెల్లించలేక అడ్మిషన్లు క్యాన్సల్ చేసుకున్నారని తెలిపారు. దీని గురించి తాము వివరణ కోరితే 80శాతం విద్యార్థులు ఫీజు చెల్లించారనీ, మిగతా 20శాతం గురించి ఆలోచించాల్సిన అవసరం ఏముంది.? వాళ్ళు ఫీజు చెల్లించగలిగితే జాయిన్ అవుతారు.. లేకపోతే అవ్వరు అని సమాధానం చెబుతున్నారని వాపోయారు. ఇది పేద, దళిత వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర కాదా..? అని ప్రశ్నించారు. పెంచిన ఫీజును కలుపుంటే మెస్ ఫీజు, పరిశోధన ఖర్చులు అన్నీ కలిపి ఒక విద్యార్థికి పరిశోధన పూర్తయ్యే వరకు సగటుగా రూ.6 లక్షలు అవుతుంది తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థి అంత ఖర్చు పెట్టి పరిశోధన చేయగలడా..? అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఎందుకు విద్యార్థుల కోణం నుంచి ఆలోచించలేకపోతున్నది ప్రశ్నించారు. యూనివర్సిటీ ఫెలోషిప్‌లు ఇస్తున్న యూనివర్సిటీల్లో కూడా లేని విధంగా ఏ ఫెలోషిప్‌లు ఇవ్వకున్నా పరిశోధన చేస్తున్న ఓయూలో ఎందుకు ఫీజు పెంచాల్సి వచ్చిందని ప్రశ్నించారు. స్టూడెంట్ కమ్యూనిటీగా తాము ఈ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేఖిస్తున్నామనీ, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు తాము ప్రజాస్వామ్య బద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూనే ఉంటామని చెప్పారు. తెలంగాణ సమాజం, మేధావులు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓయూలో పరిశోధన కోసం సీట్లు సాధించిన విద్యార్థులకు అనేక సమస్యలు స్వాగత మిస్తున్నాయన్నారు. ఒక్కో ప్రొఫెసర్‌కి 8 మంది, అసోసియేట్ ప్రొఫెసర్‌కి ఆరుగురు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి నలుగురు పరిశోధక విద్యార్థులను పరిశోధన కోసం కేటాయిస్తారని తెలిపారు. ప్రొఫెసర్‌ల కొరత, రిక్రూట్‌మెంట్ జరగక విద్యార్థుల పరిస్థితి తీవ్ర గందరగోళంగా మారిందన్నారు. దిక్కు తోచని స్థితి లో ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లకు విద్యార్థులను వీసీ తరలిస్తున్నట్టు చెప్పారు. ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లో రాటిఫైడ్ కానీ టీచర్ల వద్ద ఎలా పరిశోధనకు అనుమతిస్తారని ప్రశ్నించారు. పీహెచ్డీ చదివే తమ సెమినార్‌లను, పీహెచ్డీ విద్యార్హత లేని కొన్ని కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఎలా పర్యవేక్షిస్తారు అని ప్రశ్నిస్తున్నారు. తార డిగ్రీ కళాశాల సంగారెడ్డికి తెలుగు, బేగంపేట గౌట్ కళాశాలకు ఎకనామిక్స్, అరోరా డిగ్రీ కళాశాలకు కెమిస్ట్రీ ఇలా కేటాయించుకుంటూ పోతే అక్కడ ఫీజులు మళ్ళీ చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందన్నారు. ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లను ఎత్తివేయాలనీ, ఓయూలోనే పరిశోధక విద్యార్థులకు గైడ్స్ కేటాయించాలనీ, అధికారుల వైఖరితో దళిత బహుజన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశముందన్నారు. ఓయూ పరిశోధన కోసం వచ్చే విద్యార్థులకు హాస్టల్ వసతి ఉంటుంది అనే ఆశతో ఉంటే ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లో ఉండి రీసెర్చ్ చేయాలంటే ఎక్కడ ఉండాలి అని ప్రశ్నించారు. ఇప్పటికే ఫీజుల పెంపుతో సతమతమవుతున్న విద్యార్థులకు మరింత ఆర్థిక భారం తలెత్తే దుస్థితి ఏర్పడిందన్నారు. మంచి పరిశోధనలు జరగాలంటే పీహెచ్‌డీ విద్యార్థులకు మంచి సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత ఓయూపై ఉందన్నారు. నేడు పరిశోధన చేసే విద్యార్థికి కనీస హాస్టల్ వసతి కల్పించడం లేదన్నారు. అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి మూడు రోజుల కాల వ్యవధి ఇచ్చారు కానీ ఓయూలో జాయిన్ అయి 50 రోజులు అవుతున్నా తినడానికి తిండి లేక, పడుకోవడానికి చోటు లేక, హాస్టల్ వసతి లేక, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే పెంచిన పీహెచ్‌డీ ఫీజు తగ్గించి, రీసర్చ్ సెంటర్ల నిర్ణయం వెనక్కి తీసుకుని విద్యార్థికి హాస్టల్, సూపర్వైజర్ లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని పరిశోధకు విద్యార్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ రీసర్చ్ స్కాలర్ నెల్లి సత్య, ఫిలాసఫీ రీసర్చ్ స్కాలర్ ఆజాద్, తెలుగు రీసర్చ్ స్కాలర్ బొడ్డుపల్లి అఖిల్, స్వరాజ్, మధు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసెర్చ్ స్కాలర్ మహేష్, కిరణ్ ఎకనామిక్స్ రీసర్చ్ స్కాలర్ వెంకట్, శ్రీ వాస్తవ సోషియాలజీ రిసర్చ్ స్కాలర్ గోవర్ధన్, రవి పాల్గొన్నారు.

త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వద్దు

- ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వద్దనీ, ప్రతి ఒక్క వాహనదారులు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కో-ఆపరేటివ్ కార్యాలయంతోపాటు బంజారాహిల్స్‌లో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. స్టాప్‌లైన్ ముందే వాహనాలు నిలుపాలన్నారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపొద్దన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయడం మంచిది కాదన్నారు. పాదాచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని సూచించారు. అధిక సంఖ్యలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.



'దళితబంధు' అవినీతిపై కండ్లకు గంతలతో నిరసన



నవతెలంగాణ-ఓయూ

దళితబంధు లబ్ధిదారుల నుంచి లంచాలు తీసుకుని అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని "లా" కళాశాల ప్రాంగణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కండ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లా కళాశాల డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ దళిత బంధులో లంచాలు తీసుకుని అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు ఇంకా బయటపెట్టకుండా వారిపై చర్యలు తీసుకోకుండా, వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా దళితులను మోసం చేస్తున్న దళిత ద్రోహి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్క లబ్ధిదారు నుండి రూ.2 నుంచి 3 లక్షలు తీసుకున్న ఘటనలు వివిధ నియోజకవర్గాల్లో బయటకు వస్తున్నా. ఆ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు. దళిత బంధు అవినీతి అంశాన్ని హైకోర్టు సుమోటోగా తీసుకోవాలనీ, గవర్నర్ అవినీతి ఎమ్మెల్యేల చిట్టా తెప్పించుకుని వారిపై చర్యలకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి ఎమ్మెల్యేలను శిక్షించేంత వరకు మందకృష్ణ మాదిగ పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక నిరసనలు కొనసాగుతాయనీ, ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ల ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. నిరసనలో ఎంఎస్ ఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ జనపాల మహేష్, అజయ్, సూరారం శ్రీను, వంశీ, కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

తొమ్మిదేండ్ల పాలనలో ఎలాంటి మతకల్లోలాలు లేవు

- పేదలకు సాయం చేయడమే లక్ష్యం.. పేదలే ఆత్మబంధువు
- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి టి.హరీష్ రావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో ఎలాంటి మతకల్లోలాలు, దాడులు జరగలేదని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి టి.హరీష్ రావు అన్నారు. ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బషీర్‌బాగ్, ఎల్బీ స్టేడియంలో పెద్ద ఎత్తున జరిగిన 6వ 'నేషనల్ ప్రేయర్ డే-2023 వేడుకల్లో మంత్రి మాట్లాడారు. పేదలకు సహాయం చేయడమే తమ లక్ష్యమనీ, పేదలే తమ మతం, కులం అనీ, పేదలే తమ ఆత్మ బంధువులు అన్నారు. రాష్ట్ర ప్రజలు బాగుండాలని సీఎం కేసీఆర్ కోరుకుంటున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో పండుగల గురించి పట్టించుకోలేదనీ, కేసీర్ బతుకమ్మ, దసరా, రంజాన్, క్రిస్టమస్ పండుగలను సమానంగా చూసి అన్ని మతాలను గౌరవించారనీ, కొత్త బట్టలు బహుకరించారని తెలిపారు. ఉప్పల్ భగాయత్‌లో క్రిస్టియన్లకు రూ.కోట్లతో ఆత్మ గౌరవ భవనం నిర్మిస్తున్నారనీ, పేద విద్యార్థులు విదేశాల్లో చదవుకోవడానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారనీ, దేశం, తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ బాగుండాలని పాస్టర్లు, క్రైస్తవులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నూతనంగా నిర్మించిన సచివాలయంలో చర్చి నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్రైస్తవులకు కేసీఆర్ ఏడాదికి నాలుగు పండుగల సెలవులు కేటాయించారనీ, రెండు రోజులు క్రిస్టమస్‌కు, ఒక రోజు గుడ్ ఫ్రైడే, జనవరి 1వ తేదీన ఇచ్చారని వివరించారు. దేశం, రాష్ట్రం, కేసీఆర్ బాగుండాలని దేశం నలుమూలల నుంచి వచ్చిన పాస్టర్లు, రెవరెండ్స్, ఫాదర్స్, బిషప్‌లు, నేడు పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారని తెలిపారు. ఆరేండ్లుగా తమ సంస్థ ప్రార్థనలు చేపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాల్ తంగప్ప, కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, ప్రతినిధులు జోనాథన్, టిఎస్.కుమార్, విద్యాసాగర్, యేసురాజు, యేసుపాల్, ప్రముఖ ఫాస్టర్ రాజ్ ప్రకాష్ పాల్, ప్రముఖ బంజారా గాయకుడు శ్రీనివాస్ నాయక్, పద్మారావు, జాన్ వెస్లీ, బ్రదర్ శ్యాం అబ్రహాం, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గుబ్బల లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆయన సోదరులు కూన జై కుమార్ గౌడ్, కూన శ్రీనివాస్ గౌడ్‌ల సమక్షంలో గుబ్బల లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. షాపూర్ నగర్ లోని కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద గుబ్బల లక్ష్మీనారాయణను పలువురు బీజేపీ నేతలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాము గౌడ్ , రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుత్తుల మీరా కుమార్, ఉపాధ్యక్షులు డీవీపీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొప్పు శెట్టి వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ విత్తనాల భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతపల్లి వెంకటేశ్వరరావు, వెంద్రా చలపతిరావు, చింతల్ శెట్టిబలిజ సంక్షేమ సం ఘం అధ్యక్షులు ఇళ్ళ గణేష్ , బొంతు వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయ భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా నిజాంపేట్ మాజీ ఎంపీటీసీ ఆవుల సురేష్ యాదవ్ రూ.50,000/- ను అయ్యప్ప స్వామి ఆలయ చైర్మెన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు హరి, నాయకులు హరి నారాయణ, కోలన్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

- యూనియన్ అధ్యక్షులు పీ నారాయణ
- జలమండలి ఎండీకి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

వాటర్ బోర్డులో పనిచేసే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని హెచ్‌ఎం డబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంపాయిస్ యూనియన్ అధ్యక్షులు పీ.నారాయణ డిమాండ్ చేశారు. జీవో 14, జీవో 60 అమలు చేయా లన్నారు. ఈ మేరకు గురువారం ఎం.డి దాన కిషోర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 14 అమలు చేయడంలో ఆలస్యం కావడంతో కార్మికులంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో పనిచేసే కార్మికులకు జీవో 14 అమలు అమలవుతుందన్నారు. కేవలం వాటర్ బోర్డులో మాత్రమే జీవో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో రూ. 9000, రూ. 11000ల వేతనాలతో బతకడం కష్టంగా మారిందన్నారు. ఇప్పటికైనా జీవో 14, జీవో 60 అమలు చేయాలన్నారు. ఇందుకు స్పందించిన ఎండీ దానకిషోర్.. సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వేతనాలు పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్, నాయకులు సురేష్, యాదగిరి, మహేష్ రెడ్డి, కమలాకర్, అనిల్, బాలు, తాయర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఎన్టీఆర్ శత జయంతి వేడులు

- పార్టీ నాయకులతో సమావేశమైన టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్టీ రామారావు శత జయంతి వేడుకను(మిని మహానాడును) ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీనగర నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. మసాబ్‌ట్యాంక్ సమీపంలోని ఖాజామెన్షన్ ఫంక్షన్ హాల్‌లో 8న వేడుకలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరోసభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ ఎం.అరవింద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిని మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులకు పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ వేడకకు ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ హాజరుకానున్న నేపథ్యంలో వేడుకను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా, వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల్లకిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజు గౌడ్‌తోపాటు ఇన్‌చార్జీలు శ్రీనివాస నాయుడు, బిల్డర్ ప్రవీణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వేసవి శిబిరాలు ఆటవిడుపు కలిగిస్తాయి

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ - బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్డు లోని రివైవల్ ఏజీ చర్చ్ లో సమ్మర్ క్యాంప్ 2023 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మెర్విక్ పాస్టర్ ఆధ్వర్యంలో 500 పిల్లలతో సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారని తెలిపారు. కాగా ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని పిల్లలకు క్యారమ్ బోర్డ్, షటిల్ బ్యాట్, షటిల్ కాక్, వాలీ బాల్ వంటి ఆట వస్తువులను పిల్లలకు అందజేశారు. అనంతరం రివైవల్ ఏజి చర్చ్‌లో సమ్మర్ క్యాంప్ లో భాగంగా వివిధ ఆటల పోటీలను నిర్వహించి, పోటీలలో గెలిచిన పిల్లలకు కార్పొరేటర్ బహుమతులను అందజేశారు. క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు డేవిడ్ పాస్టర్, మేర్విక్ పాస్టర్, సురేందర్ నాయుడు, స్థానిక పిల్లలతో వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు శంభీపుర్ క్రిష్ణ శంకుస్థాపన



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధి శంభీపూర్ 26వ వార్డులోనీ శ్రీ.భ్రమరాంబిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ ఆవరణలో రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న ప్రహరీ గోడ, కిచెన్ షెడ్డు, మురుగు దొడ్లు, తదితర పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు కౌన్సిలర్ శంభిపూర్ కృష్ణ, పురపాలక కమిషనర్ సత్యనారాయణ , వైస్ చైర్మెన్ పద్మారావులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి యాదవ్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, నాయకులు సుంకరి సత్తయ్య, క్యాసారం సత్తయ్య, సుంకరి ఆంజనేయులు, ఎర్రోళ్ల పెంటయ్య, కే.యాదయ్య, ఎల్ల స్వామి, అర్కళ అశోక్, కే.వీరేష్, బి.సురేష్, కే.మల్లేష్, ఏ. మనోహర్, శంభిపుర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతులుగా రాణించాలి

- గాయత్రి గ్రామర్ పాఠశాల చైర్మెన్ ,కరస్పాండెంట్ అలివేలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు ఉన్నతులుగా రాణించినప్పుడే తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల బాధ్యతలకు సార్థకత చేకూరుతుందని గాయత్రి గ్రామర్ హై స్కూల్ చైర్మెన్, కరెస్పాండెంట్ అలివేలు అన్నారు. (1997- 98) బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల అ"పూర్వ సమ్మేళనం" కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని శుభమ్ కన్వెన్షన్ హాల్లో ఉపాధ్యాయుల, విద్యార్థుల సందడి మధ్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐడిపిఎల్ కాలనీ సమీపంలోని ఆదర్శనగర్ ప్రాంతంలో గాయత్రి గ్రామర్ హై స్కూల్ స్థాపించిన (నాలుగు దశాబ్దాలు)40 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబు ద్దులు నేర్పించి ప్రోత్సహించామన్నారు. తమ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు సాఫ్ట్‌వేర్ రంగాలలో విధులు నిర్వహిస్తు ఉన్నతులుగా స్థిరపడడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటు ఆత్మీయంగా పలకరించుకుంటూ సందడి చేశారు. 25 ఏండ్ల తర్వాత తమ బ్యాచ్ ఈ విధంగా కలుసుకోవడం మధురానుభూతిగా ఉందని విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచారు. తాము వోదుగుతూ ఎదిగామంటే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల గొప్ప ఆశీర్వాదమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల తో పాటు. వేడుకల ఆర్గనైజింగ్ కోర్ టీం సభ్యులు నాగరాజు, మోయిన్, సుష్మ, స్వప్న, శ్రీధర్ ,శ్రీకాంత్, సంతోష్ ,తిరుపతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ పున : నిర్మాణం



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 11వ డివిజన్ లోని కెనరా బ్యాంకు ఎదురుగా ఉన్న శ్రీ శ్రీ నల్లపొచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం , ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల తో ఆలయ పునర్నిర్మాణ పూజలు, గణపతి హెూమం, అమ్మవారికి అభిషేకం , బలిహరణం నిర్వహించారు. మొదలగు కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కొలను శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.



తెలంగాణ నిరుద్యోగుల సమస్యలపై హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8న జరగనున్న బహిరంగ సభకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పర్యటనకు సంబంధించి చేవెళ్ల, పార్టీ మహేశ్వరం నియోజకవర్గాల ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి చేవెళ్ల నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు.

నవతెలంగాణ - బాలానగర్

రాజకీయ పార్టీలు ఎన్నికల్లో డబ్బులు పంచకుండా గెలవాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాజకీయ పార్టీలు ఎన్నికల్లో డబ్బులు పంచకుండా గెలిస్తేనే ప్రజాస్వామ్యంలో విలువలతో కూడిన రాజకీయం ప్రస్థానం ప్రారంభమవుతుందని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్ర 7వ రోజు గురువారం నియోజకవర్గంలోని గాజులరామరం డివిజన్ శ్రీరామ్ నగర్, వల్లభాయ్ పటేల్ నగర్,రొడమేస్త్రి నగర్, లలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ధన ప్రవాహంతో గెలుస్తున్నాయని , కానీ నిజాయితీగా ఎన్నికల్లో గెలవాలని చూడట్లేదన్నారు. అలాంటి రాజకీయ పార్టీలను,నాయకులను రాబోయే ఎన్నికల్లో నామరూపాలు లేకుండా చేయాలని, ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలవడం కోసం కాకుండా ప్రజల సమస్యల ఎజెండాను మాట్లాడే కమ్యూనిస్టు పార్టీలను రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ పాదయాత్రలకు సీపీఐ శాఖ కార్యదర్శులు సాయిలు, నరేంద్ర చారి నాయకత్వం వహించగా మండల సహాయ కార్యదర్శి రాము, కార్యవర్గ సభ్యులు వి. హరినాథ్ రావు, వి. శ్రీనివాస్, యువజన నాయకులు శ్రీకాంత్, ప్రశాంత్, అభిషేక్, నాయకులు కొండన్న, సామెల్, శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర్లు, నారాయణ, శోభన్,రాజశేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో గురువారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాల యం ప్రారంభోత్సవ పూజలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.

నవతెలంగాణ-దుండిగల్

మురుగు నీటి నుంచి పంట పొలాలను రక్షించండి



- జాకట ప్రేమ్ దాస్

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వేలి 3వ వార్డులో మురుగునీటి నుంచి పంట పొలాలను రక్షించాలని బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ మున్సిపల్ అధికారులను కోరారు. గురువారం పంట పొలాలను రక్షించాలని కోరుతూ మున్సిపల్ మేనేజర్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో డ్రయినేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో కలుషితమైన మురికి నీరు పంట పొలాల్లోకి వస్తుందని.. దాంతో కోతలకు వచ్చిన వరి పంటలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. మురుగునీటి ప్రవాహం వల్ల పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీ ప్రజలు దోమలు, దుర్వాసన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా బడ్జెట్ లేదని కుంటి సాకులు చెబుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ మున్సిపల్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి సీఏచ్ ఈశ్వర్ కూర్మ, బీజేవైఎమ్ నాయకులు రాఘవ రెడ్డి,మహేష్, వంజరి వంశీ, మండల నాయకులు మహేష్, గణేష్ పాల్గొన్నారు.

తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలి

- సర్పంచ్ వీర్లపల్లి గీతభాగ్య రెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్

గ్రామంలోని ఇంటింటి నుంచి తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించిన తర్వాతే స్వచ్ఛ ఆటోల్లో తరలించాలని గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి, వార్డు సభ్యులకు, స్వయం సహాక సంఘాల లీడర్లకు సూచించారు. గురువారం మండలంలోని డబిల్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి, ఎంపీడీవో పద్మావతి,ఎంపీవో రవి నాయక్ లతో కలిసి తడి, పొడి చెత్త పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేర్వేరుగా తరలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికక్కడే తడి,పొడి చెత్తను వేరు చేయించాలని ఆయా వార్డు సభ్యులకు సూచించారు. తడి,చెత్త పొడి చెత్తను గ్రామ పంచాయతీ వారు పంపిణీ చేసిన డబ్బాల్లో వేసి ఆటోలో లోడింగ్ చేయా లని ఇంటి యజమానులకు సూచించాలని వార్డు సభ్యులకు, స్వయం సహాయక సంఘాల గ్రూపు లీడర్లకు తెలిపారు. చెత్తను వేరు చేయకుంటే ఎట్టి పరిస్థితిలో సేకరించరని స్పష్టం చేశారు. చెత్తను వేరు చేసి అందించేలా ఆయా ఇంటి యజమానులకు ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒకరూ కృషి చేయాలని కోరారు. ప్రతి స్వచ్ఛ ఆటోలో తడి,పొడి చెత్త కోసం పార్టిషన్ తప్పనిసరిగా ఉండాల న్నారు. తడి చెత్తను వర్మీ కంపోస్టుకు,పొడి చెత్తలోని అట్టముకలు,డబ్బాలు వేరు చేసి మిగిలిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో 100 శాతం వేర్వేరుగా చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులడు ఎండీ గౌస్ పాషా,గ్రామ పెద్దలు వీర్లపల్లి భాగ్యరెడ్డి,ఉప సర్పంచ్ సత్యనారాయణ,వార్డు సభ్యులు కొమ్ము శ్రీనివాస్, కుమ్మరి రేణుక,బి.సత్యనారాయణ గౌడ్,తలారి కవిత, రామోదర్ రెడ్డి,సుంచు సరిత,సల్ల నవనీత,దుడ్డు అశ్వినీ,నక్క తులసి,స్వయం సహాయక సంఘాల లీడర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి'



నవతెలంగాణ-సిటీబ్యూరో

రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలని టీఆర్‌వీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన 'తెలంగాణ టీఆర్‌వీఎస్ రజక వత్తిదారుల సంఘం' (టీఆర్‌వీఎస్) రాష్ట్ర 3వ మహా సభల్లో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నుండి రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి గుమ్మడి రాజు నరేష్‌ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. రాష్ట్ర కమిటీ సభ్యులుగా గోపాల్, జీహెచ్ వెంకట్ స్వామి, రాపర్తి ప్రభాకర్, యాదమ్మలను ఎన్నుకున్నారు. రజకుల సమస్యలపైన 12 తీర్మానాలను మహాసభలో రాష్ట్ర కార్యదర్శి పైళ ఆశయ్య ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీ వంగా ఆమోదించారు. ఈ సందర్భంగా గుమ్మడి రాజు నరేష్ మాట్లాడుతూ రజక వృత్తిదారుల పరిస్థితి దయనీ యంగా తయారైందన్నారు. రోజంతా శ్రమిస్తున్నా అనేక ఇబ్బందుల పాలవుతున్నామని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి లేకపోవడంతో పట్టణాలకు వలసపోతున్నారని తెలిపారు. అయితే పట్టణాలల్లో అపార్టుమెంట్ల కల్చర్ రావడం, వారే సొంతగా వాషింగ్ మిషన్లు ఉపయోగించడంతో ఉపాది , దొరకని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఎస్సీఎస్టీలకు ప్రత్యేక రక్షణ చట్టాలున్నాయని, అదే తరహాలో రజకులకు రక్షచట్టాలు తీసుకుని రావాలని డిమాండ్ చేశారు.

- 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రజకవృత్తి దారులకు రూ. 10 లక్షల రుణం ఇవ్వాలని.. ఉచిత విద్యుత్ పథకాన్ని ఎల్‌టీ2, ఎల్‌టీ 4కు మార్చాలని.. ఉచిత విద్యుత్ లబ్దిదారులకు రూ. ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఇక ప్రభుత్వ ఆస్పత్రిలో లాండ్రీలు, పోలీసు, రైల్వే, విమానయాన విద్యా రంగ దోబీ పోస్టులను రజకులకు ఇవ్వాలన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి కులగణన చేపట్టి, జస్టిస్ రోహిని కమిషన్ సిఫారసులు అమలు చేయాలని.. పాలకుర్తిలో వీరనారి ఐలమ్మ స్మారక స్మృతి వనం కోసం "6" ఎకరాల భూమి కేటాయించాలని, ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండః చేశారు. ప్రతి గ్రామంలో మోడ్రన్ 'దోబీఘాట్లు, కమ్యునిటీ హాల్‌కు 2 ఎకరాలు కేటాయించాలని కోరారు. రైతులకు ఈనాం భూములకు పట్టాలు ఇవ్వాలని.. రజక వృత్తిదారులందరికీ ఉచితంగా మోపైడ్ బండ్లు ఇవాలని.. చాకి రేవు స్థలాలకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యులతో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను గోపాల్‌రెడ్డి కలిసి శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్టా మహెూత్స వంలో పాల్గొన్నారు. అగ్ని ప్రతిష్ఠ, గణపతిహవనం, ఆవాహిత మంటప హెూమాలు, మూలమంత్ర హెూ మం, దేవత మూర్తులకు జలదివాసములలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు యువ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ స్థానిక డివిజన్ అధ్యక్షుడు,ఆలయ కమిటీ సభ్యులు ఇతర ముఖ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

నవచిత్రం



గోపీచంద్

ప్రభాస్ సినిమాలో విలన్ పాత్రకైనా రెడీ..

'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈ చిత్రాన్ని నిర్మించారు. నేడు (శుక్రవారం) ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో గోపీచంద్ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలను మీడియాతో పంచుకున్నారు.

'ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. నేను కొన్నేళ్లుగా ఎక్కువగా యాక్షన్ సినిమాలు చేస్తున్నాను. ఫ్యామిలీ సినిమా చేసి చాలా రోజులైంది. శ్రీవాస్ ముందు యాక్షన్ ఫిల్మ్ చేద్దామన్నారు. వద్దు మనం చేసిన 'లక్ష్యం, లౌక్యం' సినిమాలలో యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. అలాంటి సినిమా చేద్దామని చెప్పాను. ఆ సమయంలో భూపతిరాజా ఈ కథ చెప్పడం, అది మాకు నచ్చడం.. అలా ఈ రామబాణం సినిమా మొదలైంది. అయితే 'లక్ష్యం' సినిమాకి దీనికి సంబంధం ఉండదు. రెండు వేరు వేరు కథలు. 'లక్ష్యం, లౌక్యం' సెంటిమెంట్‌ని కొనసాగిస్తూ అలాంటి టైటిల్ పెడితే బాగుంటుందని శ్రీవాస్ భావించారు. అయితే అనుకోకుండా అన్‌స్టాపబుల్ షోకి వెళ్లడం, అక్కడ బాలకృష్ణ 'రామబాణం'అనే అద్భుతమైన టైటిల్ పెట్టడం జరిగింది. జగపతిబాబుతో నాకిది రెండో సినిమా. ఆయనను కలిస్తే సొంత అన్నయ్యను కలిసినట్టే ఉంటుంది. అందుకే మా మధ్య సన్నివేశాలు అంతలా పండాయి. ఈ సినిమా అన్నదమ్ముల కథ. ఇద్దరి స్వభావం ఒకటే. కానీ ఎంచుకున్న దారులు వేరు. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. భూపతి రాజా ఈ కథ చెప్పినప్పుడు ఒక ప్రేక్షకుడిగా నేను బాగా కనెక్ట్ అయ్యాను. ఓ కమర్షియల్ సినిమాలో మెసేజ్ ఇవ్వడం కష్టం. ఈ సినిమా కమర్షియల్ ఫార్మాట్‌లో వెళ్తూనే.. ఒక మంచి సందేశం ఉంటుంది. ఇదేం కొత్త మెసేజ్ కాదు.

మన చుట్టూ జరుగుతున్నదే. కానీ మనం దానిని పట్టించుకోకుండా ముందుకు వెళ్తున్నాం. అయితే కొన్నేళ్ల తర్వాత దాని ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడు తెలీదు.. కానీ తర్వాత బాధ పడతాం. అదే విషయాన్ని ఇందులో చెప్పబోతున్నాం. 'లక్ష్యం, లౌక్యం' హిట్ అయ్యాయి కాబట్టి.. శ్రీవాస్‌తో ఈ సినిమా చేయలేదు. మూడో సినిమా వాటిని మించే సినిమా కావాలనే ఉద్దేశ్యంతో చేశా. అలాంటి సినిమానే ఇది. ప్రస్తుతం శ్రీను వైట్లతో, హర్షతో సినిమాలు చేస్తున్నాను. అలాగే ప్రభాస్ సినిమాలో విలన్ రోల్ చేసే ఛాన్స్ వస్తే కచ్చితంగా చేస్తా' అని అన్నారు.



అల్లరి నరేష్

ఉగ్రం పక్కా హిట్ బొమ్మ..

'నాంది' వంటి హిట్ చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్, డైరెక్టర్ విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం'తో వస్తున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు. నేడు (శుక్రవారం) ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా ఉగ్రం చిత్ర యూనిట్ నిర్వహించిన మీడియా సమావేశంలో పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు అల్లరి నరేష్ సమాధానాలు చెప్పారు.

ఇకపై మిమ్మల్ని ఉగ్రం నరేష్ అని పిలుస్తారా?

– నన్ను ఎలా పిలుస్తారో తెలీదు కానీ ఈ ఉగ్రం మాత్రం ఒక ప్రత్యేకమైన సినిమాగా అలరిస్తుంది. 'నాంది' చేసినపుడు ఎంత గర్వంగా అనిపించిందో 'ఉగ్రం' కూడా అలానే అనిపించింది.

హాస్య నటులు సీరియస్ పాత్రలు చేస్తే మంచి ఆదరణ లభిస్తుందని భావిస్తున్నారా?

– కామెడీని మనం చిన్న చూపు చూస్తాం. కానీ కామెడీ చేసిన వాళ్ళు ఏదైనా చేస్తారు. నవరసాల్లో కష్టమైనది హాస్యం. నవ్వించడం కష్టం .. ఏడిపించడం సులువు.

ఇందులో పోలీస్ పాత్ర చేయడం ఎలా అనిపించింది ?

– దర్శకుడు విజయ్ టాస్క్ మాస్టర్. ముందే నా బలాలు, బలహీనతలు చెప్పారు. పాత నరేష్ ఎక్కడ కనిపించకూడదని చెబితే, ఆయన ఏం చెప్పారో అది చేశాను. తను యాక్ట్ చేసి మరీ చూపించారు. నా కెరీర్‌లో ఇలాంటి పోలీస్ పాత్ర చేయలేదు. నాకే నేను చాలా కొత్తగా కనిపించాను. పోలీస్ గెటప్‌లో చేసిన బ్లేడ్ బాబ్జీ, కితకితలు మంచి విజయాలు సాధించాయి. అయితే అవి కామెడీ రోల్స్. ఉగ్రంలో సీరియస్ రోల్. చాలా నిజాయితీగా చేసిన సినిమా.

ఉగ్రం సక్సెస్ పై మీ అంచనా?

– ఇటీవల సినిమా చూశాను. నా హయ్యెస్ట్ గ్రాసర్ అవుతుంది ఒక్కమాటలో చెప్పాలంటే 'నాంది'కి మూడింతలు కలెక్ట్ చేస్తుంది. ఈ సినిమా విషయంలో మా దర్శక, నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా చేశారు. అది స్క్రీన్ మీద కచ్చితంగా కనిపిస్తుంది. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలను ఈ చిత్రం తప్పకుండా అందుకుంటుంది. మొత్తమ్మీద ఓ మంచి హిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.





లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలనే డిమాండ్‌తో అగ్రశ్రేణి రెజ్లింగ్ క్రీడాకారుల ఆందోళన 12వ రోజుకు చేరుకుంది. అర్ధరాత్రి వేళ మల్లయోధులపై పోలీసు జులుంతో జంతర్‌మంతర్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చట్టపర చర్యల కోసం రెజ్లర్ల పోరాటంలో పరిష్కార మార్గాలు ఏం ఉన్నాయి? ఈ విషయంలో కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ, భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) సహా ప్రపంచ రెజ్లింగ్ బాడీ ఏం చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయో చూద్దాం.



పరిష్కార మార్గమేదీ?

- కీడాశాఖ, భారత ఒలింపిక్ సంఘందారెటు?
- ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య చర్యలు తీసుకునేనా?

12వ రోజు ఉద్రిక్తతల నడుమ రెజ్లర్ల ఆందోళన

నవతెలంగాణ క్రీడావిభాగం

మల్లయోధుల ఉడుంపట్టు

ఈ విషయంలో రెజ్లింగ్ క్రీడాకారులు చాలా స్పష్టతతో ఉన్నారు. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసే వరకు జంతర్‌మంతర్ నుంచి కదిలేది లేదని మల్లయోధులు ప్రకటించారు. జనవరిలో నిరసన సందర్భంగా కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హామీ, పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుతో రెజ్లర్లు ఆందోళన విరమించారు. మూడు నెలలు ముగిసినా క్రీడాశాఖ మంత్రి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పర్యవేక్షణ కమిటీ నివేదిక బయట పెట్టలేదు. దీనికి తోడు లైంగిక వేధింపుల ఆరోపణలను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోంది. దీంతో క్రీడాశాఖ మంత్రి ఇప్పటికే రెజ్లర్ల నమ్మకాన్ని కోల్పోయాడు. ఢిల్లీ పోలీసులు కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని చెబుతున్నారు. అధికార పార్టీ నాయకుడి కేసు కావటంతో సహజంగానే 'చట్టం తన పని చేసేందుకు ఆదేశాల కోసం ఎదురుచూస్తుంది'!.

మరోవైపు బజరంగ్ పూనియా, వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్‌లు జంతర్‌మంతర్ వద్ద కూర్చున్నారు. రానున్న 2023 ఆసియా క్రీడల్లో ఈ ముగ్గురు రెజ్లర్లు పసిడి ఫేవరేట్లు. సెప్టెంబర్-అక్టోబర్‌లో జరిగే మెగా ఈవెంట్‌లో మెడల్ కంటే బాధిత మహిళా రెజ్లర్లకు న్యాయం చేకూర్చటమే ప్రస్తుతం స్టార్ మల్లయోధుల ప్రథమ కర్తవ్యంగా కనిపిస్తుంది. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేస్తే గానీ బజరంగ్, వినేశ్, సాక్షిలు ఆసియా క్రీడలు, ప్రపంచ చాంపియన్‌షిప్స్ కోసం సన్నద్ధత మొదలుపెట్టే పరిస్థితి లేదు.

క్రీడాశాఖ కింకర్తవ్యం

కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ రెజ్లర్ల ఆందోళన అంశంలో చేతులు దులుపుకుంది. పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసినా, ఆ కమిటీ నివేదికను బహిర్గతం చేయలేదు. రెజ్లర్లను శాంతపరిచేందుకు క్రీడాశాఖ మంత్రి ప్రయత్నాలు సరిపోవట్లేదు. దీంతో ఈ అంశాన్ని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) కోర్టులోకి పంపించింది. నేరుగా రెజ్లింగ్ సమాఖ్యలో జోక్యం చేసుకుంటే అంతర్జాతీయ సమాఖ్య నుంచి ప్రతిఘటన ఉంటుందనే సాకుతో ఐఓఏకు అప్పజెప్పింది. అయితే, పర్యవేక్షణ కమిటీ నివేదిక అంశాలను క్రీడాశాఖ బయట పెట్టాలి. ఐఓఏకు రాసిన లేఖలో పేర్కొన్న ముఖ్యమైన అంశాలను చూస్తే.. రెజ్లర్లు లేవనెత్తిన సమస్యలపై నివేదికలో ఎటువంటి ప్రస్తావన లేదు. లైంగిక వేధింపుల ఆరోపణలను స్వయంగా క్రీడాశాఖ కప్పిపుచ్చే ప్రయత్నం చేసిందనే రెజ్లర్ల ఆరోపణతో మంత్రి అనురాగ్ ఠాకూర్ ఇరుకున పడ్డారు. పర్యవేక్షణ కమిటీ నివేదికను పారదర్శకంగా బహిర్గతం చేయాలి. బ్రిజ్‌భూషణ్‌ను కాపాడే ప్రయత్నం మానుకుని ఇప్పటికే వాస్తవాలతో రెజ్లర్లకు న్యాయం జరిగేలా చూడాలి.

ఇక ఐఓఏ చేతుల్లోనే..!

భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఇప్పుడు రెజ్లింగ్ సమాఖ్య బాధ్యతలను తీసుకుంది. అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు దిశగా సగం పని పూర్తి చేసింది. మాజీ ఒలింపియన్ సుమ, వుషు సమాఖ్య అధ్యక్షుడు భూపేందర్ సింగ్ భజ్వాలను కమిటీ సభ్యులుగా నియమించింది. అడ్‌హాక్ కమిటీ ప్రధాన బాధ్యత 45 రోజుల్లో ఎన్నికల నిర్వహణ. అందుకోసం రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి కోసం ఐఓఏ అన్వేషిస్తోంది. 12 ఏండ్లు రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా కొనసాగిన బ్రిజ్‌భూషణ్ మరోసారి పదవి చేపట్టేందుకు అనర్హుడు. కానీ అతడి తనయుడు అధ్యక్ష పగ్గాలు అందుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నాడు. దశాబ్దకాలంగా రెజ్లింగ్ సమాఖ్యపై తిరుగులేని పట్టు సాధించిన బ్రిజ్‌భూషణ్ ఆఫీస్ బేరర్లను సైతం కోరుకున్న వ్యక్తులనే ఎన్నుకునేలా ప్రణాళికలు ఇప్పటికే రచించాడు. ఈ విషయంలో ఐఓఏ ఏమైనా జోక్యం చేసుకుంటుందేమో చూడాలి. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించటం సైతం ఐఓఏ ముందున్న కీలక కర్తవ్యం. ఇక రానున్న పలు టోర్నమెంట్లకు భారత జట్ల ఎంపిక సహా జాతీయ శిబిరాల నిర్వహణ ఐఓఏ ముందున్న సవాళ్లు. ఇక రెజ్లింగ్ సమాఖ్యలో జరుగుతున్న తతంగంపై ఐఓఏ సైతం ఓ విచారణ కమిటీ నియమించింది. విచారణను త్వరగా పూర్తి చేసి ఆ నివేదికను ఐఓఏ ప్రజల ముందుంచాలి.

పోలీసులు-న్యాయం

రెజ్లర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిసినట్టు సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పిటిషనులో కోరారు, ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇంకా ఏమైనా ఫిర్యాదులు, సమస్యలు ఉంటే స్థానిక మేజిస్ట్రేట్, హైకోర్టును ఆశ్రయించాలని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేస్తే గానీ బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని.. అందుకే ఈ కేసు విచారణను స్వయంగా సుప్రీంకోర్టు లేదా విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణలో జరగాలని రెజ్లర్ల తరఫున న్యాయవాది కోరారు. కానీ ధర్మాసనం అందుకు అంగీకారం తెలపలేదు. భారతీయ జనతా పార్టీ ఎంపీపై కేసు కావటంతో ఢిల్లీ పోలీసులు విచారణ ప్రక్రియను నేరుగా చేయలేరు!. ప్రాథమిక విచారణలో బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలకు బలం చేకూరితే.. ఆ తర్వాత చార్జిషీట్ దాఖలు, న్యాయస్థానంలో వాదనలు, శిక్ష ఇలా.. పలు దశలు ఉన్నాయి. కానీ ఇవేవీ వేగవంతంగా జరిగే పరిస్థితులు కనిపించటం లేదు. దర్యాప్తు సైతం పారదర్శకంగా జరుగుతుందనే విశ్వాసం ఎవరికీ లేదు.

యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్

భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక ఆరోపణలు, ఢిల్లీ పోలీసుల ఎఫ్ఐఆర్ నమోదు సహా జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్ల ఆందోళనపై ప్రపంచ రెజ్లింగ్ బాడీ.. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ)కి వాస్తవ పరిస్థితులపై ఎటువంటి అవగాహన లేదు. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక ఆరోపణలు కుట్రపూరితమని భారత రెజ్లింగ్ సమాఖ్య అధికారికంగా యుడబ్ల్యూడబ్ల్యూకు ఈమెయిల్ పంపించింది. భారత రెజ్లింగ్‌లో జరుగుతున్న పరిణామాలు, రెజ్లింగ్ సమాఖ్య పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్నవారి వివరాలపై వాస్తవాలు వెల్లడించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ హెచ్చరించింది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పర్యవేక్షకుడిని నియమించేందుకు సైతం యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ సిద్ధంగా ఉంది. అడ్‌హాక్ కమిటీ చైర్మెన్‌ను నియమిస్తే యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ నుంచి పర్యవేక్షకుడి కోసం ఐఓఏ కోరవచ్చు.

ఇటీవల భారత క్రీడా రంగంలో చేదు సంఘటనలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై చట్టపర చర్యలతో రెజ్లింగ్ సమాఖ్యలో నెలకొన్న ప్రతిష్ఠంభనకు తెరపడనుంది. బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకు నేందుకు, రెజ్లింగ్ సమాఖ్యలో వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వం, క్రీడామంత్రిత్వ శాఖ నుంచి ఒక్క ఆదేశం సరిపోతుంది. రెజ్లర్ల ఆందోళన మరింత జఠిలం కాకముందే ప్రధాని నరెంద్ర మోడి ముందుకొస్తారా? లేదంటే జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్ల ఆందోళన అరణ్య రోదనగానే మిగిలిపోతుందా? ఇదో మిలియన్ డాలర్ల ప్రశ్న.

ఆటలు

ఐపీఎల్‌లో నేడు
రాజస్థాన్ X గుజరాత్
వేదిక : జైపూర్ సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం

సన్‌రైజర్స్ చతికిల

హైదరాబాద్‌పై కోల్‌కత విజయం

నవతెలంగాణ-హైదరాబాద్ :

లక్ష్యం 172 పరుగులు. కెప్టెన్ ఎడెన్ మార్క్‌రామ్ (41, 40 బంతుల్లో 4 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (36, 20 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) భాగస్వామ్యంతో విజయం ముంగిట నిలిచిన స్థితి. 30 బంతుల్లో 38 పరుగులు చేయాల్సిన సమయంలోనూ విజయం తథ్యమే అనిపించింది. కానీ చేతుల్లోకి వచ్చిన మ్యాచ్‌ను సొంతం చేసుకుంటే అది సన్‌రైజర్స్ జట్టు ఎలా అవుతుంది?!. అందుకే అలవోకగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. 172 పరుగుల ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 166 పరుగులే చేసింది. యువ బ్యాటర్ అబ్దుల్ సమద్ (21, 18 బంతుల్లో 3 ఫోర్లు), రాహుల్ త్రిపాఠి (20, 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించినా..

ఫలితం లేకపోయింది. చివరి ఓవర్లో 9 పరుగులు అవసరం కాగా, వరుణ్ చక్రవర్తి ఓ వికెట్ పడగొట్టి 3 పరుగులే ఇచ్చాడు. తొమ్మిది మ్యాచుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇది ఆరో పరాజయం. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 35/3తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. మిడిల్ ఆర్డర్ మెరుపులతో కోల్‌కత నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు171 పరుగులు చేయగల్గింది. రింకూ సింగ్ (46, 35 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ నితీశ్ రానా (42, 31 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు)లకు తోడు ఆండ్రీ రసెల్ (24, 15 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు) రాణించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

మరో అమెరికన్ బ్యాంక్ దివాలా..

- సంక్షోభంలో పసిఫిక్ వెస్టర్న్ బ్యాంక్



వాషింగ్టన్ : అమెరికన్ బ్యాంక్‌లు ఒక్కొక్కటిగా కుప్పకూలుతున్నాయి. తాజాగా పసిఫిక్ వెస్టర్న్ బ్యాంక్‌లో సంక్షోభం చోటు చేసుకుంది. లాస్‌ఎంజెల్స్ కేంద్రంగా పని చేస్తోన్న ఆ బ్యాంక్ పతనం అంచున ఉంది. సమస్యల్లో కూరుకుపోవడంతో విక్రయించడం లేదా మూలధనం పెంచే చర్యలు చేపడుతున్నామని స్వయంగా ఆ బ్యాంక్ ప్రకటించడంతో పసిఫిక్ వెస్టర్న్ బ్యాంక్ షేర్లు ఒక్క పూటలో 52 శాతం పతనమయ్యాయి. ఐదు రోజుల్లో 76 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఫీనిక్స్‌కు చెందిన ప్రాంతీయ బ్యాంక్ వెస్టర్న్ అలయన్స్ బ్యాంక్‌కార్ప్ షేర్లు కూడా భారీ పతనాన్ని చవి చూశాయి. ఇప్పటికే పలు అమెరికన్ బ్యాంక్‌లు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న విషయం తెలిసిందే.

ఈ ఏడాది ప్రారంభం నుంచి ఒక్కో బ్యాంక్ దివాలా తీస్తోంది. ఇటీవల సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్, సిల్వర్ గేట్ బ్యాంక్, సిగ్నేచర్ బ్యాంక్‌లు దివాళా తీసిన విషయం తెలిసిందే. తాజాగా పసిఫిక్ వెస్టర్న్ బ్యాంక్ కుదుపు అక్కడి బ్యాంకింగ్ పరిశ్రమను గజగజలాడిస్తోంది. ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. రుణ బకాయిలు పేరుకుపోవడంతో పసిఫిక్ వెస్టర్న్ బ్యాంక్ సంక్షోభంలో కూరుకుపోయింది. "తమ రుణాల పోర్ట్‌పోలియోను విక్రయి ంచే ప్రక్రియను ఆ బ్యాంక్ వేగవంతం చేశాము. వాటాదారుల విలువను కాపాడేందుకు పలు భాగస్వాములు, పెట్టుబడిదారులతో సంప్రదింపులు జరుపుతున్నాము. చర్చలు పురోగతిలో ఉన్నాయి." అని ఆ బ్యాంక్ వెల్లడిం చింది. సిలికాన్ వ్యాలీ బ్యాంక్‌తో మొదలైన సంక్షోభం ఇతర అనేక బ్యాంక్‌ల కు చేరడంతో అక్కడి ప్రభుత్వం, రెగ్యూలేటరీ సంస్థలు విత్త సంస్థల స్థిరత్వం కోసం పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ పెద్దగా ఫలితాలు ఇస్తు న్నట్లు కానరావడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం లేకపోలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ బ్యాంక్‌లకు ఐదే పని దినాలు..!



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు వారంలో ఐదు పని దినాలకు పరిమితం కానున్నాయి .దీనికి త్వరలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలుప నుందని సంబంధిత వర్గాలు తెలి పాయి. ఐదు రోజుల పని అమ లు కోసం ఎప్పటి నుంచో బ్యాంక్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనికి ఇటీవల ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ), యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ (యుఎఫ్‌బిఇ) మధ్య సూత్రప్రాయ అంగీకారం కుదిరింది. అయితే రోజుకు 40 నిమిషాలు పని వేళలు పెరగనున్నాయి. ఉదయం 9.45 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పనిచేయాల్సి ఉంటుందని సమాచారం. ప్రస్తుతం రెండు, నాలుగవ శనివారాలో బ్యాంక్‌లకు సెలవు ఉంటుంది. నాలుగు రోజుల పని దినాలకు ఆర్థిక శాఖ ఆమోదం లభించగానే అన్ని శనివారాలు బ్యాంక్‌లు మూత పడనున్నాయి.

కాగ్నిజెంట్‌లో 3,500 మందిపై వేటు



న్యూఢిల్లీ: ఐటి కంపెనీలు భారీ లాభాలను సాధిస్తున్నప్పటికీ మార్జిన్లను మరింత పెంచుకోవ డానికి ఉద్యోగులకు ఉద్వాసనలు పలుకుతున్నాయి. తాజాగా దిగ్గజ ఐటి కంపెనీ కాగ్నిజెంట్ 3500 మంది ఉద్యోగులపై వేటు వేయ డానికి సిద్ధమైంది. ఇది అమెరికన్ కంపెనీ అయినప్పటికీ భారత్‌లోనే ఎక్కువ కార్యకలాపాలను కలిగి ఉండటం విశేషం. వ్యయాలను తగ్గించు కోవడానికి వీలుగా సిబ్బందికి పింక్ స్లిప్స్‌ను జారీ చేయనున్నటుగా ఆ సంస్థ సిఇఒ ఎస్ రవి కుమార్ తెలిపారు. అదే విధంగా 1.1 కోట్ల చదరపు అడుగుల కార్యాలయ స్థలాలను కూడా వదులుకోనున్నామన్నారు.

2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ లాభాలు 11 శాతం పెరిగాయి. ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో 3.50 లక్షల పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు. ఇందులో రెండు లక్షల మంది భారత్‌లోనే ఉన్నారు.

సామ్‌సంగ్ నుంచి కొత్త నియో క్యూఎల్‌ఇడి టివిలు

గూర్‌గావ్: సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కొత్తగా 2023 నియో క్యూఎల్‌ఇడి టివిలను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. అత్యాధునిక ఐఒటి హబ్‌తో వస్తోన్న ఈ 8కె టివిలు 50 అంగుళాల నుంచి 98 అంగుళాల పరిమాణంలో లభిస్తాయని తెలిపింది. వీటి ధరలను రూ.1,41,990 నుంచి రూ.3,14,000 వరకు నిర్ణయించింది. మే 25లోపు కొనుగోలు చేసే వినియోగదారులకు రూ.99,990 విలువ చేసే సామ్‌సంగ్ సౌండ్‌బార్‌ను ఉచితంగా ఇస్తోన్నట్లు ఆ కంపెనీ తెలిపింది.

నగరంలో మరో ఏంజెల్ అండ్ రాకెట్ స్టోర్ ఏర్పాటు

హైదరాబాద్ : పిల్లల వస్త్ర రిటైల్ విక్రయాల్లో గుర్తింపు పొందిన ఏంజెల్ అండ్ రాకెట్ తన నూతన అవుట్‌లెట్‌ను తాజాగా బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసింది. ఈ నూతన స్టోర్‌ను 1588 చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఇప్పటికే నగరంలో శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో తమ తొలి స్టోర్ అందించిన విజయంతో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో కొత్త అవుట్‌లెట్‌ను తెరిచామని ఆ సంస్థ కో-ఫౌండర్ ఎస్ చెందురన్ తెలిపారు. త్వరలోనే చెన్నయ్, ఢిల్లీలో కొత్త స్టోర్లను ప్రారంభించనున్నామన్నారు.

రాష్ట్ర మార్కెట్లోకి మోంట్రా ఇవి ఆటోలు



హైదరాబాద్ : మురుగప్ప గ్రూపులో భాగమైన మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో రాష్ట్ర మార్కెట్లోకి తన తిచక్ర వాహనాలను విడుదల చేసినట్లు ప్రకటించింది. సింగిల్ చార్జింగ్‌తో 197 కిలోమీటర్ల మేర ప్రయాణించే ఇవి ఆటోలను ఖమ్మం, మంచిర్యాలలో అందుబాటులో ఉం టాయని ఆ కంపెనీ ఎండి కెకె పాల్ తెలిపారు. సబ్సిడీ తర్వాత ఎక్స్ షోరూం వద్ద వీటి ధరలను రూ.3.02 లక్షల నుంచి రూ.3.45 లక్షలుగా నిర్ణయించామన్నారు. ఇవి గంటకు గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవన్నారు. ఏపిలో విజయవాడ, అనంతపురం, కడప తదితర ప్రాంతాల్లో టెస్ట్ రైడ్‌ల కోసం అందుబాటులోకి తెచ్చామన్నారు.

అల్లూరి స్ఫూర్తితో మోడీ విధానాలపై పోరు

నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో మోసం :చింతూరు ప్రచారభేరి సభలో బృందాకరత్



రాజమహేంద్రవరం: బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న వినాశకర ఆర్థిక, సామాజిక విధానాలపై మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాడాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ పిలుపునిచ్చారు. 'బిజెపిని సాగనంపుదాం-దేశాన్ని రక్షించుకుందాం' అనే నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో గత నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రారంభమైన ప్రచారభేరి కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం డివిజన్‌లో వాడవాడలా సాగింది. ఈ క్రమంలో చింతూరు మండల కేంద్రంలో గురువారం మహా ప్రదర్శన, పాత ప్రభుత్వాస్పత్రి ఆవరణలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. చింతూరు శబరి ఒడ్డు సంత పాకల నుంచి లారీ యూనియన్ కార్యాలయం, చింతూరు సెంటర్ మీదుగా పాత ప్రభుత్వాస్పత్రి వరకూ భారీ ర్యాలీ కొనసాగింది. వేలాది మంది సిపిఎం, సిపిఐ కార్యకర్తలు ఎర్ర జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ప్రదర్శన ముందు భాగాన గిరిజనుల సంప్రదాయ నృత్యమైన కొమ్ము డోలు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చింతూరు సెంటర్‌లోని అల్లూరి సీతారామ రాజు, కొమరం భీమ్, మల్లు దొర, గంటం దొరల విగ్రహాలకు బృందాకరత్ పూలమాల వేసి నివాళ్లర్పిం చారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్య అతిథి బృందాకరత్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. పెట్టుబడిదారులకు ప్రయోజనాన్ని కలిగించేలా విధానాలను రూపొంది స్తోందన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో మోసపూరితంగా వ్యవహరించిందని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి, నివాసం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉన్నా, ఆ పని చేయలేదన్నారు. గ్రామసభలు కూడా నిర్వహించకుండా నిర్ణయాలు చేశారని తెలిపారు. అదానీ, అంబానీ వంటి పెట్టుబడిదారులకు పన్నుల్లో రూ.30 వేల కోట్ల రాయితీలు కల్పించి, సామాన్యులను విస్మరించారన్నారు. బడ్జెట్‌లో ఆహార భద్రత, ఉపాధి చట్టం నిధుల్లో కోత విధించారని తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఉపాధి కూలీల పని ప్రాంతాలకు వెళ్లి పరిశీలించామని, అక్కడ వారు చేస్తున్న కష్టానికీ, తీసుకుంటున్న ఆహారానికీ చాలా వ్యత్యాసం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కారం మెతుకులు మాత్రమే తీసుకుంటున్నవారు ఎక్కువమంది ఉన్నారన్నారు. ఇలా ఎలా తింటున్నా రని అడిగితే, నిత్యావసరాల ధరలు కొనలేని దుస్థితి లో ఉన్నామని వారు చెప్పారని తెలిపారు. మోడీ మన్ కీ బాత్ వంద సార్లు పెట్టారని, జన్ కీ బాత్ ఒక్కసారీ పెట్టలేదని అన్నారు. చట్టాలను నాశనం చేసే బుల్డోజర్‌లా మోడీ వ్యవహరిస్తున్నారని, ఆ బుల్డోజర్‌కు వైసిపి ప్రభుత్వం చోదకునిగా సారథ్యం వహిస్తోందని విమర్శించారు. ముంపు మండలాలు పెట్టుబడిదారుల దోపిడీకి నిదర్శనంగా ఉన్నాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే వారికి ఎర్రజెండా అండగా నిలుస్తుందని తెలిపారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య మాట్లాడుతూ మతం పేరుతో మారణహోమం సృష్టించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాజ్యాంగానికీ, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మోడీ పాలన సాగిస్తున్నారని అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని దుస్థితిలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీ ఉన్నాయన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు ముంపు మండలాల్లో 300 గ్రామాల్లో సుమారు మూడు లక్షల మంది గత ఏడాది వరదల్లో ముంపునకు గురయ్యారని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.2 వేలు ఇచ్చి చేతులు దులుపుకుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన పది లక్షల రూపాయల పరిహారం, పునరావాసం తదితర హామీలు అధికారంలోకి వచ్చాక జగన్ బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు బిజెపిని ప్రశ్నించే ధైర్యం చేయడం లేదన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జమలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.పిచ్చయ్య. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, కుంజా సీతారామయ్య, లోతా రామారావు, మట్ల వాణిశ్రీ, పూనెం సత్యనారాయణ, పల్లపు వెంకట్, విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీహార్ కులగణనపై స్టే



పాట్నా : బీహార్‌లో కుల గణనపై పాట్నా హైకోర్టు స్టే ఇచ్చింది. బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకునే ఉద్దేశంతో నితీష్ కుమార్ కుల ఆధారిత సర్వే నిర్వహిస్తున్నారు. నిజానికి కుల గణన చేపట్టాల్సింది కేంద్ర ప్రభుత్వమే. నితీష్ కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని చాలాసార్లు కోరారు. కేంద్రం నుంచి సరైన సమాధానం లేకపోవడంతో నితీష్ ప్రభుత్వమే స్వయంగా తమ రాష్ట్రంలో కులగణనకు పూనుకుంది. ఈ గణనకు బిజెపి మినహా బీహార్‌లోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. దీంతో జనవరి 7న అధికారికంగా కుల గణన ప్రారంభమైంది. ఈ క్రమంలోనే కులాల వారీగా ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిని తెలుసుకునే సర్వేలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందంటూ బిజెపి ఆరోపణలు చేసింది. సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలకు ఈ సర్వే మెరుగైన లబ్ధిని అందిస్తుందని, ప్రభుత్వ లక్ష్య సహాయాన్ని చేరుకోవడానికి సహాయ పడుతుందని సిఎం నితీష్‌కుమార్ అన్నారు. ఇప్పటికే దేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల లెక్కలు వస్తున్నాయి. ఒబిసి వర్గాలకు చెందిన లెక్కలు తేలడం లేదు. ఒబిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికే బీహార్ ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టింది. రూ.500 కోట్ల బడ్జెట్‌తో ఆరంభించిన ఈ సర్వే రెండు భాగాలుగా సాగుతోంది. ఇప్పటికే ఒక సర్వే పూర్తయింది. మొదటి విడతలో జనవరి 7 నుంచి 21 తేదీ వరకు సర్వే జరిగింది. ఇక రెండవ విడత సర్వే ఏప్రిల్ 15 నుంచి మే 15 వరకు నిర్వహించాలి. కొన్ని అభ్యంతరాలు, అడ్డంకుల నడుమ సర్వే అర్థాంతరంగా నిలిచిపోయింది.

నేడు శరద్ పవార్ వారసుడి ఎంపిక..!



ముంబయి : దేశరాజకీయాల్లో కీలక నేత, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేతగా ఉన్న శరద్ పవార్ ఆ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో శుక్రవారం ఆయన వారసుడి ఎంపిక జరగనున్నట్లు తెలిసింది. ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ రెండు రోజుల క్రితం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) చీఫ్‌గా రాజీనామా చేసిన తర్వాత ఆయన వారసుడు ఎవరన్న దానిపై ప్రశ్నలు వస్తున్నాయి. ముంబైలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగే సమావేశంలో ఆయన వారసుడు ఎవరనేదానిపై స్పష్టత రావచ్చని తెలుస్తోంది.

శరద్ పవార్ తన రాజీనామా నిర్ణయంపై పునరాలోచించుకోకపోతే ఆయన కుమార్తె సుప్రియా సూలే పార్టీ అధినేత్రి అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్‌సిపిలో శరద్ పవార్ తర్వాత కీలక నేతగా ఉన్న అజిత్ పవార్‌కు కూడా అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

ముగ్గురు పాలస్తీనియన్లను హతమార్చిన ఇజ్రాయిల్ మిలటరీ



టెల్ అవీవ్: ఇజ్రాయిలీలపై జరిగిన దారుణమైన దాడితో సంబంధ మున్న ముగ్గురు పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ బలగాలు హతమార్చినట్లు ఆ దేశ మిలటరీ గురువారం తెలిపింది. గత నెల్లో వెస్ట్ బ్యాంక్ సెటిల్‌మెంట్‌కు సమీపంలో కారుపై జరిగిన దాడి వెనుక ఈ వ్యక్తులు వున్నారని మిలటరీ తెలిపింది. ఆనాటి దాడిలో తల్లి, ఇద్దరు కుమార్తెలు చనిపోయారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో నబ్లస్ నగరం నడిబొడ్డులోకి మిలటరీ గురువారం తెల్లవారు జామున ప్రవేశించిందని, భీకరంగా సాగిన పోరాటంలో ముగ్గురు అనుమానితులను హతమార్చిందని సైన్యం తెలిపింది. వీరిలో ఇద్దరు హమస్‌కి చెందినవారుగా భావిస్తున్నారు. ఆ ముగ్గురిని కూడా గుర్తించారు. పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా ముగ్గురు చనిపోయినట్లు వెల్లడించింది కానీ వారిని వెంటనే గుర్తించలేదు. పాలస్తీనా ఖైదీ నిరాహార దీక్ష చేస్తూ మరణించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో నబ్లస్‌లో హింస చెలరేగింది. గత ఏడాది కాలంగా వెస్ట్ బ్యాంక్ గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో దాదాపు రాత్రిపూట ఇజ్రాయిల్ అరెస్టులకు, దాడులకు పాల్పడుతోంది. తీవ్రవాద నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడానికి, భవిష్యత్తు దాడులను నివారించడానికే ఈ దాడులను ఇజ్రాయిల్ చెప్పుకుంటోంది. అయితే ఈ దాడులతో మరింత భూమిని ఆక్రమించడం వారి లక్ష్యంగా వుందని పాలస్తీనా విమర్శిస్తోంది.

పాక్‌లో స్కూలును చుట్టుముట్టిన సాయుధులు

కుర్రమ్: పాకిస్తాన్‌లో అత్యంత సున్నితం గా వుండే వాయవ్య ప్రాంతంలో ఒక స్కూలుని చుట్టుముట్టిన సాయుధులు ఏడుగురు టీచర్లను మట్టుబెట్టారు. విడిగా జరిగిన మరో దాడిలో అదే స్కూలుకి చెందిన మరో టీచర్ మరణించి నట్లు అధికారులు తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌కు సరిహద్దుల్లో వాయవ్య ఖైబర్ ఫక్తూన్‌ఖవా ప్రావిన్స్‌లోని జిల్లా అయిన కుర్రమ్‌లో మంగళవారం కొంతమంది సాయుధుల బృందం ప్రభుత్వ పాఠశాలను చుట్టుముట్టి ఏడుగురు టీచర్లను హతమార్చింది. ఆ సమయంలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. కాగా, చనిపోయిన ఏడుగురు టీచర్లు షియా కమ్యూనిటీకి చెందినవారే. అదే రోజు కుర్రమ్‌లో రోడ్డుపై జరిగిన మరో దాడిలో సున్నీ ముస్లింకి చెందిన మహిళ చనిపోయారు. ఈ దాడులకు తమదే బాధ్యత అని ఇంతవరకు ఏ సంస్థ ప్రకటించలేదు. ఈ రెండు సంఘటనలకు సంబంధముందా లేదా అన్నదికూడా తెలియరాలేదు.

ఏపీ రాజధాని కేసులో వారికే అధికారం..

చనిపోయిన వారి తరపు కుటుంబ సభ్యులు చట్టబద్ధ వారసులే

- సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం అప్లికేషన్
- ఈనెల 9న కేసు విచారణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజధాని అమరావతి కేసులో చనిపోయిన ప్రతివాదులు తరపు కుటుంబ సభ్యులను చట్టబద్ధ వారసులుగా గుర్తిస్తూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వ్యాజ్యకాలీన దరఖాస్తు (ఐఎ) దాఖలు చేసింది. రాజధాని అమరావతిపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లలో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఐఏపై ఈ నెల 9న సుప్రీంకోర్టులో విచారణకు రానున్నాయి. రాజధాని అమరావతి పిటిషన్ల విచారణను గత విచారణ సమయంలో సుప్రీంకోర్టు జులై 11న వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఇద్దరు మృతి చెందారని, వారి తరపున చట్టబద్ధ వారసులను (లీగల్ హెయిర్స్) రాష్ట్ర ప్రభుత్వం గుర్తించలేదని గత విచారణ సందర్భంగా ప్రతివాదుల తరపు న్యాయవాది ఉన్నం మురళీధర్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ విషయం తమకు తెలియదని, ప్రతివాదులు చట్టబద్ధ వారసులను గుర్తిస్తూ పిటిషన్ దాఖలు చేస్తుందన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి అన్నారు. చట్టబద్ధ వారసులను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వ్యాజ్యకాలీన దరఖాస్తు (ఐఏ) దాఖలు చేసింది. 9న సుప్రీంకోర్టు ఐఏపైనే విచారణ చేపట్టనుంది.

నదిలో కుప్పకూలిన 'ధ్రువ్'

జమ్మూకాశ్మీర్ : భారత సైన్యానికి చెందిన ఓ తేలికపాటి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఎఎల్‌హెచ్ ధ్రువ్ ఛాపర్ గురువారం జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో కుప్పకూలింది. మార్వా అటవీ ప్రాంతంలోని ఓ నదిలో హెలికాప్టర్ శకలాలను గుర్తించారు. సమాచారం తెలుసుకున్న ఆర్మీ అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పైలెట్, కో పైలెట్‌కు గాయాలవ్వగా... వారిని ఆస్పత్రికి తరలించినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ముగ్గురు వ్యక్తులు ప్రయాణించినట్లు అంతకముందు అధికారులు వెల్లడించారు. దీంతో మూడో వ్యక్తి గురించి స్పష్టత రాలేదు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనపై ఆర్మీ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు.

ఇది రెండోసారి...

ధ్రువ్ హెలికాప్టర్లు ప్రమాదాలకు గురవడం రెండు నెలల్లో ఇది రెండోసారి. ఈ ఏడాది మార్చి 8న మన నౌకాదళానికి చెందిన ఎఎల్‌హెచ్ ధ్రువ్.. ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురు సిబ్బందిని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ సాయంతో రక్షించారు. ఈ ఘటన తర్వాత ధ్రువ్ హెలికాప్టర్ల వినియోగాన్ని త్రివిధ దళాల్లో నిలిపేశారు. గత సోమవారం నుంచే వీటి సేవలను పునరుద్ధరించారు. ఈ క్రమంలో తాజా ఘటన చోటుచేసుకుంది. మార్చి 16న అరుణాచల్‌ప్రదేశ్‌లో సైన్యానికి చెందిన ఏవియేషన్ చీతా హెలికాప్టర్ రోజువారీ శిక్షణలో ఉండగా కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలెట్లు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

ఎంపిగా కనిమొళి ఎన్నికను సమర్థించిన సుప్రీం



న్యూఢిల్లీ: డిఎంకె నాయకురాలు కనిమొళి కరుణానిధి 2019లో తూత్తుకుడి ఎంపిగా ఎన్నిక కావడాన్ని సుప్రీంకోర్టు సమర్థిం చింది. ఆమె ఎన్నికకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. నామినేషన్ సమయంలో కనిమొళి తన జీవిత భాగస్వామి పాన్ నంబర్ వెల్లడించలేనందున అనర్హురాలిగా ప్రకటించాలంటూ తమిళనాడు హైకోర్టులో ఎ.సంతన్‌కుమార్ పిటీషన్ దాఖలు చేయగా, హైకోర్టు విచారణకు స్వీకరించింది. తన జీవిత భాగస్వామికి పాన్ నంబర్ లేకపోవడం వల్లే వెల్లడించలేదని సుప్రీం దృష్టికి కనిమొళి తీసుకొచ్చారు. ఆమె అభ్యర్థన మేరకు విచారించిన జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా త్రివేదిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఆమెకు వ్యతిరేకంగా దాఖలైన పిటీషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు విచారణపై స్టే విధించింది.

ఏపీ, తెలంగాణల్లో చెరో నాలుగు ఫుడ్ స్ట్రీట్లు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో చెరో నాలుగు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన ఫుడ్ స్ట్రీట్‌లను అభివృద్ధి చేస్తామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా తెలిపారు. దేశవ్యాప్తంగా వంద స్ట్రీట్‌లను అభివృద్ధి చేసేందుకు ఫుడ్ స్ట్రీట్ ప్రాజెక్టును గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా సమీక్షించారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ సహకారంతో సంయుక్తంగా అమలు చేయడానికి భారత ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాల సంస్థ (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ) మార్గదర్శకాల ప్రకారం ఒక్కో ఫుడ్ స్ట్రీట్‌కు రూ. 1 కోటి ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎ) కింద 6040, 9040 నిష్పత్తిలో నిధులు విడుదల అవుతాయని పేర్కొన్నారు. ఆహార వ్యాపారాలు, కమ్యూనిటీ సభ్యుల మధ్య సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని అన్నారు. సురక్షితమైన తాగునీరు, చేతులు కడుక్కోవడం, మరుగుదొడ్ల సౌకర్యాలు, సాధారణ ప్రాంతాలలో టైల్డ్ ఫ్లోరింగ్, తగిన ద్రవ, ఘన వ్యర్థాల తొలగింపు, డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, బిల్‌బోర్డ్‌లను ఉపయోగించడం వంటి కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. సాంకేతిక సహాయంలో ఫుడ్ స్ట్రీట్ రూపకల్పన చేస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఫుడ్ స్ట్రీట్‌లను నెలకొల్పనున్నట్టు వివరించారు.

టీసీఎస్‌కు బాంబు బెదిరింపు

- తనిఖీలు చేపట్టిన మాదాపూర్ పోలీసులు

నవతెలంగాణ-మియాపూర్

ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ టీసీఎస్‌లో బాంబు అంటూ ఫోన్ కాల్ రావడం కలకలం రేపింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని మాదా పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకున్నది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీసీఎస్ సాఫ్ట్ వేర్ కంపెనీలో బాంబు పెట్టానంటూ.. ఓ వ్యక్తి పోలీసులకు కాల్ చేయడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. దాంతో టీసీఎస్ కంపెనీలో పని చేస్తు న్న ఉద్యోగులను బయటకు పంపించి.. బాంబ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. అయితే అక్కడ ఎలాంటి బాంబు లేక పోవడం తో ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఈ కాల్.. గతంలో సంస్థలో సెక్యూరిటీ విభాగంలో పని చేసిన ఓ ఉద్యోగి చేసినట్టుగా గుర్తించిన మాదా పూర్ పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు.

సూడాన్ నుంచి హక్కి పిక్కి గిరిజనులు తరలింపు పూర్తి

న్యూఢిల్లీ: సూడాన్‌లో చిక్కుకున్న కర్ణాటకకు చెందిన హక్కి పిక్కి గిరిజనుల తరలింపును భారత ప్రభుత్వం పూర్తి చేసింది. కేంద్రం ప్రసుత్తం చేపడుతున్న ఆపరేషన్ కావేరీలో ఇది ఒక ముఖ్యమైన భాగంగా భావిస్తు న్నారు. సుడాన్ పశ్చిమ తీరంలోని డార్‌ఫర్ నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు వీరి తరలింపు పూర్తయిందని, సమారు నాలుగు రోజుల పాటు వీరి ప్రయాణం బస్సుల్లో సాగిందని సుడాన్ రాజధాని ఖర్టూమ్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. 71 మంది హక్కి పిక్కి సభ్యులు ఉన్న రెండు బస్సుల్లో ఈ తరలింపు జరిగిందని తెలిపారు. సౌదీ అరేబియా నుంచి భారత్‌కు బయలుదేరే ముందు వీరంతా జెడ్డాలో ఒక రాత్రి బస చేస్తారని తెలిపారు. కాగా, అంతర్యుద్ధం కారణంగా సూడాన్‌లో చిక్కుకున్న హక్కి పిక్కి గిరిజనులు గురించి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య మధ్య మాటల యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే.

ఉనికిలోనే సార్స్ కోవి-2

- నివారణకు దేశాలు చర్యలు తీసుకోవాలి:డబ్ల్యూహెచ్‌ఓ

న్యూఢిల్లీ : కోవిడ్ -19కు కారణమయ్యే సార్స్ కోవి-2 వైరస్ ఇంకా ఉనికిలోనే ఉందని, ఇతర అంటువ్యాధుల మాదిరిగానే దీని నివారణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) విజ్ఞప్తి చేసింది. ఈ ప్రారంభంలో జారీ చేసిన 'కోవిడ్ 19 గ్లోబల్ స్ట్రాటజిక్ ప్రిపేర్డ్‌నెస్, రెడీనెస్ అండ్ రెస్పాన్స్ ప్లాన్ (ఎస్‌పిఆర్‌పి) 2023' ఈ విషయాన్ని తెలిపింది. ఇప్పటికీ అంతర్జాతీయంగా ఆందోళన కలిస్తున్న కోవిడ్ మహమ్మారిపై ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని అంచనా వేయడానికి డబ్ల్యూహెచ్‌ఓ ఈ నివేదికను విడుదల చేస్తోంది. వచ్చే రెండేళ్లలో కోవిడ్‌ను ఎలా ఎదుర్కోవాలో ఇందులో మార్గదర్శకాలు కూడా ఉన్నాయి. కోవిడ్-19 పుట్టిన నాలుగో సంవత్సరం వేళ కోవిడ్‌పై నిఘా క్షీణించిందని సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం కేసులు, మరణాలు అత్యల్ప స్థాయిలో ఉన్నప్పటికీ ఇంకా అనేక మిలియన్ల మంది సార్స్-కోవి-2 బారీన పడతున్నా రని లేదా మరోసారి దీని బారీనపడుతున్నారని తెలిపింది. వ్యాప్తిని తగ్గిం చడంపై ప్రత్యేక దృష్టిని సారించాలని, దీని కోసం కోవిడ్‌ను నిర్ధారణ చేయడం, చికిత్స చేయడం వేగంగా చేయాలని ప్రభుత్వాలకు డబ్ల్యూహెచ్‌ఓ సూచించింది.